తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-10-2022 బుధవారం సంపుటి : 28
సంచిక : 246, పేజీలు : 12 వెల : 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha

దేశ వ్యాప్తంగా సిబిఐ 'ఆపరేషన్ చక్ర'

9లో మరింతగా అంతరిక్ష పరిశోధనలు




# ఇక పట్టణాలకు కొత్తరూపు



## ప్రభుత్వం కీలకనిర్ణయం

### స్థానిక సంస్థల ఆదాయం అక్కడే వినియోగం

### ఆదాయవనరుల అభివృద్ధికి చర్యలు

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ రాష్ట్రంలోని పల్లెలు,పట్టణాలు,నగరాలను తీర్చిదిద్దే దిశలో ఏపీ ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టింది. పారిశుద్ధ్యం,మురుగునీటి పారుదల వ్యవస్థల మెరుగుదలకు చర్యలు చేపట్టింది.పల్లెల్లో సైతం అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను తీసుకుని వచ్చేందుకు కార్యచరణ చేపట్టింది. రాష్ట్రంలో పట్టణ,నగర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పరంగా పలు సంస్కరణలను చేపట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు వినియోగించారు.పల్లె,పట్టణాలు,నగరాలను అత్యంతర ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నిధులకు కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అందులో భాగంగానే కొన్ని చర్యలు తీసుకుంది.ఇప్పటికే వీటిలో పలు కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి.సమాచారశాఖ యంత్రాంగం అందించిన సమాచారాన్ని అనుసరించి స్థానిక పరిపాలన సంస్థల నిధుల వినియోగానికి సంబంధించి పలు కీలక సంస్కరణలను అమలులోకి తీసుకుని వచ్చింది.నగరపంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లుకు సంబంధించిన ఆదాయాన్ని స్థానికంగానే అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.ఇప్పటికే పారిశుద్ధ్యం మెరుగదల కోసం క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్)- స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది.ఆయా కార్యక్రమాలకు సంబంధించి సీఎం జగన్ సంబంధిత శాఖాధికారులతో ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని కోరుతున్నారు.ఆదాయ వనరుల అభివృద్ధిపై ఆరా తీసుకున్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు స్థానిక సంస్థల ఆదాయం వృద్ధి కావాలని సూచిస్తున్నారు.ఆయా నగరాల విశిష్టప్రాధాన్యతలను అనుస రించి పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలను కుంటుంది. పర్యాటకులను ఆకర్షించే దిశలో పలు చర్యలు చేపట్టింది,ఆ ఆదా యంతో పాటు వివిధ రూపాల్లో లభించే నిధులను ఎక్కువగా స్థానికంగా వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయిం చినట్లు చెబు తున్నారు.అంతేకాకుండా ఆ ఆదాయాన్ని అక్కడే వ్యయం చేసు కునే అంశంపై మార్గదర్శనం చేస్తున్నారు. సంబంధిత ఉన్న తాధికారుల నుంచి ఎప్పటికప్పుడు సమాచార నివేదికలు తీసు కుంటున్నారు.అందుకు అనుగుణంగా ప్రభుత్వం మున్సిపాలి టీలకు,నగరపాలకసంస్థలకు వీలును కల్పిస్తుందన్నారు. పట్టణాలు,నగరాల్లో ప్రజల సౌకర్యం కోసం అనేక మెరుగైనచర్యలను ఈపాలనా సంస్థలు తీసుకోవాల్సి వుంద

≫11

## శుభాకాంక్షలు

**విజయదశమి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు**

**-డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ**
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

దసరా పండుగ సందర్భంగా బుధవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం ఏడవ తేదీ శుక్రవారం.

# 'భారత్ జోడో'కు కదలిరండి

## పిలుపు నిచ్చిన కాంగ్రెస్ అగ్రనేతలు

### సమావేశంలో పాల్గొన్న దిగ్విజయ్‌సింగ్, ఊమెన్‌చాంది, జైరాంరమేష్, శైలజానాథ్ ప్రభృతులు



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ నాయకులైన ఉమెన్ చాందీ, దిగ్విజయ్ సింగ్, శైలజానాథ్ తదితరులు

**కర్నూలు ,అక్టోబర్,4,ప్రభాతవార్త బ్యూరో :** కర్నూలు పట్టణములో జరిగిన జోడో యాత్ర సన్నాహక సమావేశంలో నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు జై.లక్ష్మీనరసింహా యాదవ్ ఆధ్వర్యంలో తయారు చేసిన జూడో యాత్రకు సంబంధించిన పాటల సిడి ని ఆవిష్కరించిన ఏఐసిసి నాయకులు మంగళవారం కర్నూలు పట్టణములో శ్రీలక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో కర్నూలు జిల్లా డిసిసి అధ్యక్షులు ఎం.సుధాకర్ బాబు నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగింటి లక్ష్మీనరసింహ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రథ సారథి పిసిసి అధ్యక్షులు సాకే శైలజనాథ్ అధ్యక్షతన జరిగిన భారత్ జోడో యాత్ర సన్నాహక సమావేశంలో ఏఐసీసీ నాయకులైన ఉమెన్ చాందీ దిగ్విజయ్ సింగ్ జైరాం రమేష్ ఉత్తమ కుమార్ రెడ్డి మెయప్పన్ కొప్పుల రాజు తులసీ రెడ్డి షేక్ మస్తాన్ వలిల చేతుల మీదుగా నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ భారత్ జోడో యాత్ర పై రూపొందించిన పాటల సిడి ని ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతాలు దాదాపు 3572 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడం జరుగుతుంది.ఈ పాద యాత్ర మన ఆంధ్రప్రదేశ్ లో అనంతపురం జిల్లా ఒబులాపురం నుంచి కర్ణాటకలోని బళ్లారి మీదుగా కర్నూలు జిల్లాలోని ఆలూరు ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం మాధవరం వరకు దాదాపు నాలుగు రోజులు పాదయాద్ర చేపట్టడం జరుగుతుంది.తరువాత రాయచూర్ లో ప్రవేశిస్తుంది కావున ప్రతి ఒక్కరు ఈ నెల 17వ తేది నుంచి 21 వరకు జరిగే భారత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు.అందుకు ప్రతి కార్యకర్త రాహుల్ గాంధీ అడుగులో అడుగు వేస్తూ ఈ దేశంలో ఉన్న ఆర్థిక సామాజిక మతపరమైన రాజకీయ వ్యత్యాసాలను

≫11

# హిమపాతానికి 10మంది పర్వతారోహకులు బలి

## 40మంది ఆచూకీ గల్లంతు



**డెహ్రాడూన్, అక్టోబరు 4:** ఉత్తరాఖండ్‌లోని హిమాలయాల్లో ఊహించని విషాదం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా సంభవించిన హిమపాతంలో 10 మంది పర్వతారోహకులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తం 40 మందికిపైగా పర్వతారోహణకు వెళ్లినట్లు సమాచారం. ఇందులో ఇప్పటివరకు ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడగా 10 మంది మృతిచెందినట్లు గుర్తించారు. ఆచూకీ లభించని వారికోసం గాలింపు

≫11

Azadi Ka Amrit Mahotsav

# అందరికీ నమ్మకమైన సులభ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ



"ఆరోగ్యవంతమైన భారతదేశం కోసం స్వాతంత్రోత్సవ అమృత కాలంలో అందరికీ అత్యుత్తమ చికిత్సపై భరోసా కల్పించాలన్నది దేశ సంకల్పం. అందుకే నేటి భారత ప్రభుత్వ ఆరోగ్య నినాదం అందరికీ ఆరోగ్యం."

- నరేంద్ర మోదీ

**అందరికీ ఆధునిక ఆరోగ్య సదుపాయాలు**

- ఎనిమిదేళ్లలో 'ఎయిమ్స్'ల సంఖ్య 8 నుంచి 23కి పెరిగింది; వైద్య కళాశాలలు 387 నుంచి 648కి పెరిగాయి; వైద్య విద్య సీట్లు 82 వేల నుంచి 1.5 లక్షలకు పెరిగాయి.
- జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటుతో వైద్యరంగానికి ఎంతో ప్రయోజనం కలిగింది.
- గ్రామాలు, పట్టణాల్లో లక్షలాది ఆరోగ్య-శ్రేయో కేంద్రాల ప్రారంభంతో పౌరులకు ఆరోగ్య సంరక్షణ సౌలభ్యం కలిగింది.

**అందరికీ సులభతర చికిత్స-అందుబాటు ధరలలో మందులు**

- ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జనారోగ్య యోజన ద్వారా ఏటా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల దాకా ఉచిత చికిత్సతో 50 కోట్ల మందికి పైగా పేదలు లబ్ధి పొందుతున్నారు.
- దేశంలో 8700లకు పైగా జనౌషధి కేంద్రాల నుంచి ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన మందులు; కొన్నేళ్లుగా ఆపన్నులకు రూ.15000 కోట్ల దాకా ఆదా

**వ్యాధి నిరోధక, సంపూర్ణ ఆరోగ్య సంరక్షణపై దృష్టి**

- సంప్రదాయ చికిత్స పద్ధతులు, యోగా ద్వారా ఆరోగ్యకర జీవనశైలికి ప్రోత్సాహం; పరిశోధన-ఆవిష్కరణలకు ఈ రంగంలో సమగ్ర పెట్టుబడులు
- కొళాయి నీటి కనెక్షన్లు, వంటగ్యాస్, మరుగుదొడ్లు, పరిశుభ్రతలకి ప్రాధాన్యతనిస్తూ వ్యాధుల భారం తగ్గింపు; లక్షల మందికి ప్రాణరక్షణ

**దేవభూమి హిమాచల్‌లో ప్రపంచస్థాయి మౌలిక ఆరోగ్య సౌకర్యాల కల్పన**

**బిలాస్‌పూర్‌లోని 'ఎయిమ్స్'ను జాతికి అంకితం చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీ**

హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో 2022 అక్టోబరు 5న 11:30 గంటల నుంచి



CBC 22201/13/0027/2223

# మహిషాసురమర్ధని అలంకరణలో భక్తులకు దర్శనం

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మంగళవారం వివిధ దేవాలయాల్లో అమ్మవారు మహిషాసురమర్ధని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలోని కాశీవిశాలాక్షి అమ్మవారి దేవాలయంలోనూ, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో వాసవీమాత, తెలగపాలెం రామమందిరంలోనూ, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయంలోని పార్వతీ అమ్మవారు, నిడుబ్రోలు చౌడేశ్వరస్వామి దేవాలయంలోని రాజరాజేశ్వరీ అమ్మవారు మహిషాసురమర్ధని అలంకరణలో భక్తులకు కనువిందు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు. ఆయా దేవాలయాల అధికారులు అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ భక్తులకు ఏర్పాట్లు చేశారు.



**రాజ్యలక్ష్మి అమ్మవారికి చందనాలంకరణ:** విజయదశమి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి మూలవిరాట్‌కు చందనాలంకరణ చేశారు. ఈ అలంకరణలో అమ్మవారిని భక్తులు తనివితీరా చూసి తరించారు. అమ్మవారి ఆశీస్సులు అందుకొన్నారు.

# ప్రతి రోజు స్పందన నిర్వహించాలి

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** సచివాలయ అధికారులు ప్రతి నిత్యం మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ ఆదేశించారు. మండల పరిధిలోని దండమూడి, ఆలూరు, మామిళ్ళపల్లి గ్రామాల్లోని సచివాలయాలను




)సచివాలయంలో హాజరుపట్టీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ శేషమాంబ

ఆమె మంగళవారం పరిశీలించారు. అక్కడి హాజరు పట్టీని పరిశీలించారు. ఎవరెవరు విధుల్లో ఉన్నారు...?ఎవర్నా విధులకు దుమ్మా కొట్టారా..? అన్న విషయాలను పరిశీలించారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకొనే విధంగా ఉద్యోగులు శ్రద్ధపెట్టాలన్నారు. సచివాలయాలకు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా లబ్దిదారులను చైతన్యపరచాలన్నారు. లబ్దిదారులకు అవసరమైన సిమెంట్, స్టీలు, రుణాలు సకాలంలో ఇప్పించే విధంగా సచివాలయ సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కొల్లిపర మండలంలో కన్నుల పండువగా దసరా ఉత్సవాలు

**కొల్లిపర,అక్టోబరు 4 ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలు మండలంలో ఆహ్లాదకరంగా జరుగుతున్నాయి.9 వ రోజు మంగళవారం శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివాలయాల్లో శ్రీమహిషాసురమర్ధనిగా అలంకరించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.మండల కేంద్రం కొల్లిపర శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో,శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్త్యేశ్వరస్వామి ఆలయంలో,శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయంలో,శ్రీఆర్యవైశ్య కళ్యాణ మండపంలో,మున్నంగా శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని శ్రీమహిషాసుర మర్ధనిగా అలంకరించారు.అదేవిధంగా వల్లభాపురం, తూములూరు, దావులూరుపాలెం,దావులూరు,హనుమాన్‌పాలెం, అన్నవరం,అత్తోట,శివవలూరు గ్రామాల్లోని శివాలయాల్లో అమ్మవారిని శ్రీమహిషాసురమర్ధనీదేవిగా అలంకరించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పసుపు కుంకుమలతో పూజలు చేసారు.



# గత మూడురోజులుగా హర్షవర్ధన్ కోసం గాలింపు

**కొల్లిపర,అక్టోబరు 4 ప్రభాతవార్త:** కొల్లిపర సమీపంలోని కృష్ణానదిలో తెనాలికి చెందిన క్రరె హర్షవర్ధన్(21) ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు కాలు జారి నదిలో కొట్టుకు పోయాడు.మంగళవారం కొల్లిపర తహశీల్ధార్ నాంచారయ్య కృష్ణానదికి వెళ్ళి పరిశీలించారు.హర్షవర్ధన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఎస్ఐ రవీంద్రరెడ్డిని,ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాన్ని హర్షవర్ధన్ ఆచూకి ఏమైనా తెలిసిందా అని తెలుసుకున్నారు.గత మూడు రోజుల నుంచి కృష్ణానదిలో వెతికినా ఎటువంటి ఆచూకి కనిపించలేదని ఎస్ఐ రవీంద్రరెడ్డి,ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం తహశీల్ధార్‌కు నాంచారయ్యకు తెలియజేసారు.

# పట్టణంలో పడేకేసిన పారిశుద్ధ్యం

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం....పట్టణ పౌరులందరికీ మౌళిక వసతులు కల్పిస్తున్నాం....ప్రజలు కూడా సకాలంలో ఇంటి పన్నులు...మంచినీటి పన్నులు....ఇటీవల కొత్తగా వేసిన చెత్త పన్ను చెల్లించి సహకరించాలని ప్రజాప్రతినిధులు.....అధికారులు అంటున్న మాటలు. ప్రజాప్రతినిధులు...అధికారుల మాటలు మాత్రం కాగితాల కే పరిమితమ య్యాయి... క్షేత్రస్థాయి లో అమలు కావడం లేదనే విమర్శలు పట్టణంలో సర్వత్రా వినిపిస్తున్నాయి....ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు వర్షపునీటితో తడిసి ముద్దయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు లేక, మురుగు కాలువలు లేక ప్రజలు అనేక ఇబ్బందు లు పడుతు న్నారు. పట్టణం లోని 29వ వార్డు పరిస్థితీ మరీ దైయనీయంగా ఉంది. ఇంటికొకరు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలతో బాధపడుతున్నారు. 29వ వార్డు శంకరమఠం వెనుకవైపు రోడ్లు సక్రమంగా ఉండవు, మురుగు పారుదలకు కాలువలు లేవు. ఇంటిలోని మురుగు బయటకు పోయేందుకు దారిలేక ఎవరి ఇంటి ముందు వారు ఒక గుంత తీసుకొని గుంతలోకి పంపుతున్న పరిస్థితి కనిపిస్తుంది. పాలకులు మారినా...ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మాత్రం మారడం లేదని ప్రజానీకం వాపోతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు తగ్గట్లుగా కనీస ఏర్పాట్లు చేయడాన్ని మునిసిపల్ అధికారులు మరిచారని ప్రజానీకం చెప్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు మా వార్డు గురించి తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందంటున్నారు. సకాలంలో ఇంటిపన్ను, నీటిపన్ను కట్టించుకొంటున్న అధికారులకు మౌళిక వసతులు కల్పించాలనే ఆలోచన రాకపోవడాన్ని తప్పుపడుతున్నారు. ఇటీవల అదేదో చెత్తపన్ను అంటూ హడావిడి చేస్తూ తప్పనిసరిగా చెత్తపన్ను చెల్లించాలని ఒత్తిడిచేసే సచివాలయ ఉద్యోగులకు వార్డులోని సమస్యలు తెలియపోవడాన్ని ప్రజానీకం తప్పుపడుతున్నారు. ఈ ఏడాది ఒక్కసారైనా దోమల నివారణకు మురుగు వున్న చోట దోమల మందు పిచికారి, ఫాగింగ్ చేసిన దాఖలాలు కానీ లేవంటున్నారు. కాలువల్లో ఎక్కడా ఆయిల్ బాల్స్ వదిలిన దాఖలాలు అసలు మేము ఎప్పుడూ చేడలేమంటున్నారు. డెంగ్యూ జ్వరంతో ప్లేట్‌లెట్స్(తెల్లరక్తకణాలు) తగ్గి వేలాది రూపాయలు వైద్యశాలలకు చెల్లించాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పెట్టిన రోజు మాత్రం ఆ వార్డులో చెత్త తొలగించడం....వార్డులోని రోడ్లన్నీ చక్కగా ఊడవడం....సున్నం గీతలు గీయడం వంటివి చేస్తునా న్నరంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని చెప్తున్న మాటలు నీటి మూటలుగా మిగిలిపోతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా మునిసిపల్, సచివాలయ సిబ్బంది లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వార్డులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జ్వరాల బారి నుంచి ప్రజలను కాపాడాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

-కాలువలు,రోడ్లు లేక అల్లాడుతున్న ప్రజలు
-రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగునీరు
-ఇంటికో జ్వరపీడితుడు
-పారిశుద్ధ్యంపై శ్రద్ధపెట్టని అధికారులు
-సచివాలయ సిబ్బంది ఎక్కడ..?

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటి పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**చిలకలూరిపేట, అక్టోబరు3,ప్రభాతవార్త:** యన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటి పేరు మార్పు దుర్మార్గమైన ఆలోచన అని యూనివర్సిటి పేరు మార్పును వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమండ్ ఛేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 3వ రోజు రిలే నిరహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు టిడిపి పట్టణ ప్రదాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, శారదా హైస్కూల్ మాజీ ఛైర్మన్ మద్దుమాల రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పిలుపుమేరకు దీక్ష చేపట్టినట్లు తెలిపారు. వైద్య విద్యకు ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 1986లో ఈ హెల్త్ యూనివర్సిటి ఎర్పాటు చేశారని, యన్‌టిఆర్ మరణానంతరం ఆయన జ్ఞాపకార్ధం 1998లో టిడిపి హయంలో యన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటి గా పేరు పెట్టటం జరిగిందన్నారు.ముఖ్య మం త్రి జగన్ కొత్తగా వేరే యూనివర్సిటి కట్టి తన తండ్రి పేరు పెట్టుకోవాలని సూచించారు. జగన్ ప్రభుత్వం ఉన్న వాటికే పేర్లు మార్చడం, కూల్చడం, రంగులను వేయడం తప్ప మూడున్నర సంవత్సరాలలో చేసిందేమిలేదని వారు విమర్శించారు. పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వేనుకకు తీసుకోవాలని హెచ్చరించారు. 3వ రోజు రిలే నిరహారదీక్షలో అమరా రమాదేవి, అద్దంకి అనిత భాయి, షేక్ గౌస్య బాచిన శరత్‌బాబు, మారెళ్ల అప్పారావు, షేక్ జానీభాష, మండవ వెంకట్రావు, కొండా శ్రీను, అమరా మణికుమార్, పిల్లికోటి, షేక్ ఖాజా మొహిదీన్, షేక్ కరీం, నరవర్య, బాలాజి సింగ్, షేక్ మస్తాన్‌వలి, గుర్రం నాగపూర్ణచంద్రరావు, తన్నీరు పుల్లారావు, బడుగు యాకోబు, బడుగు జాకబ్‌రాజు, బెజ్జం రవి, షేక్ ఇస్మాయిల్, కాటా చంటి, బోల్లాపల్లి రోశయ్య, వడ్డాని సుబ్బారావు, శిఖా నాగరాజు, కేసానుపల్లి రమేష్, కారుమంచి వివేకానంద, దాసరి సురేష్,నూర్ భాషా, సాయి, షేక్ మస్తాన్‌వలి, సయ్యద్ అబ్దుల్ మునాఫ్, షేక్ గౌస్, షేక కరిముల్లా, ముజఫర్ శిలార్, యంబరాల రామకృష్ణ, కటారి వెంకటేష్, గోరంట్ల వెంకటేశ్వర్లు, షేక్ సాధిక్, జంపని విహారి, షేక్ కాలేషా, షేక్ బాజి, షేక్ భారి సైదా పాల్గొన్నారు.

వీరికి మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, యస్‌యస్ సుభాని దీక్షలో కూర్చున్నవ వారికి కండువాలు వేసి సంఘీభావం తెలిపారు. అనంతరం నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ , చిలకలూరిపేట రూరల్ మండలం జవ్వాజి మదన్‌మోహన్, 4వ వార్డు కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి జరీనా సుల్తానా, రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్‌బాబు, జిల్లా డిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి అందెల శౌరి, జరపల లక్ష్మీభాయి, జరుగుమల్లిచిన్నయ్య, కొండా వీరయ్య, పోపూరి లక్ష్మీ, రాయి పద్మ,టిడిపి కౌన్సిలర్లు కొత్తకుమారి, లక్ష్మీతిరుమల, కూనల ప్రమీల, కంచర్ల కరుణ, రాయని హరిత, పాములపాటి శివకుమారి, జంగా సుజాత, వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యర్తలు పార్టీ సీనియర్ నాయకులు షేక్ కమాల్‌భాష, షేక్ అల్లాభక్షు, షేక్ బాజి, అనంత వీరకుమారి, బిట్రా శ్రీదేవి, తదితరులు సంఘీభావం తెలియచేశారు. తదితరులు దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్మన్ గంజి చెంచుకుమారి, తెళ్ల సుబ్బారావు, షేక్ కరిముల్లా సాయంత్రం 5గంటలకు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు అందరూ ర్యాలీగా వెళ్లి యన్‌ఆర్‌టి సెంటర్‌నందు యన్‌టిఆర్ విగ్రహనికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు.



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 3వ రోజు రిలే నిరహారదీక్ష చేస్తున్న నాయకులు

# కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మద్య తీవ్రస్ధాయిలో వాగ్వివాదాలు

**చిలకలూరిపేట, అక్టోబరు4,ప్రభాతవార్త:** మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళవారం పురపాలక సంఘ మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో జరిగింది. పట్టణంలో ప్రబలుతున్న విషజ్వరాలు, వాటి నివారణకు తీసుకోనవలిసిన అంశాలపై ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ఎర్పాటు చేశారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. విషజ్వరాలు ప్రబలకుండా సంబందిత శాఖల అధికారులు పట్టణంలో ఏమేమి చర్యలు తీసుకున్నారో సభకు నివేదించవలసినదిగా ఛైర్మన్ శానిటరీ, ఇంజనీరింగ్, మలేరియా డిపార్ట్ మెంట్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతి 3 వార్డులను 1 టీంగా ఎర్పాటుచేసి అవగాహన కల్పిస్తున్నామని, వార్డులలో కాలువలలో యాంటి లార్వా స్ప్రే చేస్తున్నామని, చేస్తున్న సమయంలో కాలువలలోకి నీరు వదలవద్దని ఆయా గృహ యజామానులకు తెలిపి అవగాహన కల్పిస్తునా న్నమని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆషా వర్కర్లద్వారా అవగాహన కల్పిస్తునా న్నమని తెలిపారు. కాలువలలో సిల్టు గురించి డిఈ తోట వెంకటరమణ మాట్లాడుతూ షుమారు 18 కిలోమీటర్ల మేర కాలువలలో షిల్టు తీయుట జరిగిందని తెలిపారు. పలు ప్రశ్నలకు డిఈ తోట వెంకటరమణ సభ్యులకు సమాధానం తెలిపారు. 10వ వార్డులో యన్‌టిఆర్ సుజల పథకం బిల్లులు డ్రా అయినట్లు ఆర్టిఐ యాక్ట్ కు సంబందించి తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారిపై మెమో జారీ చేయాలని ఛైర్మన్ డిఈని ఆదేశించారు. సమావేశం చివరన రసాభాసాగా మారింది. డేంగ్యూ మరణాలపై టిడిపి ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు చేసిన ఆరోపణలు నిరాధారమని, తమ ఆసుపత్రిలో డేంగ్యూతో ఎవరూ చనిపోలేదని హస్పటల్ డాక్టర్ ఇచ్చిన పేపర్లను ఛైర్మన్ సభకు చూపించారు. చేసిన ఆరోపణను వెనుకకు తీసుకుంటున్నట్లు టిడిపి ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు సభలో ప్రకటించారు. వెంటనే మంత్రి విడదల రజనికి సభాముఖంగా క్షమాపణ చేప్పాలని వైసిపి కౌన్సిలర్లు పట్టుబట్టారు. చివరగా ప్రస్తుత మంత్రి, మాజీమంత్రి ఇరువురిపై వైసిపి, డిడిపి సభ్యులు పరస్పర ఆరోపణలతో కౌన్సిల్ సమావేశం ముగిసింది.



సభలో వాదులాడుకుంటున్న మున్సిపల్ అధికార, ప్రతిపక్ష సభ్యులు



మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

# శ్రీ మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

యడ్లపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని పార్వతీ దేవి అమ్మవార్లు శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారంతో దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో నవమి రోజున శ్రీ అమ్మవారు శ్రీమహిషాసురమర్ధినిదేవిగా దర్శనమిస్తారని, అశ్వయుజ శుద్ధ నవమి రోజు అమ్మ శ్రీమహిషాసురమర్ధినిదేవిగా అవతరించి దుష్ట శిక్షణ రక్షణ చేయటంతో ధర్మ విజయానికి సంకేతంగా అశ్వయుజ శుద్ధనవమినే మహర్నవమి గాభక్తులు ఉత్చవం జరుపుకొంటారు. సింహ వాహనాన్ని మహాశక్తి రూపంతో ఈ రోజన అమ్మవారు దర స్శనమిచ్చిందని పండితులు తెలుపుతున్నారు. మహిషాసురుడనే రాక్షనుడిని సంహరించిన అమ్మను మహిషాసుర మర్ధినీదేవిగా పూజిస్తే శత్రుభయం తొలగిపోయి సకల విజయాలు కలుగుతాయి. అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితం లభిస్తుంది. అమ్మవారికి నివేదనగా చిత్రన్నం(పులిహోర) గారెలు, వడపప్పు, పానకం సమర్పించి అనంతరం భక్తులకు పంపిణీచేయటం జరిగిదని అన్నారు. ఉదయం నుండే భక్తులు అధికంగా పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.





# బైక్ దొంగ అరెస్ట్

## : 9 వాహనాలు స్వాధీనం

**గుంటూరు క్రైం, అక్టోబరు 4, ప్రభాతవార్తః**

గుంటూరు మార్కెట్ కూడల్లో చాకచక్యంగా బైక్‌లను చోరీచేసిన వ్యక్తిని మంగళవారం లాలాపేట పోలీసులు అరెస్ట్ చేశారు. అతనినుంచి 9 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన జంపాని చైతన్యరాజు వృత్తి రీత్యా టాపీ పనులు చేస్తూఉంటాడు. చెడు అలవాట్లకు బానిస కావడంతో తేలికగా డబ్బులు సంపాదించడం కోసం చోరీలను ఎంపిక చేసుకున్నాడు. స్టేషన్ పరిధి కాయకూరల మార్కెట్ ప్రాంతంలో బైక్‌లను చోరీచేసేవాడు. బాధితులు వరుసగా స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో తూర్పు విభాగం డీఎస్పీ సీతారామయ్య ఆదేశాల మేరకు సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది రంగంలోకి దిగారు. అగంతకుని కోసం మాయబజార్ ప్రాంతంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇతను తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించడంతో ఎస్సై విజయ్‌కుమార్ సిబ్బంది పట్టుకొని అరెస్ట్ చేశారు. ఇతని నుంచి 9 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వాటి విలువ సుమారు రూ.1.5లక్షలు ఉంటుందని ఆయన వివరించారు.

# కాళీమాత అలంకరణలో అమ్మవారు

దుర్గి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని మంగళవారం కాళీమాత అలంకరణలో భక్తులకు దర్శనం ఇపి ్పంచారు. శ్రీదేవి శరన్నవరాత్రుల్లో మహోత్సవాలలో భాగంగా అమ్మవారిని నిమ్మకాయలతో కాళీమాతగా అలంకరించారు. కార ్యనిర్వహణాధి కారి శ్రీగిరిరాజు నరసింహబాబు దంపతులతో పాటు పలువురు పుణ్యదంపతులు పీటలమీద కూర్చొని వేద మంత్రాలతో చండిహోమం నిర్వహించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి పల్లకిసేవ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పలు ఆధ్యాతి ్మక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర ్వహించారు. ఈవో నరసింహబాబు పర్యవేక్షణలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.




# శ్రీవల్లి హోమియో కేర్ ఆసుపత్రి ప్రారంభం

**చిలకలూరిపేట, అక్టోబరు4,ప్రభాతవార్త:**

పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అమ్మ దంత వైద్యశాల పై భాగంలో నూతనంగా డాక్టర్ పువ్వాడ సునీల్ కుమార్ యండి హెచ్‌యం నెలకొల్పిన శ్రీవల్లి హోమియో కేర్ ఆసుపత్రిని మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్ డిపార్ట్‌మెంట్ లో భాగమైన హోమియో వైద్యాన్ని వాడితే ఎటువంటి సైడ్ ఎఫెక్ట్‌లు లేకుండా ఉంటుందని, భారతీయ సాంప్రదాయ వైద్యంలో భాగమైన హోమియో వైద్యంను అందరూ ఆదరించిలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఆవోపా ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు, డాక్టర్ పేర్ని కృష్ణమోహన్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది నన్నెబోయిన శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దోగిపర్తి సాయిబాబు, మురళీకృష్ణ, ప్రతిమ, కాం గ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, మోదరన్ విద్యాసంస్ధల డైరక్టర్ చేబ్రోలు మహేష్, రాజుగారు, మురికిపూడి ప్రసాద్, కోటకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# బొప్పూడి కొండపై గ్రానైట్ అక్రమ తవ్వకాల పరిశీలన

**చిలకలూరిపేట, అక్టోబరు4,ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి సమీపంలో చారిత్రాత్మక స్వామి ఆలయం ఉన్న కొండపై గ్రానైట్ తవ్వకాలను భూగర్బ గనుల శాఖ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయకుమారి మంగళవారం పరిశీలించారు. నిభంధనలు పాటించకుండా తవ్వకాలు చేస్తున్నందున పనులు నిలిపివేయాలని ఆమె ఆదేశించారు.



# ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట, అక్టోబరు4,ప్రభాతవార్త:**

పట్టణానికి చెందిన జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సోసైటి సభ్యులు మంగళవారం నరసరావుపేట రోడ్‌లో ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎజిపి దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో వృద్దులు,బాలలు, విద్యార్ధులకు, ప్రతినెల రెండు కార్యక్రమాలు తగ్గకుండా సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. సంస్థ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి తోపాటు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలతోటి వినయ్‌కుమార్, గేరా యాకోబు, పొనుగుబాటి బుల్లిబాబు, బెజ్జం రవి, డి బ్రహ్మం, జెర్రిపోతుల బుల్లిబాబు, నలమాల దానయ్య, జర్రిపోతుల కరుణామయ, దొడ్డ వసంతరావు, కుల్లి రాజేష్, బత్తుల విక్రమ్, పలతోటి రాకేష్, మున్నలూరి గోపి, దామెర్ల రవికుమార్ పాల్గొన్నారు.



# సిద్ధిధాత్రి అలంకరణలో అమ్మవారి దర్శనం

## ఆకట్టుకుంటున్న అలంకారాలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో అలంకారాలు ఆకట్టుకుంటున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని బొమ్మలకొలువులో సిద్ధిదాత్రి అలంకరణలో జ్ఞానప్రసూనాంబికదేవి దర్శనం, జ్ఞాన ప్రసూనాంబదేవి, బొమ్మల కొలువు అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ అలయం ఏడుగంగమ్మలు నిల్చుస్థలం, శ్రీవాసవి కన్యకారపరమేశ్వరి ఆలయాల్లో అలంకారాలు పోటీలు నిర్వహిస్తున్నారు. ఏడు గంగమ్మల ఆలయంలో, ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి ీ సిద్ధధాత్రి అలంకారంలో ఇట్టే ఆకట్టుకుంది. కాగా నవమి సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో అలంకారాలు ఆకట్టుకుంటుండగా మహిళలు విశేష సంఖ్యలో హాజరై నోములు నోచుకున్నారు. అమ్మవారిని చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దుతున్నారు. కనకాచలంపై రోజు రోజుకు మహిళా భక్తుల సంఖ్య పెరుగుతుంది. నవమి సందర్భంగా వేకువ జాము నుంచి మహిళలు మొక్కులు తీర్చుకొనుటకు కొండపైకి వెళుతూ కనబడ్డారు. ఇక ఆలయంలో బొమ్మల కొలువు, కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న అలంకారాలు కన్నులు మిరుమిట్లు గొల్పుతుంది. ఆలయంలో మహానవమి సందర్భంగా దుర్గాదేవి అలంకారాలో ఆకట్టుకుంది.

బొమ్మల కొలువులో సిద్ధిదాత్రి దేవిగా దర్శనమిచ్చారు. రాత్రి అమ్మవారిని ఎంతో చక్కగా మహిషాసుర మర్ధిని అలంకారంలో ఆలయంలో లోపు బాలజ్ఞానాంబిక ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడ నైవేద్యాలు, దీపారాధన నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని పలు దుకాణ దారులు తమ దుకాణాలకు నవమి పూజలు జరిపారు.

దుకాణాల్ని మామిడి తోరణాలతో ముస్తాబు చేసి, అరటి చెట్లతో ఆకట్టుకున్నారు. విద్యుత్ దీపాలంకరణ ఇట్టే ఆకట్టుకుంది.

ఇక ముత్యాలమ్మ అమ్మవారు, ఆలయంలో వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు మహిషాసురమర్ధినిలో దర్శనమిచ్చారు. అనుబంధ ఆలయంగా ఉన్న ప్రసన్న వరదరాజుల స్వామి వారు కృష్ణావతారంలో దర్శనం ఇచ్చారు. ఏర్పాట్లను ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్‌లు పర్యవేక్షించారు.



# రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లోటే లేదు

## ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

**మొగల్తూరు- ప్రభాతవార్త :** రాష్ట్రం లోటు బడ్జెట్‌లోవున్నా అభివృద్ధి సంక్షేమం అమలుకు నిధులు కేటాయించడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందు వరుసలోవున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం మొగల్తూరు మండలం, కొత్తపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా రూ.40లక్షలు విలువతో వెంప ఆర్ అండ్ బి రోడ్డు నుండి కొత్తపాలెం ఎస్‌సి కాలనీ వరకూ నూతనముగా నిర్మించిన రహదారిని ఆయన ప్రారంభించారు. రూ.40లక్షలుతో నూతనముగా నిర్మించిన సచివాలయం, రూ.21.80లక్షలుతో నిర్మించి రైతు భరోసా కేంద్రం, రూ.17.50లక్షలుతో వైఎస్సార్ హెల్త్ కీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపాలెంలో గడపకు గడపకూ తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రతీ ఇంటికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీసారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

# వైభవంగా బొబ్బిలి కోటలో ఆయుధపూజ

## - ఆయుధాలకు పూజలు చేస్తున్న రాజవంశీయులు

## - బంగారు సింహాసనం, బొబ్బిలి రాజులు వాడిన కత్తి

**బొబ్బిలి: ఆక్టోబర్ 4ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బొబ్బిలిలో విజయధశమి ఉత్సవాలలో బాగంగా ఆయుధ పూజ ఆంగరంగవైభవంగా రాజవంశీయులు నిర్వహించారు. మంగళవారం వంద సంవత్సరాలుగా తమ పూర్వీకులు బొబ్బిలి యుద్ధంలోవాడిన ఆయుదాలకు దసరా రోజున ఆయుధ పూజలు నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో బాగంగా ఆయుధాలును ,అప్పటిలో ఆర్‌విజికె రంగారావు వాడిన కత్తులు, తనువాడిన బంగారు సింహాసనం , బంగారు కిరీటం తదితర బాకులు ,డాళ్ళు, తుపాకులు మొదలగు ఆయుధ సామగ్రికి ఆయుధపూజ వేదమంత్రాలతో నిర్వహించారు. రాజవంశీయులగు ఆర్‌విఎస్ సుజయకృష్ణరంగారావు, సోదరులు ఆర్‌విఎస్ రామకృష్ణరంగారావు, ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) సుజయకృష్ణ రంగారావు కుమారుడు యువ రాజాఆఫ్ బొబ్బిలి ఆర్‌విఎస్ విశాల్,తో బొబ్బిలి మొదట బంగారు సింహాసనం కోటనుంచి ధర్బార్ మహాలకు బోయలతో ,వేధమంత్రాల ఉచ్చారణతో పరిచారికులతో బ్యాండ్‌వాయుద్యాలుతో సింహాసనాన్ని తోడ్కోనివచ్చారు. ఆనాటి మద్రస్ ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆర్‌విఎస్‌కె రంగారావు బొబ్బిలి రాజవంశీయులు ఆఖరి పట్టాబి సిక్కులు చిత్రపటాన్నిబంగారు సిహాసనాన్ని ఆసీనులు కానిచ్చారు. వెండి సిహాసనాన్ని ఇప్పటి రాజవంశీయితండ్రిగారురావు వెంకటగోపాలకృష్ణ రంగారావు చిత్రపటాన్ని ఉంచి విశేషపూజులు చేసారు. అనంతరం మరో సముచిత స్థానం ఆస్థాన సిద్దాంతి చిన జీయార్ స్వామికి ఇచ్చారు. ఆభిమానులు , సహచరులు మద్య ఆయుధ పూజలు జరుపుకోవడం తరతరాలు గావస్తున్న ఆనవాయితీ ఆని ఆర్‌విసుజయ్‌కృష్ణ రంగారావు, తమ్ముడు ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) అన్నారు. ఆనాటి ఆచారాలు తూచా పత్పకుండా మాతరం చేసుకొవడం బాగ్యంగా భావిస్తున్నామన్నారు. ఈప్రాంతి ప్రజలు మా ఆభిమానులు ఎల్లవేళలా సుఖ సంతోషంలతో ఉండాలని కోరుకొంటున్నామన్నారు.

# భక్తి శ్రద్ధలతో శివయ్య ఆయుధ పూజ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 4 ప్రభాతవార్తశ:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్దలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలోని ఆకాశ వినాయక ఆలయానికి సమీపంలోని నిత్యకళ్యాణోత్సవం మండపం వద్ద ఆయుధ పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇక్కడ పూజలకు వాడే వస్తువులు, పూజా సామగ్రి, అలాగే ఉత్సవ మూర్తులును ఏర్పాటు చేసారు. ఇక్కడ హోమాలు ఏర్పాటు చేసారు. పౌరోహితులు శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆయుధ పూజల్ని నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఈ ఏడాది ఆయుధ పూజలకు కొత్త ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు మున్నారాయల్,డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పూజలు నిర్వహించారు.

అలంకార కవచాల్ని చక్కగా స్వామి రూపంలో రూపొందించారు. వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా స్వామి నాథన్ పూజలు నిర్వహించి హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఉప ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు విశ్వనాథ్ శర్మ, అవినాష్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ, శివప్రసాద్ అర్ధగిరి, సూపరింటెండెంట్ అయ్యన్న, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, బోర్డు సభ్యుడు మున్నారాయల్ పాల్గొన్నారు.

# దసరా సెలవుల రద్దీతో సర్వదర్శనానికి 15గంటలు

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పెరటాసిమాసం...దసరాసెలవుల రద్దీ కనిపిస్తోంది. కొండపై మంగళవారం కూడాభక్త జనసందోహం తగ్గలేదు. బుధవారం అత్యంత ప్రధానమైన చక్రస్నాన మహోత్సవం పుణ్యస్నానాలకోసం వేలాదిమంది భక్తులు కొండపై నిరీక్షిస్తున్నారు. కొండపై వున్న ఎక్కువ మంది భక్తులతో సర్వదర్శనానికి 15గంటలు సమయం పడుతోంది. ఎప్పటి కప్పుడు టిటిడి ప్రసార సాధనాల ద్వారా దర్శన సమయం తెలియ జేస్తున్నా భక్తులు మాత్రం వెనుకడుగు వేయడం లేదు. స్వామివారిని దర్శించుకుని ముక్తిని పొందాలని పట్టుదటలతో వున్నారు. సాయంత్రానికి సర్వదర్శనం కోసం వైకుంఠం-2లో 35కంపార్టుమెంట్లలో నిండి పోయాయి. మంగళవారం సాయంత్రం వరకు 57 వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

# ఆలమూరు వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పదవికి యనమదల రాజీనామా

**ఆలమూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా ప్రకటిసున్నట్లు యనమదల నాగేశ్వరరావు తెలిపారు. అయితే తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా ప్రకటిసున్నానని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన అన్నారు. జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గం నుండి బలమైన వ్యక్తిగా పార్టీలో కొనసాగుతున్న యనమ దల తన పదవికి రాజీనామాకు గల కారణాలను తెలియపర్చలేదు. యనమదల రాజీనామా కొత్తపేట నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న

# రజకులను గ్రామ బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న

**అనంతపురం సిటీ, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ఆధునిక యుగంలో కూడా అమానవీయంగా రజకులను గ్రామ బహిష్కరణ చేయడం సిగ్గు చేటని రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో వైకాపా బిసి సెల్ నగరాధ్యక్షులు, కార్పోరేటర్ శ్రీనివాసులు, న్యాయవాది హనుమన్నలతో కలిసి మంగళవారం ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాలోని దాతువ గ్రామంలో తమకు గిట్టుబాటు కావడం లేదని ధర పెంచాలని కోరిన రజకులను గ్రామ బహిష్కరణ చేయడం దుర్మార్గమన్నారు. ఆ గ్రామ టీడీపీ సర్పంచు ఇందులో కీలకంగా వ్యవహరించారని, అతనితోపాటు బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రజకులు గ్రామ బహిష్కరణ మూలంగా అత్యవసర మందులు, నిత్యావసర సరుకులు కూడా అందని పరిస్థితి ఏర్పడిందని, అధికార యంత్రాంగం స్పందించి వారికి అండగా ఉండటంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తుంటే టీడీపీ నేతలు దిగజారుడు తనంతో వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. రజక కార్పోరేషన్ బాధితులకు అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. సమావేశంలో పలువురు ఆ సంఘం నేతలు పాల్గొన్నారు.

# ఆంధ్రా క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్‌గా అంబాజీపేట అబ్బాయి

**అంబాజీపేట,అక్టోబర్ 04, ప్రభాతవార్త:** అంబాజీపేటకు చెందిన నిమ్మకాయల శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన సీఈఓ ఎం.వి.శివారెడ్డి నుండి మంగళవారం ఉత్తర్వులు వచ్చాయని శ్రీనివాస్ తెలిపారు. క్రీడలంటే మక్కువ...క్రికెట్ అంటే ప్రాణం..క్రీడాకారుల కుటుంబం నుండి వచ్చిన శ్రీనివాస్ క్రీడాకారులను తయారుచేసే స్థాయికి ఎదిగారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే అతిపెద్ద క్రీడాస్థలం కలిగిన హైస్కూల్‌గా పేరుగాంచిన అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నపాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ బ్యాట్‌తో సిక్స్‌ర్‌ల మోత మ్రోగించి, బాల్‌తో వికెట్‌లను చెల్లాచెదురు చేసి, ఫీల్డింగ్‌లో గోడ కట్టే తమ స్నేహితుడు ఆంధ్రా క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్‌గా ఎంపిక కావడంతో అంబాజీపేటలో క్రీడాభిమానులు, స్థానికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నిమ్మకాయల శ్రీనివాస్ క్రికెట్‌లో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయి క్రీడాకారుడుగా ఎదిగారు. జిల్లా, రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో ఎన్నో విజయాలను సొంతం చేసుకున్నారు. అంబాజీపేటలో నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ సబ్ సెంటర్‌లో కోచ్‌గా వ్యవహరించి ఎంతోమంది విద్యార్థులను తన శిక్షణతో క్రికెట్ క్రీడాకారులుగా తయారుచేసారు. ఈ నెల 11 నుంచి 22 వరకు చెన్నై, ఇండోర్‌లలో జరిగే సయ్యద్ ముస్తాక ఆలీ టీ20 క్రికెట్ పోటీలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ క్రికెట్ జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా శ్రీనివాస్ వ్యవహరించనున్నారు. ఈ టోర్నీలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన క్రికెట్ టీంలు పాల్గొంటాయని తెలిపారు. 2005లో ఏపీ రంజీ క్రికెట్ జట్టులో ప్రొబబుల్స్‌కు ఎంపికైన శ్రీనివాస్ వివిధ రాష్ట్రాలలో జరిగిన క్రికెట్ పోటీలలో ఆంధ్రా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించారు. 2014 నుండి కడప జిల్లాలోని ఏసీఏ అకాడమీ కోచ్‌గా వ్యవహరిస్తున్న శ్రీనివాస్ తాజాగా మంగళగిరి అకాడమీకి బదిలీ అయ్యారు. రాష్ట్ర అండర్-14 క్రికెట్ జట్టుకి రెండుసార్లు, అండర్-16 జట్టుకు ఒకసారి కోచ్‌గా వ్యవహరించారు. తనను ఆంధ్రా క్రికెట్ టీం కోచ్‌గా అవకాశం కల్పించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన అద్యక్షులు శరత్ చంద్రారెడ్డి, ట్రెజరర్ గోపీనాథ్‌రెడ్డి, సీఈఓ ఎం.వి.శివారెడ్డిలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్‌గా శ్రీనివాస్ ఎంపిక పట్ల తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు.



# శ్రీవారి దర్శనంలో రాష్ట్రమంత్రి చెల్లుబోయిన

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల ముగింపువేళ శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. తొలుత ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను, చిత్ర పటాన్ని అందించారు.

# విద్యుత్ తీగలే యమపాశాలు!

## ఇద్దరు యువ రైతులను బలిగొన్న విద్యుదాఘాతం

**ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** విద్యుత్ తీగలే యమపాశాలై ఎంతో భవిశత్తు కల్గిన ఇద్దరు యువ రైతులను బలి తీసుకున్నాయి. పొలానికెళ్లే దారిలో కిందకు వేలాడుతున్న 11కేవీ విద్యుత్ తీగ తగలడంతో కూడేరు మండలం గొట్కూరు గ్రామానికి చెందిన బోయ కరుణాకర్ (23), పొలానికి మందు పిచికారి చేయడానికిగాను డ్రమ్ముల్లో నీరు నింపుకొని విద్యుత్ స్టార్టర్ ఆఫ్ చేస్తూ ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామానికి చెందిన బోయ మారుతి (22) మృతి చెందిన ఘటనలు పండగపూట రెండు గ్రామాల్లో విషాదాన్ని నింపాయి. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ కరుణాకర్ పుట్టిన రోజే మృతి చెందాడని అతని మృతదేహంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిపై బైటాయించడంతో తీవ్ర ఉద్రికత్తత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కూడేరు మండలం గొట్కూరు గ్రామానికి చెందిన కరుణాకర్ తెల్లవారుజామున తమ 6 ఎకరాల పొలంలో సాగు చేస్తున్న పంటకు నీరు పెట్టి వచ్చిన తరువాత మరొకసారి పూలు తేవడానికిగాను టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్రవాహనంలో బయలుదేరగా పొలం సమీపంలో కిందకు వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ తీగను గమనించకుండా వాహనం నడిపాడు. దీంతో వెంటనే షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో స్థానిక రైతుల ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని తామే విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు సమాచారం. తీగలు కిందకు వేలాడుతున్నాయని మలుమార్లు విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని కోపోద్రిక్తులైన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ట్రాక్టర్‌లో మృతదేహాన్ని ఉంచుకొని కూడేరు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించడానికి బయలుదేరగా విషయం తెలుసుకున్న కూడేరు ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారు సబ్ స్టేషన్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో బాధితులు తమకు న్యాయం కావాలంటూ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిపైనే మృతదేహంతో బైటాయించి ఆందోళన నిర్వహించారు. కరుణాకర్ మృతికి కారణమైన విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేయగా పోలీసులు సర్ధిచెప్పి బాధ్యులపై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మృతుడికి తల్లిదండ్రులు నల్లప్ప, ఓబుళమ్మ, అన్న కేశవ ఉన్నారు. కాగా కరుణాకర్ పుట్టిన రోజునే మృతి చెందడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. వ్యవసాయం తప్ప మరో జీవనాధారంలేని కుటుంబ కావడం ఎదిగిన కొడుకు విద్యుదాఘాతానికి బలవ్వడంతో తల్లిదండ్రులు, అన్న బోరున విలపిస్తున్నారు.

# యుపి తరహాలో ఎపిలో బహుజన రాజ్యాన్ని స్థాపిద్దాం!

## - బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.గుర్రప్ప

**తిరుపతి ప్రెస్‌క్లబ్,అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం తరహాలోనే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బహుజన రాజ్యాన్ని స్థాపించాలన్న లక్ష్యంతో ఈనెల 3న తిరుపతిలో రాయలసీమ బహుజన రాజ్యాధికార సభ నిర్వహిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్‌పి) రాష్ట్ర కార్యదర్శి, విశ్రాంత న్యాయమూర్తి పి.గుర్రప్ప వెల్లడించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఈ మేరకు 30వ తేదీ జరిగే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఇందిరా మైదానంలో ఈనెల 30న సాయంత్రం జరగబోవు రాయలసీమ స్థాయీ బహుజన రాజ్యాధికార సభలో ముఖ్య అతిథులుగా బిఎస్‌పి జాతీయ కో-ఆర్డినేటర్ ఆకాష్ ఆనంద్, రాజ్యసభ సభ్యుడు రామ్‌జీ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతితో పాటు రాష్ట్ర కో-ఆర్డినేటర్లు, కమిటీ సభ్యులు, ఆయా జిల్లాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు ఎస్వీ యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం నుండి ఇందిరా మైదానం వరకు భారీ ప్రదర్శన జరుగుతుందన్నారు. రాయలసీమ జిల్లాల్లోని బహుజనులంతా ఏకమై వేలాదిగా తరలి వచ్చి ఈ ర్యాలీ, బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని బిఎస్‌పి నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం బిఎస్‌పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఆహ్వాన కమిటీ కన్వీనర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటుతనాన్ని పెంచి పోషిస్తూ, బూటకపు ఉద్యమాల పేరిట బహుజనులను మభ్యపెడుతున్న టిడిపి, వైసిపి, బిజెపి పార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్న లక్ష్యంతో ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. మతోన్మాదంతోదేశాన్ని చీల్చి రాజ్యాంగాన్ని సైతం మార్చడానికి కుట్రలు చేస్తున్న బిజెపి, కుల పిచ్చిని రెచ్చగొట్టి బహుజనుల జీవితాలతో ఆడుకుంటున్న వైసిపి, టిడిపి పార్టీలకు వ్యతిరేకంగా బలమైన బహుజన రాజ్యాధికార ఉద్యమాన్ని స్థాపించాల్సిన అవసరం ఉందన్నారు. బిఎస్‌పి అధినేత్రి మాయావతి నాయకత్వంలో సామాజిక పరివర్తన దిశగా ఏపిలో రాజ్యాధికారం కోసం బిఎస్‌పి పనిచేస్తుందన్నారు. 30న జరిగే చారిత్రాత్మక రాజ్యాధికార సభకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రజలు భారీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఎస్‌పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.ప్రభాకర్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు పేరాల జయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో రాజ్యాధికార సభకు చెందిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

# వృద్ధుడిని హతమార్చిన ఏనుగుల గుంపు

## - జిట్టంవారిపల్లిలో సంఘటన.. భయంతో జనం పరుగులు!!

## - ఏక్షణాన మరలా దాడులు చేస్తాయోనని ఆందోళన !!

**పెద్దపంజాణి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా పెద్ద పంజాణి మండలంలో మరోసారి ఏనుగులు విజృంభించాయి. ఏకంగా ఓ వృద్ధుడ్ని హతమార్చాయి. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని పెద్దకాప్పల్లి పంచాయతీ జిట్టంవారిపల్లి వద్దకు సుమారు పదికి పైబడిన ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. ఇదే సమయంలో గొర్రెలు మేపుతున్న ఓ వృద్ధుడ్ని కాళ్లతో తొక్కి హతమార్చాయి. ఈసంఘటన చూసిన సమీప ప్రాంతంలో ఉన్న జనం ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని భయంతో పరుగులు తీశారు. రాత్రి చీకటి పడిన అనంతరం కూడా ఏనుగులు మృతదేహం వద్దనే ఉన్నాయి. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. జిట్టంవారిపల్లి గ్రామ సమీపంలో రైతులు, ప్రజలు మంగళవారం వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. అయితే ఇదే సమయంలో ఎటుగా నుంచి వచ్చాయో తెలియదు గానీ దాదాపు పది ఏనుగుల గుంపు అక్కడకు వచ్చి బీభత్సం సృష్టించాయి. ఏనుగుల జాడను ముందుగానే గుర్తించిన జనం భయంతో పరుగులు తీశారు.

అయితే ఇదేసమయంలో అక్కడ గొర్రెలు మేపేందుకు వెళ్లిన వెంకటరామయ్య కుమారుడు కమతం గంగయ్య (72)ను ఏనుగుల గుంపు చుట్టుముట్టేసినట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా గంగయ్యపై ఏనుగుల గుంపు దాడి చేసి కిందకు తోసి కాళ్లతో తొక్కి చంపేశాయి. ఈసంఘటన జరిగిన వెంటనే ఏనుగులు ఘీంకారాలు చేయడంతో జనం భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అటవీ అధికారులు సంఘటనా స్థలికి చేరుకుని ప్రజలు ఎవరినీ అటువైపు వెళ్లనివ్వడం లేదు. రాత్రి కావడంతో ప్రజలు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు వచ్చి పొలాల వద్దకు వెళ్లవద్దని అటవీ అధికారులు సూచించారు.

మరో పక్క ఏనుగుల దారి మళ్లింపుకు అటవీ సిబ్బంది చర్యలు చేపట్టారు. అయితే ఏనుగులు మరలా ఏ క్షణాన దాడులు చేస్తాయోనని రైతులు, ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# నరసాపురంలో 14న ముఖ్యమంత్రి జగన్ పర్యటన

**నరసాపురం- ప్రభాతవార్త :** నరసాపురంలో ఈ నెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఖరారయ్యింది. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

బియ్యపుతిప్ప హార్బర్ నిర్మాణానికి భూమి పూజ. వశిష్ఠ వారధికి సంకుస్థాపన, ఆక్వా యూనివర్శిటీ శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్‌పి రవిప్రకాష్, ప్రభుత్వ చీఫ్ వప్ ముదునూరి ప్రసాదరాజు గారితో అధికారులు పర్యవేక్షిస్తారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పార్టీ కార్యాలయానికి రావడంతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, జిల్లా పరిషత్ ఛైర్మన్ కవురు శ్రీనివాసరావు, బర్రె శ్రీవెంకట రమణ తదితర్లు పాల్గొన్నారు.

వార్త

జీవితంలోని బరువు బాధ్యతల్ని ఆనందంతో సహించడం నేర్చుకోవాలి.

-రోసేపాల్

# దేవుళ్ల సొమ్ముకే కన్నాలు!

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక, దీపంపెట్టే దిక్కులేక కలాహీనంగా మిగిలిపోతున్నాయి. జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. మరొకపక్క ఆదాయం ఉన్న దేవాలయాల్లో అవినీతి, అవకతవకలు రాజ్యమేలుతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దెవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయ వ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూ దేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం రోజురోజుకు పెరిగిపోతున్నదని, దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉందని గతంలో హైదరాబాద్‌లో జరిగిన హిందూ ధర్మాచార్యుల సభ తీవ్రఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలపై వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని పలువురు మఠాధిపతులు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. దేవాలయ ఆస్తులు కాపాడడానికి ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. మొన్న హైదరాబాద్ నడిబొడ్డులో కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద ఉన్న దాదాపు రూ.15వేలకోట్ల విలువ చేసే భూమి రాష్ట్ర దేవాదాయశాఖ పరిధిలోని ఉదాసీన్ మఠానికి చెందిందేనని గత నెల పధ్నాలుగున దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. ఇక తెలుగురాష్ట్రాల్లో ఎన్నో దేవాలయాలకు చెందిన వేలాది ఎకరాల భూములు నేటికీ ఇతరుల ఆధీనంలోనే ఉన్నాయి. గతంలో ఎన్నోవిదేశీ దాడులు ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీని నివారించలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో కోట్లాది రూపాయల విలువైన ఆస్తులున్నా నిత్యపూజలు అందుకోలేని దేవుళ్లు ఎందరో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్ఫైఆరువేలకు పైగా ఉన్న దేవాలయాల్లో పది శాతం తప్ప ప్రతిరోజూ పూజలు జరిగే ఆలయాలు లేవని చెప్పొచ్చు. ఆస్తులను స్వాహాచేయడమే కాదు వందలాది సంవత్సరాల చరిత్రగల అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం మరొకపక్క తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా నామమాత్రపు చర్యలు తీసుకొని చేతులు దులుపుకోవడంతో అవి నిరాటంకంగా సాగిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను కాపాడాల్సిన దేవాదాయశాఖ పట్టించుకోకపోవడం బాధాకరం. వారికి జీతభత్యాలపై ఉన్న శ్రద్ధ దేవుళ్ల ఆస్తులపై ఉండడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో దేవాలయాల భూములు ఎన్ని? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? తదితర వివరాలు స్పష్టంగా ఇంత వరకు దేవాదాయ శాఖ వద్దలేవనే చెప్పొచ్చు. దేవాలయాల ఆస్తులను ఆక్రమించుకొని అనుభవిస్తున్న వారిని ఎందుకు తొలగించలేకపోతున్నారు? న్యాయపరంగా ఎందుకు దశాబ్దాల తరబడి జాప్యం జరుగుతున్నది? తదితర అంశాలు పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఇదేకాదు భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కూడా కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలున్నాయి. దేవుళ్ల హుండీలకు కూడా కన్నాలు పెడుతున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకే అది స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ. వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. అధికారులతో ఇలా ఈ ప్రమాదం ఉంటుందని, దేవుని ఆస్తులు కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో మనపెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటు చేశారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా లాభాపేక్ష లేకుండా దేవుని సేవలో తరించాలనుకునే ఆశయాలు ఉన్నవారిని భూవిరాళాలు సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించారు. భక్తివిశ్వాసాలతో సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా అనుకరణీయంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటుచేసుకోవడంతో ఆప్రభావం దేవాలయ వ్యవస్థపైపడింది. ధర్మకర్తల మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. వ్యక్తిగత గుణగణాలు, దైవచింతన వంటి ఉత్తమగుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను పార్టీ కార్యకర్తలను, ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభమైనప్పటి నుంచి ఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టింది. పదవులు ఉపయోగించుకొని దేవుళ్ల సొమ్మును స్వాహా చేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా పాలకులు విజ్ఞతతో ఆలోచించాలి. దేవాలయాలకు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. ఆలయ ఆస్తులను పరిరక్షించే ఉద్యమంలో భాగస్వాములు అవుతారన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతలో కొంతవరకైనా దేవుళ్లకు, దేవాలయాలకు, ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడం లేదని ప్రజల్లో అనుమానాలు ఏర్పడితే ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి.

బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటే బలవంతులు కృషిని నమ్ముకుంటారు.



ఎమర్సన్

సహనం కోల్పోవడం అన్నది యుద్ధంలో ఓడిపోవడమే అవుతుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించాలి

కరోనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. పుండు మీద కారం చల్లినట్లు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఎరువులు, ఇంధన ధరలు పెరిగాయి. వాతావరణ మార్పులు, అధిక జనాభా, భూసారం తగ్గిపోవడం, సాగుభూమి తగ్గడం, నదులు ఎండిపోవడం తదితర కారణాలవల్ల ప్రపంచం ఆహార సంక్షోభ కోరల్లో చిక్కుకున్నది. వ్యవసాయాన్ని ప్రోత్సహించి అధిక దిగుబడులు సాధించడమే దీనికి పరిష్కారం. ప్రపంచంలో అమెరికాతర్వాత ఇండియాలోనే అధికంగాసాగు భూమి ఉన్నది. అయితే వ్యవసాయరంగాన్నివసతుల కొరత వెంటాడుతూనే ఉన్నది. ఆహార సంక్షోభ ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో వ్యవసాయాన్ని ప్రభుత్వం లాభసాటిగా మార్చాలి. రాయితీ ధరలకువిత్తనాలు, ఎరువులు, విద్యుత్, వ్యవసాయ పనిముట్లు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. విత్తనాలు, ఎరువుల్లో నకిలీల బెడదను తొలగించాలి. పంట మార్పిడి విధానాన్ని ప్రోత్సహించాలి. యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకునేలా ప్రోత్సహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అమ్మఒడితో ఏమి సాధించారు?

పిల్లలందరూ బడికివస్తారు. నిరక్షరాస్యత రూపుమాపవచ్చునన్న ఆశయంతో అమ్మఒడి పథకం తీసుకువచ్చి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి పథకం వర్తిస్తుందని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక అది ఒకరికే పరిమితం చేశారు. రకరాల ఆంక్షలు పెట్టి చాలా మందిని అనర్హులుగా చేశారు. మరోవైపు తగినంత మంది ఉపాధ్యాయులను నియమించకుండా ఏవేవో సాకులతో చాలా బడులను మూసివేశారు. ఆంగ్లంలో బోధన నిర్బంధంచేయడం మరో తప్పిదం. ఫలితంగా లక్షలాది మంది విద్యార్థులు బడికి రావడం మానేశారు. ఇక అమ్మఒడి పథకంతో ప్రభుత్వం సాధించిందేమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రోడ్డు ప్రమాదాలకు సెల్‌ఫోన్ కారణం

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలునడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం అలాగే రోడ్లమీద నడిచే పాదచారులు కూడా సెల్‌ఫోన్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురవుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అలంకారప్రాయంగా బస్టాండ్లు

రాష్ట్రంలో పలు ఆర్టీసీబస్టాండ్లు బస్సులు రాక అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. లక్షలాది రూపాయల వ్యయం చేసిబస్టాండ్ల నిర్మాణంచేపట్టినా అక్కడికి బస్సులు నడవకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తగినన్ని ప్లాట్‌ఫారాలు, కూర్చునేందుకు కుర్చీలు, మరుగుదొడ్లు ఉన్నప్పటికీ బస్సులులోపలికి రావడంలేదు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు బస్సుల కొరకురోడ్లపైనేనిరీక్షిస్తూఅవస్థలుపడాల్సి వస్తుంది. మధ్యాహ్నం, రాత్రివేళల్లో లగేజీలతో బస్సుల కొరకు గంటల సమయం వేచి ఉంటూ ఇబ్బందిపడుతున్నారు. అన్ని వసతులు ఉన్నప్పటికీ బస్సులు మాత్రం బస్టాండ్లలోకి ఎందుకు నడపడం లేదో ఎవరికీ అర్థంకావడం కాదు. ఆర్టీసీ అధికారులు అన్ని బస్టాండ్లలోకి బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలి.

- చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విష సంస్కృతిని అంతం చేయాలి

మాదకద్రవ్యాల సమస్య నేడు దేశవ్యాప్తంగా విస్తరించి ఉంది. ఈ సమస్య రోజురోజుకూ తీవ్రతరమై యువతరాన్ని నిర్వీర్యం చేస్తోంది. విద్యార్థులుసైతం ఈ మాదకద్రవ్యాల ఊబిలో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ మహమ్మారిని అరికట్టలేకపోతే కరోనాలా విజృంభించి మానవజాతి పతనానికి దారితీస్తుంది. మత్తుపదార్థాలను వ్యాపారులు సొమ్ము చేసుకుంటుంటే దీన్ని వాడుతున్నవారు మాత్రంజీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ముందు స్వర్గంలాంటి తియ్యటి అనుభవాన్ని కలగచేసిచివరికి నరకకూపీలోకి దిగబడిపోవడం జరుగుతుంది. మనిషిని నిస్సత్తువ ఆవహిస్తుంది. అర్థంకాని ఆందోళన, భయంచోటుచేసుకుంటాయి. అస్థిరమైన ఆలోచనలు, పిచ్చిపిచ్చి ఊహలు, ఉన్మాదం ప్రకోపించినవికృత చేష్టలు సర్వసాధారణమై చివరికి మరణానికి చేరువ చేస్తుంది. ఇప్పటికైనాప్రభుత్వాలు స్పందించి మాదకద్రవ్యాల సమస్య గురించి విద్యార్థులు, ప్రజలలో అవగాహన కలిగించాలి.

-కాయలనాగేంద్ర, హైదరాబాద్

### పార్టీలు మారడం సమంజసంకాదు

ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హయాంనుంచి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉండి కుడి భుజాలుగా వ్యవహరించి పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడి సేవ చేసిన గులాంనబీ ఆజాద్, కెప్టెన్ అమరీందర్‌సింగ్, కపిల్ సిబాల్ వంటి వారు పార్టీమారటం, సొంత పార్టీ పెట్టుకోవడం సమంజసంగా లేదు. ఈ వయసులో వారు సాధించేది ఏదీ ఉండదు.

-బి.పెంటయ్య, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మెదళ్లను ఇగ్నైట్ చేసే 5-జి

ప్రపంచం గర్వించదగ్గ ఈ టెక్నాలజీ ప్రదర్శనకు విద్యార్థులు, ఔత్సాహికులు, స్టార్టప్ గ్రూపులు తిలకించి స్ఫూర్తిపొంది తమదైన ముద్రతో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని ఆక్షాంకించారు. చరిత్రలో అత్యంత కీలకమైన ఈ ఘట్టం ఆరంభంతో ఆకాశమేహద్దుగా సరిహద్దుల్ని చెరిపేస్తూ సాహసం చేసే స్వాప్నికులకు 5-జిసరికొత్త టూల్‌గా ఉబికి వచ్చింది. ఇదికేవలం వినోదవాహిక, ఆనందాన్ని ఆస్వాదించేందుకు ఉపకరించేది కాదని, అందరి మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త సర్వీసుగా స్వీకరించాలి. అ విద్య, అజ్ఞానం, అనారోగ్యాన్ని తరిమేసేందుకు ఉపయోగపడే వజ్రాయుధంగా భావించాలి. అప్పుడేదాని ప్రయోజనం నెరవేరుతుంది. మానవాళి మరింతముందుకు కదులుతుంది.



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దేశంలో సరికొత్త విప్లవాత్మక సన్నివేశం ఆవిష్కృతమైంది. 5-జి మొబైల్ సర్వీసుల శకం ఆరంభమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల దేశ రాజధానిలో 6వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్-22 సమ్మేళనంలో భాగంగా చారిత్రాత్మకమైన ఈ స్వదేశీ పరిజ్ఞాన 5-జి సర్వీసులను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత హైదరాబాద్‌తోసహా 13 ప్రధాన నగరాల్లో వెంటనే సర్వీసులు ప్రారంభం కాగా, వచ్చే ఏడాది చివరి నాటికి విడుతల వారీగా దేశం నలుమూలలకు సేవలు విస్తరించనున్నాయి. అనంత అవకాశాలు, అద్భుత మార్గాలు, అత్యాధునిక పద్ధతులకు మాధ్యమంగా నిలచిన 5-జి మన మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త ఆయుధం. మరో డిజిటల్ విప్లవం అంటే అతిశయోక్తి అవదు. 4వ పారిశ్రామిక విప్లవం ఇప్పుడు ఓ కీలక దశకు చేరింది. అనేకానేక ఎమర్జింగ్ టెక్నాలజీలకు ఇది ఊతం కానున్నది. కృత్రిమ మేధ, రోబోటిక్స్, మెషన్ లెర్నింగ్, బ్లాక్‌చైన్, డ్రోన్లు, ఐఓటి లాంటి సమస్త ఆధునిక ఆవిష్కరణల గతిని మార్చబోతోంది. ఇక సామాన్యుడి సాధికారత సురక్షితం కానున్నది. విద్య, వైద్యం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, రవాణా, లాజిస్టిక్ ఒకటేమిటి గ్రామీణ, పట్టణ, నగరమన్న తేడా లేకుండా దేశ ప్రజలందరి జీవితాలు ఉజ్వలంగా వెలుగొందడానికి ఉపకరించే జ్ఞాన దివిటీ ఇది. ఈ దివిటీ జ్వాజ్వల్యమానంగా వెలిగేందుకు స్టార్టప్‌లు, అనేక స్వదేశీ సంస్థలు అహోరాత్రులు శ్రమించాయి. విదేశాలపై ఆధారపడకుండా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌కు రూపకల్పన చేసి, ఆవిష్కరించిన ఘనత మన వారిదే. దీనితో భారత సత్తువ-సత్తా ఏమిటో మరోసారి ప్రపంచానికి తెలిసింది. భారత ఆర్థిక శక్తి ద్విగుణీకృతం కావడానికి దోహదపడనున్న 5-జి అందరిలో ఆశలు రేపుతోంది. స్వావలంబన దిశగా దేశం అడుగులు వేసేందుకు మార్గం మరింత సుగమం అయింది. ఆత్మనిర్భర్ భారత్ నినాదమిప్పుడు తారక మంత్రంలా పనిచేస్తోంది. ఉత్ప్రేరకంగా నిలుస్తోంది. 5-జి ఆవిష్కరణ సందర్భంగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, సునీల్ మిత్తల్, కెఎం బిర్లా తదితరులు ఈ నినాద ప్రాశస్త్యాన్ని ప్రశంసించారు. శ్లాఘించారు. తదనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ వాతావరణమిప్పుడు దేశం నలుమూలలకు విస్తరిస్తోంది. 5-జి ప్రభావం భూమిపైనే కాక అంతరిక్షంలోనూ ప్రభావం చూపనున్నది. ఇస్రో కార్యక్రమాలకు, ఉపగ్రహాల ప్రయోగానికి, వాటి నియంత్రణకు, నిరంతర పర్యవేక్షణకు ఈ రంగంలో సరికొత్త




ఆవిష్కరణలకు సైతం 'ఇంధనం'లా ఇది ఉపకరించనున్నది. జీవనాడిగా పనిచేయనున్నది. అందుకే ఈ శతాబ్దం మనదేనని నిపుణులు విజ్ఞులు నినదిస్తున్నారు. 2-జి, 3-జి, 4-జి టెక్నాలజీ ప్రారంభ రోజుల్లోభారత్ కొంత వెనుకబడినా 5-జిలోమాత్రం ముందున్నామని సగర్వంగా చెబుతున్నారు. డిజిటల్ ఇండియా అన్న పథకం కేవలం ప్రభుత్వ పథకంగా కాక అందరి పథకంగా భావించి పని చేస్తుండటంతో ఈ విజయపరంపర కొనసాగుతోంది. మొబైల్ ఫోన్ల తయారీలో దేశం ఇప్పుడు ప్రపంచంలో రెండవ స్థానానికి చేరుకుంది. దశాబ్దం క్రితం దేశంలో కేవలం రెండు మొబైల్ తయారీ సంస్థలుండగా, వర్తమానంలో ఆ సంఖ్య రెండు వందలకుపైగా ఉంది. గణనీయంగా ఎగుమతులు సైతం జరుగుతున్నాయి. ఈ పరిశ్రమకు సంబంధించిన 'ఎకోసిస్టమ్' బలపడింది. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌లోనూ కొత్త తరాలు స్టార్టప్స్ అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయి. ఈ 'దృశ్యం' ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. దీని ఆనవాలు మొబైల్‌కాంగ్రెస్ -22 సందర్భంగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ప్రదర్శనంలో దర్శనమిచ్చింది. ప్రధాని మోడీ ఈ ప్రదర్శనను ప్రారంభించి ఆయా సాంకేతిక అద్భుతాలను, విశేషాలను తిలకించారు. ఈ ప్రదర్శన ట్యాగ్‌లైన్ 'న్యూ డిజిటల్ యూనివర్స్' అనిపెట్టారు. అంటే కొత్త ప్రపంచం విశ్వం అందుబాటులోకి వచ్చిందన్నమాట. సమాజంలో గుణాత్మక మార్పు తీసుకొచ్చే నిశ్శబ్దవిప్లవమని చెప్పకనే చెప్పినట్టుగా సాంకేతికత అక్కడ పరచుకుంది. 5-జి సర్వీసు ప్రొవైడర్లలో ఒకటైన జియోస్టాల్‌లో పాఠశాల విద్యను5-జి ఎలా విప్లవీకరించనున్నదో ప్రధాని చూశారు. అలాగే జియోగ్లాస్ ద్వారా 5-జి అనుభూతిని ఆస్వాదించారు. ప్రముఖ ఆలోచనాపరులు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు అధికారులు ఒక చోట చేరి 5-జి వల్ల ఒనగూరే ప్రయోజనాలు విశాల ప్రజానీకానికి వివరించాలన్న అభిప్రాయాన్ని ప్రధానివ్యక్తం చేశారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేళ సువర్ణక్షరాలతో లిఖించదగ్గ ఈ సందర్భంలో దేశంలో 85 కోట్ల ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నాయని తెలుస్తోంది. అలాగేప్రతి పల్లెకు ఫైబర్ ఆప్టిక్ కేబుల్ వేసి ప్రపంచంతో అనుసంధానం చేస్తున్నారు. బ్రాడ్‌బ్యాండ్ విస్తృతి పెరగడంతో కొత్త తరాల అంతరంగం సైతం విస్తృతమవుతోంది. లోకల్ టు గ్లోబల్ అన్ననినాదం వాస్తవ రూపం దాలుస్తోంది. ప్రతివ్యక్తికి డిజిటల్ సర్వీసులు అందేలా చూడడమే లక్ష్యంగా కృషి జరుగుతోంది. ఈ బృహత్ ప్రణాళికకు 5-జి సాంకేతికత వెన్నుదన్నుగా నిలుస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఈ టెక్నాలజీ ప్రదర్శనకు విద్యార్థులు, ఔత్సాహికులు, స్టార్టప్ గ్రూపులు తిల కించి స్ఫూర్తిపొంది తమదైన ముద్రతో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని ఆక్షాంకించారు. చరిత్రలో అత్యంత కీలకమైన ఈ ఘట్టం ఆరంభంతో ఆకాశమేహద్దుగా సరిహద్దుల్ని చెరిపేస్తూ సాహసం చేసే స్వాప్నికులకు 5-జిసరికొత్త టూల్‌గా ఉబికి వచ్చింది. ఇదికేవలం వినోదవాహిక, ఆనందాన్ని ఆస్వాదించేందుకు ఉపకరించేది కాదని, అందరి మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త సర్వీసుగా స్వీకరించాలి. అవిద్య, అజ్ఞానం, అనారోగ్యాన్ని తరిమేసేందుకు ఉపయోగపడే వజ్రాయుధంగా భావించాలి. అప్పుడేదాని ప్రయోజనం నెరవేరుతుంది. మానవాళి మరింతముందుకు కదులుతుంది. ●

# ప్రమాణాలు క్షీణిస్తున్న ఉపాధ్యాయ విద్య

అంకం నరేష్

రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్య పతనం అంచుకు చేరింది. అధ్యాపకులు లేక ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు కునారిల్లుతున్నాయి. మౌలిక వసతులు, వనరుల కొరతతో కనీస వసతులు కొరవడి భూత గృహాలను తలపిస్తున్నాయి. లక్ష్యాలు ఆదర్శాలు కాగితాలకే పరిమితమై క్షేత్రస్థాయి పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నాయి. రేపటి ఉపాధ్యాయులను తయారు చేయుట, పరిశోధనలకు మద్దతు, ప్రాథమిక విద్యవ్యాప్తి, వయోజన విద్య, జాతీయ సాక్షరత్ మిషన్, మొదలైన కార్యక్రమాల అమలు సరిగా జరగకపోవడం వల్ల జిల్లా విద్యాశిక్షణ సంస్థల ప్రమాణాలు అంతకంతకు పతనమవుతున్నాయి. తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టి సంస్కరణలకు శ్రీకారం చుట్టకపోతే కోల్పోయేది ఉపాధ్యాయ విద్యమాత్రమే కాదు. మన రాష్ట్ర భవిష్యత్తు కూడా. పతనం అంచులో ఉన్న ఉపాధ్యాయ విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలంటున్నది. పాఠశాల విద్యలో విద్యాప్రమాణాలు మెరుగుదలకు వివిధ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం జాతీయ విద్యాశిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో 1989 లో జిల్లాస్థాయిలో జిల్లా విద్యాశిక్షణ సంస్థలను ప్రారంభించినది. దేశంలో ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున డైట్ కళాశాలలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల పరిధిలో 10 డైట్ కళాశాలలు ఉన్నాయి. ఛాత్రో ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ, మూల్యాంకనం, పరిశోధన, ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు మొదలైన విధులతో ఏర్పడిన డైట్ కళాశాలల్లో ప్రస్తుతం అధ్యాపకులు లేక ఉపాధ్యాయ విద్యశిక్షణ శిథిలమవుతున్నది. రాష్ట్రంలో నల్గొండ, ఖమ్మంజిల్లా డైట్‌లలో తెలుగు ఆంగ్ల మాధ్యమాలు ఉండగా మిగిలిన డైట్‌లలో వీటితోపాటు ఉర్దూ మాధ్యమం కూడా ఉంది. రాష్ట్రంలో నల్గొండ, ఖమ్మం డైట్‌లలో ఒక ప్రిన్సిపాల్‌తోపాటు 23మంది చొప్పున అధ్యాపకులు ఉండాలి.



నేడు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

మిగిలిన 8 విద్యాశిక్షణ సంస్థల్లో ఒక ప్రిన్సిపాల్, 28 మంది అధ్యాపకులు ఉండాలి. రాష్ట్రంలో 10డైట్ కళాశాలలో మొత్తం 280అధ్యాపక పోస్టులు ఉండగా ప్రస్తుతం 17మంది అధ్యాపకులు మాత్రమే పనిచేస్తున్నారు. ఆయా కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీలు రిటైర్డ్అధ్యాపకులతో పాఠాలు బోధిస్తున్నప్పటికీ సరైన శిక్షణ అందక ఉపాధ్యాయ విద్యపడకేస్తున్నది. అలాగే ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న పదిడైట్ కళాశాలలో ఉపాధ్యాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారు. సరిపడినంత సంఖ్యలో మూత్రశాలలు మరుగుదొడ్లు లేవు. కొన్నిచోట్ల ఉన్న వసతి గృహాలను బోధనేతర సిబ్బంది లేక మూసివేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు మోక్షం లభించకపోవడంతో డైట్‌కళాశాలల్లో ఈ పరిస్థితి దాపురించింది. ప్రస్తుతం ఈ సమస్య హైకోర్టు పరిధిలో పెండింగ్‌లోఉంది. దీన్ని సాధ్యమైనంత త్వరగా రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలి. అలాగే ప్రైవేట్ ఉపాధ్యాయ శిక్షణ సంస్థల్లో బోధన సిబ్బంది తక్కువగా ఉంటే వాటి గుర్తింపురద్దుచేసే యస్‌సిఇఆర్‌టి డైట్ కళాశాలల దుస్థితిని మాత్రం పట్టించుకోవడం లేదు. ఎన్‌సిటిఇ నిబంధనల ప్రకారం బోధన సిబ్బందిని నియమించాలి. అర్హులైన అభ్యర్థులు దొరకనట్లయితే పదవి విరమణ చేసినవారి సేవలను ఉపయోగించుకోవాలి. కానీ చాలాచోట్ల అలా జరగడం లేదు. డైట్లలో అధ్యాపకులు లేక జిల్లాస్థాయిలో శిక్షణ పరిశోధన మందగించినది. గత పదిఏళ్లలో డైట్ కళాశాలలు ఎస్సీఆర్టీకి సమర్పించిన పరిశోధక అంశాలు చాలాతక్కువ. పరిశోధనలు పక్కనపెడితే గత 10ఏళ్లలో డైట్లలో అధ్యాపకులు లేక చదవిన ఛాత్రోపాధ్యాయులు ఏలా శిక్షణ పూర్తి చేశారన్న ప్రశ్నలకు సరైన సమాధానం లభించదు. ప్రాథమిక విద్య ప్రాధాన్యత ఎనలేనిది. జాతి పురోగతికి అది ఆయువుపట్టు. ఇంతటి కీలకరంగంలో ఉపాధ్యాయులనుతయారు చేసే జిల్లా విద్యాశిక్షణలలో నాణ్యత ప్రమాణాలు మెరుగుపడాలంటే పూర్తిస్థాయిలో బోధనా సిబ్బంది నియామకం అవసరం. తగిన మౌలిక వసతులు వనరులను సమకూర్చాలి. ఆ దిశగా అడుగులు వేయడం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ కర్తవ్యం. అప్పుడే ప్రాథమిక స్థాయిలో విద్యాప్రమాణాలు మెరుగుపడతాయి. ●

# రూపాయి విలువ పతనం ఆగదా!



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం స్వతంత్ర వజ్రోత్సవాలు జరుపుకుంటున్నవేళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించినందుకు సంతోషించాలో లేక ఎన్నడూ లేనంతగా రూపాయి విలువ పడిపోవడం ద్రవ్యోల్బణం అదుపులోకి రాకపోవడం, నిరుద్యోగం గరిష్టస్థాయికి పెరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయాలే. గత కొంతకాలంగా భారతదేశంలో డాలర్‌తో రూపాయి విలువ పడిపోవడంతో దేశీయంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీయడమే కాదు అంతర్జాతీయ వ్యాపారంపై ఎగుమతులు, దిగుమతులపై కూడా ప్రతికూల ప్రభావం చూపెడుతుంది. 1947లో డాలర్‌తో రూపాయి మారకం విలువ మూడు రూపాయలుగా ఉంటే ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం విలువ 81.9 రూపాయలుగా ఉన్నదంటే ఈ 75 సంవత్సరాల కాలంలో రూపాయి విలువ ఏస్థాయిలో పడిపోయిందో అర్థమవుతుంది. దేశీయంగాను అంతర్జాతీయంగానూ ప్రతికూల పరిస్థితులు ఏర్పడినప్పుడు దిగుమతులపై ఆధారపడిన మనలాంటి దేశాలలో వ్యాపారచక్రాల ప్రభావంతో రూపాయివిలువ పడిపోవడం సహజమే. కొన్నిసార్లు విదేశీ వ్యాపార చెల్లింపుల శేష లోటుని అధిగమించడానికి ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వమే స్వచ్ఛందంగా రూపాయి విలువను తగ్గిస్తుంది. (మూల్యన్యూనీకరణ) కానీ ఆర్థికవ్యవస్థలో వచ్చే ఒడిదుడుకుల వలన రూపాయి విలువ పడిపోవడం మూల్యహీనకరణ అంటారు. ప్రస్తుతం భారత దేశంలో కూడా వివిధ జాతీయ అంతర్జాతీయ కారణాలవలన మూల్యాహీనీకరణ జరుగుతుంది. ప్రొఫెసర్ ఇర్వింగ్ ఫిషర్ కేంబ్రిడ్జ్ ద్రవ్యరాశి సిద్ధాంతాలు చెప్పినట్లు ద్రవ్యసప్లయ్ ద్రవ్య డిమాండ్లు ఆధారంగానే ద్రవ్యం విలువ నిర్ణయించబడుతుంది. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ద్రవ్యసప్లయ్ ద్రవ్య డిమాండ్లలో హెచ్చుతగ్గులురావడంవలనే ఆయా దేశాల రూపాయి విలువలు పెద్దఎత్తున పడిపోతున్నాయి. రూపాయి విలువ తగ్గటం వలన దేశంలో అనేక ఆర్థిక సమస్యలు ఉత్పన్నమ వుతున్నాయి. ఒక దేశ ఆర్థికవ్యవస్థబలం ఆ దేశం రూపాయి విలువపైనే ఆధారపడి ఉంటుంది. రూపాయి విలువపతనం అవటంవలన దేశీయంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ఫలితంగా ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోవడం వలన పెట్టుబడులు ఉద్యోగాలు కూడా తగ్గి ఆర్థికవ్యవస్థ మందగమనంలోకి జారుకునే అవకాశం ఉంటుంది. అలాగేఅంతర్జాతీయంగా దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువుల ధరలకు కూడా రెక్కలు వస్తాయి. 85 శాతం దిగుమతులపై ఆధారపడే భారతదేశంలాంటి దేశంలో రూపాయి విలువపతనం ఆర్థిక వ్యవస్థపై తీవ్రప్రభావాన్ని చూపెడుతుంది. దిగుమతి అయ్యే గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విదేశీ రుణాలు వాటిపై చెల్లించే వడ్డీ రేట్లు భారంగా పరిణమిస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే రూపాయి పతనం ఆర్థిక వ్యవస్థని పూర్తిస్థాయిలో దెబ్బతీస్తుంది. రూపాయి విలువ పడిపోవడం కొన్నివర్గాలకు మాత్రం ఊరట కలిగిస్తుంది. కానీ దాని వలన ఆర్థిక వ్యవస్థకు ఏవిధమైన మేలు జరగదు. రూపాయి విలువ పడిపోవడం వలన ఎగుమతులు మార్కెట్లో అంతర్జాతీయ మార్కెట్లో మన ఎగుమతులు చౌకగా లభ్యమవుతాయి. కాబట్టి ఎగుమతి దారులకు కొంత అనుకూలం కానీ భారతదేశ ఎగుమతులలో ఎక్కువ భాగం ప్రాథమికరంగానికి



మైక్రో చిన్నతరహా పరిశ్రమలకు చెందిన వస్తువులే కాబట్టి రూపాయి విలువపతనం వలన భారత దేశానికి పెద్దగా ఉపయోగం ఉండదు. డాలర్ రూపంలో ఆదాయం ఆర్జించి భారతదేశంలోని కుటుంబ సభ్యులకు పంపేవారికి కూడా ఉపయోగంగా ఉంటుంది. రూపాయి విలువ పతనం మేలుకంటే నష్టమే ఎక్కువగా చేస్తుందనేది వాస్తవం. అందుకే భారతదేశంలో రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోవడంతో ఆందోళన వ్యక్తంఅవుతుంది. భారతదేశం తోపాటు అనేక దేశాల్లో రూపాయి విలువ పతనం కావడానికి ప్రధానకారణం కరోనాతోపాటురష్యా-ఉక్రెయిన్ పై దాడిచేయడం భారతదేశం గ్యాస్ క్రూడ్‌ఆయిల్ నూనెలులాంటి వస్తువులు రష్యా ఉక్రెయిన్‌ల నుండి దిగుమతి చేసుకోవడం, రష్యా పై అంతర్జాతీయ ఆంక్షలునేపథ్యంలో భారత్‌లోరూపాయి విలువపతనం అవుతుంది. అమెరికాలోకూడా ఎన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం పెరగడం దాని నియంత్రణ చర్యలలో భాగంగా అమెరికా ఫెడరల్‌బ్యాంకు వడ్డీరేట్లు పెంచడం వలన పెట్టుబడిదారులు మదుపుదారులు తమ పెట్టుబడులను డాలర్‌వైపు మళ్లించడం వలన డాలర్ డిమాండ్ పెరిగిరూపాయి విలువ పడిపోతుంది. డాలర్ డిమాండ్‌కి రూపాయి విలువకు మధ్య విలోమ సంబంధం ఉంటుందనే విషయాన్ని గమనించాలి. 2021-22 సంవత్సరంలో భారత ఎగుమతుల విలువ 418 బిలియన్ డాలర్లుగా ఉంటే దిగుమతులు విలువ 620 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత్ 632 బిలియన్ డాలర్ల విదేశీమారక నిల్వలను ఆర్జించినా రూపాయి విలువ పతనం అవ్వటం వలన ఫారెక్స్ నిలువలలో భారతదేశం ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటుంది. రూపాయి విలువ పడిపోవడంవలన విదేశీమారక నిల్వలు కూడా హరించుకుపోతున్నాయి. రూపాయి విలువ డాలర్ విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారత్ అమెరికాలు సంప్రదాయ పద్ధతిఅయిన వడ్డీరేట్ల పెంపుపైనే ఆధారపడుతున్నాయి. రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారత ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరంలోనే నాలుగు పర్యాయాలు బ్యాంకు రేట్ రెపోరేట్‌ని పెంచింది. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారతీయ రిజర్వు బ్యాంకు రెపోరేట్‌ని 5.4 శాతంనుండి 5.9 శాతానికి పెంచింది. రెపోరేట్‌ని పెంచడం ద్వారా రూపాయి విలువ పతనాన్ని తాత్కాలికంగా అడ్డుకోగలుగుతాం. కానీ ఈచర్య సమస్యకి శాశ్వతమైన పరిష్కారం చూపించలేదు. సరళీకరణ విధానాలు ప్రారంభమైన తర్వాత ఆర్థిక వ్యవస్థలు సేవల ఆధారిత వ్యవస్థలుగా మారి సేవల రంగం నుండి వచ్చే ఆదాయాలపైనే ఆధారపడి ఉండటం వలన ఆర్థికవ్యవస్థలు సంక్షోభాలను దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. రూపాయి విలువ పతనం అవ్వటంవలన భారత స్టాక్ మార్కెట్‌లలో ఒక్కరోజులో ఐదులక్షల రూపాయల ఆవిరి అయిపోయినాయి. అందుకే ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి సప్లయ్ వైపు ఆర్థికవ్యవస్థని బలోపేతం చేయాలి. తయారీ ఉత్పత్తిరంగాలను బలోపేతం చేస్తే ప్రస్తుతం ఆర్థికవ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్యలకి కొంతైనా పరిష్కారం దొరుకుతుంది. కరోనా సంక్షోభ కాలంలో భారత ఆర్థికవ్యవస్థ మరింత దిగజారకుండా ఉత్పత్తి ప్రధానమైన వ్యవసాయ రంగమే కాపాడిందనేది వాస్తవం. కాబట్టి కమోడిటీ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలనుబలోపేతం చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బలమైన పునాదులు వేయగలుగుతాం. ప్రపంచ వ్యాప్తంగా దేశాల ఆర్థికవ్యవస్థలు, ఆర్థిక మాంద్యంవైపు పయని స్తుంటే ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధిరేటు సాధిస్తున్న దేశంగా ఇతర దేశాల రూపాయి విలువతో పోల్చినప్పుడు భారత్ రూపాయివిలువ పతనం తక్కువగా ఉండటం ఆహ్వానించదగిన పరిణామాలే. కరోనా వలన భారత ఆర్థిక వ్యవస్థకు రూ.52లక్షల కోట్ల ఉత్పత్తి నష్టం జరిగిందని భారతీయ రిజర్వుబ్యాంకు అంచనా వేసింది. ఈ నష్టాన్ని అధిగమించాలంటే దరిదాపు 12 సంవత్సరాలు పడుతుందని ఆర్‌బిఐ భావిస్తుంది. భారత ప్రభుత్వ లక్ష్యమైన ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగాలంటే రూపాయి పతనాన్ని అడ్డుకొని తీరాల్సిందే. ●

# గుంటూరు వార్త



## కడలి కల్లోలంలో ఆరు నిండు ప్రాణాలు బలి



ఉన్నత భవిష్యతను చూడాల్సిన విద్యార్థులు వారు,తల్లిదండ్రుల అశయాలు అన్ని అడియాసల య్యాయి.వారంతా స్నేహితులే తీరంలో సరదాగా గడుపుదామని కలిసి వచ్చిన మిత్రులు అందరూ కలిసి ఒకే సారి మృత్యువాత పడ్డారు. - 6లో

## ప్రజాసమస్యలు పరిష్కారమంటే ఆయనకు మక్కువ

**గుంటూరు రూరల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ప్రజాసమస్యలు పరిష్కారమంటే అప్పిరెడ్డికి ఎంతో మక్కువని మంత్రి మేరుగు నాగార్జున కొనియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో



మంగళవారం అప్పిరెడ్డి జన్మదిన వారోత్స వాలను జిల్లా గ్రంథాలయంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తూ అంచెలంచెలుగాఎదిగిన వ్యక్తి అప్పిరెడ్డి అని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థ సిబ్బంది సహకారంతో ఈ వేడుకలను జరపడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిడిసిసి బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, వైకాపా నాయకులు నూనె ఉమామహేశ్వరరెడ్డి, గినిక ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహిషాసుర మర్ధినిదేవి అలంకారంలోశ్రీ భ్రమరాంబ అమ్మవారు



**పెదకాకాని,అక్టోబర్. 4. ప్రభతావార్త:** శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానములో శ్రీదేవి నవరాత్రుల మహోత్స వంలు 9వ రోజు ఘనంగా నిర్వహించారు. మంగళవారంశ్రీభ్రమరాంబ అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధినిదేవిస్టేజి అలంకారముగాశ్రీకాళికాదేవిరూపములలో భక్తులు దర్శించుకున్నట్లు అలయం సహాయకమీషనర్ యస్.శ్రీనివాస రెడ్డి తెలిపారు. అమ్మవారికిఅత్యంతప్రీతికరమైన చండీ మరియురుద్ర హోమములను దంపతులు, భక్తులు ఉభయదాతలు హోమము జరిపించుకున్నరు. ఉభయదాతలు పూజాధికార్యక్రమములోపాల్గొన్నారు, అన్నప్రసాద భవనము నందు భక్తులకు ఉచితగాఅన్నప్రసాదమును ఎర్పాట్లు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు భాగముగా 6గంటలకు ఆర్గనైజర్ శ్రీమతి గోనుగుంట శైలజ శ్రీనృత్యకళానిలయం, విజయవాడవారిచే కూచిపూడినృత్యం, ఆర్గనైజర్. దీపాల సుబ్రహ్మణం, నందిఅవార్డుగ్రహీత తెనాలివారిచే శ్రీలక్ష్మీతిరపతమ్మకథ పూర్త నాటకం కార్యక్రమములు భక్తులను రంజింపజేశాయి.

## శాంకరీమాతకు జేజేలు

**లాలుపురం(గుంటూరు రూరల్), అక్టోబరు 4, ప్రభాతవార్త:** గుంటూరు మండలం లాలుపురం గ్రామంలో దసరా శరన్నవరాత్రులు వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక అలంకారంతో పాటుగా విశేష పూజలు జరిపారు. పూజా కార్యక్రమంలో పుల్లంశెట్టి సురేష్‌బాబు, శృంగారపు వెంకటేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని కొనసాగించారు.





అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయం ప్రాంగణం భక్తులతోకిక్కిరిసింది. బుధవారం చివర రోజు తోట శివశంకరరావు దంపతులు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం అమ్మవారిని గ్రామ వీధుల్లో ఊరేగించనున్నారు. అలాగే శివాలయం, తూర్పుబజారు, చెరువు కట్టపై వేంచేసిన శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వామి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## నూరుశాతం లక్ష్యం సాధించిన రవాణా శాఖ

### -ఉప రవాణా కమీషనర్ కరీం



**గుంటూరు రూరల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**

గుంటూరు జిల్లా రవాణా శాఖ కార్యాలయం సెప్టెంబరు మాసంలో నిర్ధేశించిన అపరాధ రుసం లక్ష్యాని న్న నూరు శాతం సాధించినట్లు గుంటూరు జిల్లా ఉప రవాణా శాఖ కమీషనర్ షేక్ కరీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం రూ.90.40 లక్షల మేర లక్ష్యాన్ని నిర్ధేశించగా రూ.కోటికి పైగా సాధించామన్నారు. అంటే 133.60 శాతం వృద్ధి సాధించామని స్పష్టం చేశారు. మొత్తం 2034 కేసులు నమోదు చేశామన్నారు. టాక్స్ ద్వారా రూ.43.72 లక్షలు, అపరాధ రుసుం ద్వారా రూ.57.87 లక్షలు సాధించినట్లు వివరించారు. సిబ్బంది అంకిత భావంతో ఐక్యంగా విధులు నిర్వహించడం వల్లనే ఇది సాధ్యమైనదని ఆయనసూచించారు.

## నాజ్ సెంటర్ సర్కిల్లోనే బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** అనుమతి లేకుండా మరుగుదొడ్ల పక్కన ఏర్పాటుచేసిన గాన గంధర్వుని విగ్రహానికి సమగ్ర అనుమతులతో నాజ్‌సెంటర్‌లో సముచిత స్థానం ఏర్పాటుకు నగరపాలక సంస్థ కల్పించిందని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు. కమీషనర్ చాంబర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గత రెండు రోజులుగా గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ఏర్పాటు పై వస్తున్న ఆరోపణలపై కమీషనర్ విగ్రహ కమిటీ కళాదర్బార్ ప్రతినిధులతో కలసి విలేకరుల



కళాదర్బార్ కార్యవర్గ సభ్యులతో కలసి విలేకరులతో మాట్లాడుతున్న నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి

సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాటా ్లడుతూ గతంలోఆయన విగ్రహానికి జూన్ 5,2021న అమరావతి కళాదర్బార్ సంస్థకు ఇచ్చిన అనుమతి మేరకు నాజ్ సెంటర్‌లోనే ఏర్పాటు చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే లక్ష్మీ మ్రపురంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించామన్నారు. తొలగించిన విగ్రహాన్ని లాడ్జిసెంటర్‌లోని హెచ్‌ఎల్‌ఆర్ లో ఉంచామన్నారు. కళాదర్బార్ ప్రతినిధులు కూడా కొన్ని అపోహల వలన లక్ష్మీపురంలో బాలు విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారన్నారు. నగరంలో ఎక్కడైనా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉండే కమిటికి దరఖాస్తు చేసుకోవాలని, కమిటీలో మున్సిపల్, ఆర్ అండ్ బి, ట్రాఫిక్, రెవెన్యూ అధికారులు పరిశీలించి తగు అనుమతులు ఇస్తారన్నారు. అలా కాకుండా అనుమతి లేకుండా మహానీయుల విగ్రహాలు పెట్టి వారిని అగౌరవ పరచవద్దని కోరారు. అమరావతి కళాదర్బార్ సెక్రటరీ బాలస్వామి, జాయింట్ సెక్రటరీ చంద్రబాబు, ఉపాధ్యక్షులు మురళీలు మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ఏర్పాటుకు గతంలో నాజ్‌సెంటర్ లో అనుమతి వచ్చిందని, కాని నాజ్ సెంటర్ విస్తీర్ణం తగ్గిస్తున్నారనే అపోహ వలన భవిష్యత్‌లో బాల విగ్రహం తొలగిస్తారనే భావంతో లక్ష్మీ మ్రపురంలో ఏర్పాటుచేశామన్నారు. ప్రస్తుతం నగర కమిషనర్ సూచనల మేరకు నాజ సెంటర్ సర్కిల్లోనే బాలు విగ్రహం ఏర్పాటు చేసుకుంటామని అందుకు నగర పాలక సంస్థ నుండి తోడ్పాటు అందించాలని కోరగా కమీషనర్ ఒప్పుకున్నారన్నారు.

## ప్రజలకు ఎంపి గల్లా విజయదశమి శుభాకాంక్షలు...



**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దసరా పండుగ జరుపుకుంటామని గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ పేర్కొన్నారు. సంస ్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే దసరా పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో గొప్పగా జరుపుకునే పండుగల్లో విజయదశమి మనందరికీ ఒక ప్రత్యేకమైన పండుగన్నారు. ఈ దసరా పండుగను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో ప్రతిఒక్కరూ ఆనందంగా జరుపుకొని అన్ని కార్యాల్లో విజయం సాధించాలని కోరుకుంటూ ప్రజలందరికీ ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## జయ జయహే మహిషాసురమర్ధిని

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** శరన్నవరాత్రుల్లో భాగంగా 9వరోజున అమ్మవారు మహిషాసురమర్థిని అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తరక్షణ ప్రధానంగా అమ్మవారు దుష్టుడైన మహిషాసురుడ్ని అంతం చేసిన విధానాన్ని పండితులు భక్తులకు వివరించి చెప్పారు. మహర్నమి రోజున ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. శ్రీకంచికామకోటిపీఠ మారుతీ దేవాలయంలో కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిషాసురమర్థిని అలంకారాన్ని జరిపించి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆర్.అగ్రహారంలోని శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో ఛైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో జరుగుతున్న వేడుకల్లో భాగంగా మహిషాసురమర్థిని అలంకారాన్ని చూడముచ్చటగా జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం విజయదశమి రోజు శ్రీస్వర్ణ కవచాలంకృత అమ్మవారి విశ్వరూప దర్ శ్నం ఉంటుందని సాయంత్రం 6గంటలకు అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందని ఆలయ ఛైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ తెలపారు. సంపత్‌నగర్‌లోని శృంగేరీ శారదా పీఠంలో సింహవాహన



అలంకారంలో అమ్మవారు భక్తులను కరుణించారు. ఆలయ గౌరవాధ్యక్షులు పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, సువాసిని పూజలు జరిగాయి. ఎర్రగులాబీలతో అమ్మవారికి అలంకారం జరిపారు. చండీహోమం పూర్ణాహుతి నిర్వహించారు. విద్యానగర్ శ్రీసాయినాథ సన్నిదానంలో ఛైర్మన్ యడ్లపాటి అశోక్‌కుమార్ పర్యవేక్షణలో అమ్మవారు మహిషాసురమర్థిని అలం కారాన్ని జరిపారు. బృందావన్ గార్డెన్ స్‌లోని శ్రీవేంకటేశ్వరసామి దేవాలయలం శ్రీపద్మావతి కళ్యాణమండపం వేదికగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, పాలకమండలి నిర్వహణలో మంగళవారం అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా అలంకరించి రుత్విక్కులు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి సువాసినులచే కుంకుమార్చన విశేషంగా నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా టిటిడి తిరుమల వారిచే నిర్వహించిన అన్నమయ్య గానామృతం శ్రావ్యంగా సాగింది. భారతి ధార్మిక విజ్ఞాన్ పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో చండిపారాయణ, హోమాలు ధార్మిక ప్రాంగణంలో జరిగాయి. అరండల్‌పేట శ్రీఅష్టలక్ష్మి మందిరంలో ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ ఆధ ర్యంలో అమ్మవారిని శ్రీమహిషాసుర మర్ధనిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి 108కేజీల పసుపుతో విశేష అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సువాసినులచే లలితా పారాయణ, కుంకుమార్చనలు నిర్వహించారు. ప్రతిరోజూ పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది. బ్రాడీపేట శ్రీ శంకరమందిరంలో శ్రీ శారదా నవరాత్ర మహోత్స వాల సందర్భంగా శ్రీ స్వరూపానందేంద్ర స్వామివారి ఆశీస్సులతో రుత్విక్కులు అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధనిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం నిర్వహిస్తున్న హోమాల్లో భాగంగా నవదుర్గా మహావిద్యాయా, చండీహోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూర్ణాహుతి మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరిగింది. మల్లారెడ్డినగర్ శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం పాలకమండలి ఛైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి , రుత్విక్కులు ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్స వాల్లో బాగంగా అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధనిగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం పూజల్లో అభిషేకాలు, చండీహోమం పూర్ణాహుతి తర్వాత భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగాయి. సిద్ధార నగర్ శ్రీ షిర్డిసాయిమందిరంలో ఆలయ పాలకమండలి అధ్యక్షులు నూతలపాటి పూర్ణచంద్రరావు దంపతుల ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్స వాల సందర్భంగా ఉదయం అమ్మవారిని శ్రీ మహిషాసురమర్ధని దేవిగా అలంకరించి సువాసినులచే సామూహిక కుంకుమార్చనలు నిర్వమించారు. విశేష హారతి అనంతరం తీర ్ధప్రసాదాలను అందించారు. కృష్ణనగర్‌లోని శ్రీగోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్వాహకులు ధనకుదరం శ్రీనివాసాచార్యులు నిర్వహణలో శ్రీదేవి నవరాత్రల సందర్భంగా అమ్మవారిని శ్రీ మహిషాసురమర్ధని దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. మహర్నవమి సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామికి విశేషాభిషేకాలు పూజలు జరిగాయి. మహాహారతి, విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు. ప్రతిరోజు సాయంత్రం పారాయణ ప్రవచనాలు జరుగుతున్నాయి.

## అవగాహన...లో దసరా వేడుకలు,సాంస్కృతిక కార్యక్రమాలు

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని సంస్థ సభ్యులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఏర్పాటు చేసింది. కార్యక్రమాలను సినీపాటల రచయిత, అసోసియేట్ ఎడిటర్ జయకుమార్ ప్రారంభించారు. కామెడీ కిట్స్, జోక్స్, భక్తిపాటలు పద్యాలు, కవితలతో అందర్ని అలరించారు. విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ చెడుమీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగను విజయదశమి అని పిలుస్తారన్నారు. పండుగను పదిరోజులు జరుపుకుంటారని దేశ విదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులందరూ ఒక్కచోటకు చేరి మంచీ చెడు మాట్లాడుకుంటారన్నారు. సంస్థ సభ్యులు జగన్మోహనరావు, రాజ్యలక్ష్మీలు ఆలాపించిన భక్తిపాటలు, రాజశేఖర్, సాయిబాబాలు ఆలాపించిన దసరా పై పాటలు పింగళి భాగ్యలక్ష్మీ, వేంకటేశ్వరరావుల కామెడీ కిట్స్, సింగరయ్య, సుబ్బారావుల పద్యాలు జమదగ్ని, మూర్తి కవితలతో అలరించారు. సంస్థ సభ్యులు నగరవాసులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.







# సూర్యలంక విషాద ఘటన బాధాకరం

## -టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

**బాపట్ల, అక్టోబర్4, ప్రభాతవార్త:**

సూర్యలంక సముద్రతీరంలో మంగళవారం జరిగిన విషాద సంఘటన బాదాకరం అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ నుంచి వచ్చిన సూర్యలంక బీచ్‌కు విహార యాత్రకు వచ్చిన యువకులు ప్రమాదవశాత్తు గల్లంతై మృతి చెందటం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాడ సానుభూతిని తెలియజేసి వారి అత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని కోరుతున్నానన్నారు. వారి మరణాన్ని తట్టుకునే శక్తి వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలన్నారు. విహార యాత్రకు వచ్చేవారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహిరించి కుటుంబాలనుశోక సముద్రంలో ముంచోదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీరంలో గజ ఈతగాళ్ళతో నిరంతరం పర్యవేక్షణ ఉండేదని కాని ఈ ప్రభుత్వం వచ్చాక వారికి జీతాలు ఇవ్వక నిర్లక్ష్యం చేశారన్నారు. అధికారులు తక్షణమే గజ ఈతగాళ్ళనునియమించి తీర ప్రాంతంలో గస్తీ పహారా పెంచాలన్నారు. ప్రభుత్వం అందుకు తగిన నిధులు ఏరా ్పటు చేయాలని డిమాండ్ చేశారు.



టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

# తీరంలో ప్రమాదాలు జరుగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**బావట్ల, అక్టోబర్4, ప్రభాతవార్త:** సూర్యలంక బీచ్‌లో ప్రమాదాలు జరుగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారంఅమె విలేకరులతో మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరంలో ఈతకువెళ్ళి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సముద్రతీరంలో ప్రమాదాలు జరగకుండా 24 గంటల పాటు పటిష్టమైన పోలీసు భద్రత ఏరా ్పటు చేశామన్నారు. సముద్రంలో ఈతకు వెల్లి ప్రమాదాలకు గురైన వారిని రక్షించడానికి వైద్య సేవలు అందించడానికి తుఫాన్ షెల్టర్‌లో 2.5లక్షల రూపాయలతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. మెడికల్ కా ్యంపు లో 24గంటల పాటు రెండు షిఫ్టుల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని అమె తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# బాపట్ల కో అపరేటీవ్ అర్బన్‌బ్యాంకు వైఎస్‌చైర్మన్‌గా నరాలశెట్టి ప్రకాషరావు

## -బ్యాంకు అబివృద్ధికి తన వంతు కృషి చేస్తా

**బాపట్లరూరల్, అక్టోబర్4, ప్రభాతవార్త:**

బాపట్ల కో అపరేటీవ్ అర ్బన్‌బ్యాంకు వైస్‌చైర్మన్‌గా వైసిపి పట్టణ అద్యక్షులు, మాజి మున్సి పల్ ఇన్‌చార్జ్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాషరావు ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. స్థానిక కో అపరేటీవ్ అర్బన్‌బ్యాంకులో బ్యాంకు ఉపాద్యక్ష పదవకి ఎన్నికను మంగళవారం నిర్వహించారు. ప్రస్తుతం బ్యాంకు వైస్ చైర్మన్ విదులు నిర్వహిస్తున్న కొండూరి రామకృష్ణారెడ్డి తన అనారోగ్య పరిస్దుతుల కారణంగా తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామానూ బ్యాంకు చైర్మన్ కొల్లిపర సత్యనారాయణ అమోదించి ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నరాలశెట్టి



ప్రకాషరావు ను చైర్మన్ కొల్లిపర సత్యనారాయణ, డైరెక్టర్ బోమ్మిశెట్టి హారినాద్ మురళీలు ప్రతిపాధించగా మరో డైరెక్టర్ అనంత నగేష్‌బాబు బలపర్చడంతో ఆయన ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. బా ్యంకు ఉపాధ్యక్ష పదవికి రెండోసారి నరాలశెట్టి ప్రకాషరావుఎంపికయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో బ్యాంకు చైర మ్న్ సత్యనారాయణ మాట్లాడుతూ అర్బన్‌బ్యాంకు 1941లో ప్రారంబించటం జరగిందని అప్పటినుంచి ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తుందన్నారు. బ్యాంకు వడ్డిరేట్లను 15నుంచి 13 శాతానికితగ్గించామన్నారు. అదే విధంగా తమబ్యాంకు నుంచిఅర్హత ఉన్నవారికిరూ.10లక్షలవరకు రుణాన్ని అందిస్తున్నామనిఆయన తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన అభినందనసభలో నూతనంగా ఎంపికైన నరాలశెట్టి ప్రకాషరావు మాట్లాడుతూ గత 20 సంవత్స రాలుగా అర్బన్‌బ్యాంకుగా తానుపనిచేశానన్నారు. నేడు వైస్ చైర్మన్‌గా ఎంపిక అవ్వడం తనకు ఎంతగానో అనందంగా ఉందన్నారు. బ్యాంకు అభివృద్దిలో భాగంగా పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల వారికి కూడా రుణ సదుపాయం అందిస్తామని ఆయన తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి తనవంతు కృషిచేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రకాష్‌ను పలువులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్‌లు ఇనపగొళ్ళ రంగారావు, లతో పాటు ఆర్మీరవి, రిలయన్స్ కుమార్, బూర్లె అనీల్‌కుమార్, పిల్లి శేఖర్, లక్ష్మీనారాయణ, మాల్యాద్రి, బాషా, వెంకటప్పయ ్య, అంకమ్మరావు, భాషా, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీపై మెగాస్టార్ సానుకూల స్పందన

**మంగళగిరి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** జనసేన పార్టీ పట్ల మెగాస్టార్ చిరంజీవి సానుకూలంగా స్పందించడం పట్ల చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్ హర్షం వ్యక్తంచేశారు. మెగాస్టార్ చిరంజీవి ప్రకటనతో రాజకీయాలు ఒక్కసారిగా వెడేక్కాయి. వచ్చే ఎన్నికల్లో ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురుతుందని అన్నారు. నీతి నిజాయితీ నిబద్దత కలిగిన నాయకుడు పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని కంకణాల శంకర్ పేర్కొన్నారు.



# నాగార్జునసాగర్‌కు పట్టిన శని ఆ చెక్‌పోస్ట్

**విజయపురిసౌత్, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

వంద మీటర్లు జరపండి సారూ మా ఊరు బాగు పడుద్ది. ఇలా వేడుకుంటుంది మరెవరో కాదు నాగార్జునసాగర్ విజయపురిసౌత్ గ్రామస్తులు, వ్యాపారస్తులు. తెలంగాణ నుండి వచ్చే వందలాది మంది పర్యాటకులకు తీవ్ర నిరాశ ఎదురౌతుంది. పదుల సంఖ్యలో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. లక్షల్లో పర్యాటకశాఖ ఆదాయం కోల్పోతుంది. వీటన్నింటికి కారణం ఒకే ఒక్కటి అదే ఆంధ్ర రోడ్డు రవాణా చెక్‌పోస్ట్. పేరుకేమో ప్రపంచ పర్యాటక స్థలం. కార్లు, బస్సులు, వివిధ వాహనాలు వేసుకొని నిత్యం తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి ఆనందంగా పర్యాటక ప్రేమికులు సాగర్ వస్తుంటారు. సొంత వాహనదారులకు ఇబ్బంది ఉండదు. బాడుగకు తెచ్చుకొని వచ్చే యాత్రికులు సైతం లాంచీ స్టేషన్‌కు చేరుకోవాలంటే కొంత ట్యాక్స్ అక్కడ చెక్‌పోస్ట్ నందు చెల్లించి రావాలి. అందుకని చాలా మంది పర్యాటకులు ఇక్కడికి రావాలంటే సుముఖత చూపుతున్నారు. నాగార్జునకొండకు నిత్యం పర్యాటకులు వెళ్తుంటారు. ఆ తర్వాత ఆ పక్కనే నాగార్జునుని ప్రతిమలు ప్రతిబింబించే ఆహ్లాదకరమైన ప్రదేశం అనుపు చూసుకొని ఎత్తిపోతల, జలపాతం తిలకించి అక్కడ జాలు వారుతున్న జలపాత అందాలను చూసి తిరుగుప్రయాణం అవుతారు. ఎప్పుడూ పిల్లలు, పెద్దలతో రద్దీగా ఉండే లాంచీస్టేషన్ కానీ అనుపు, ఎత్తిపోతల ఇప్పునదు ఉందా అనిపించేలా ఉంది. కారణం పర్యాటకులు ఎవరూ కూడా అటు వైపు వెళ్ళకపోవటం, ఇక చిరు వ్యాపారుల సంగతి అంతే సంగతులు. వేలల్లో సరుకులు, తినుబండారాలు తెచ్చుకొని ఎప్పుడు జనం వస్తారా అని ఎదురు చూపులు చూడాల్సిందే. కొంత మంది వ్యాపారులు ఇక్కడి నుండి వలస పోయారంటే ఆలోచించండి. పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో, లాంచీ ఆదాయం పెరగాలన్నా, చిరు వ్యాపారులు బాగుపడాలన్నా అనుపు, ఎత్తిపోతల ఉన్నవి అని చెప్పాలనుకున్నా వీటన్నింటికి ఒకటే పరిష్కారం ఆ ఆంధ్రా రవాణాశాఖ చెక్‌పోస్ట్. దాన్ని ఒక వంద మీటర్లు ముందుకు జరపాలని ప్రజలు, గ్రామస్తులు, పర్యాటకులు, ప్రేమికులు కోరుకుంటున్నారు. ఇకనైనా అధికారులు దీనిపై దృష్టి సారించి ఒక వంద మీటర్లు ఆ ఆర్.టి.ఎ.చెక్ పోస్టని జరపండి మహాప్రభో అని వేడుకుంటున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల



తీరంలో ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

# కడలి కల్లోలంలో ఆరు నిండు ప్రాణాలు బలి

**బాపట్ల, అక్టోబర్04, ప్రభాతవార్త:**

ఉన్నత భవిష్యతను చూడాల్సిన విద్యార్థులు వారు, తల్లిదండ్రుల అశయాలు అన్ని అడియాసలయ్యాయి. వారంతా స్నేహితులే తీరంలో సరదాగా గడుపుదామని కలిసి వచ్చిన మిత్రులు అందరూ కలిసి ఒకే సారి మృత్యువాత పడ్డారు. మొత్తం మీద 17 సంవత్స రాలు కూడా నిండని పసి హృదయాలు తీరంలో కల్లోలాల తాకిడికి అవిరిఅయ్యాయి. వారిస్నేహం మృత్యువులో కూడా వీడలేదు, దసరా సెలవులు కావడం వారి పాలిట శాపంగా మారింది. మిత్రులంతా తీరంలో సరదాగా గడుపుదామని విహార యాత్రకు వచ్చిన విద్యార్థులు కడలి కల్లోలం దాటికి ప్రాణాలు కోల్పోవల్సి వచ్చింది. తెల్లవారితే దసరా పండుగ జరుపుకోవల్సిన ఆ ఆరు కుంటుంబాల్లో మృత్యువు వారి విషాదంలోకి నెట్టింది. మృతుల కుంటుంబ సభ్యుల రోదనలతో బాపట్ల ఎరియావైద్యశాల అంతా మార్మోగింది. భవిష్యత్‌లో ఎన్నో ఉన్నతస్థానాలకు తమ బిడ్డలు చేరుకుంటారని బావించిన తల్లిదండ్రులకు విద్యార్థుల విహారం విషాదంగా ముగిసింది.

బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరంలో మంగళవారం ఉదయం ఆరుగురు విద్యార్థులు తీరంలో సముద్రస్నానాలు అచరిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి మృత్యువాతపడ్డారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సింగ్‌నగర్‌లోని పైపులవారివీదికి చెందిన ఇంటర్‌విద్యార్థులు బెజ్జం అభి(17), చింతల శిద్దు(17). రాఘువ(17), ప్రభుదాసు(18), పదవ తరగతి విద్యార్థి

**-విహారంలో విషాదం-చిన్న వయస్సులోనే నిండు నూరేళ్లు**
**-కడుపు కోతతో కన్నీరు మున్నీరు అవుతున్న తల్లిదండ్రులు**
**-మృతుల బందువుల రోధనలతో మార్మోగిన ఏరియావైద్యశాల**
**-మృతులంతా విజయవాడకు చెందిన విద్యార్థులే**

శాయిమదు(18), తోమ్మిదవ తరగతి విద్యార్థి ఫణి(14), పరిశుద్ధ, కైలాష్‌లు బాపట్ల సముద్రతీరంలో సరదాగా గుడపుదామని ఉదయం 6.30 గంటల ప్యాసింజర్ రైలులో బాపట్ల కు వచ్చారు. అందరూకలిసి ఆటోలో సముద్రతీరానికి ఉదయం 8.10 చేరుకున్నారు. తీరంలో సరదాగా స్నేహితులందరూ స్నానాలు అచరిస్తుండగా 7వ తరగతికి చెందిన కైలాష్ మాత్రం తీరం ఒడ్డున కూర్చొన్నాడు. మిగిలిని 7 గురు స్నానాలు అచరిస్తుండగా 9.10 నిమషాలకు ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి వారందరూ తీరంలోకి కొట్టుకుపోయారు ఈ విషయాన్ని గమనించిన తీరం ఒడ్డున ఉన్న కైలాష్ పెద్దపెద్ద కేకలు వేయడంతో మెరైన సిబ్బ ంది, మత్స్యకారులు పరిశుద్దను కాపాడారు. మిగిలిని ఆరుగురు విద్యార్థులను రక్షించడానికి చేసినప్రయత్నాలు విఫలమై తీరంలో కొట్టుకుపోయారు. తీరంలో కొట్టుకుపోయిన ఆరుగురిలో బెజ్జం అభి, శాయిమధు, చింతల సిద్దుల మృత దేహాలు బయటకు కొట్టుకు వచ్చాయి. మిగిలిని ముగ్గురు ప్రభుదాసు, రాఘువ, ఫణిల మృత దేహాల కొసం మెరన్, పోలీసుసిబ్బంది కలిసి గజ ఈతగాళ్ళ సహాయంతో గాలింపు చర్యలు కోనసాగిస్తున్నారు. ఈ మేరకు బాపట్ల డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు అధ్వర్యంలో బాపట రూరల్‌సిఐ వేణుగోపాల్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని మృత దేహాలను ఏరియా వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

**పోలీసు సూచనలు, జాగ్రత్తలు పాటిస్తూ విహార యాత్రలు జరుపుకోవాలి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్:**

పోలీసుల సూచనలు, జాగ్రత్తలు పాటిస్తూ బాపట సముద్రతీరంలో సముద్రస్నానాలు అచరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సూర్యలకం సముద్రతీరంలో ఆరుగురు విద్యార్థులు తీరంలో గల్లంతైన విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ వకుల్ జిందాల్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును తమ సిబ్బ ంది, స్థానికులనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా సముద్రతీరానికి వచ్చే పర్యాటకులు పోలీసు ల సూచనలు, నిబంధనలుపాటిస్తూ సముద్రస్నానాలు అచరించాలన్నారు. క్షేమంగా తీరానికి ఏవిదంగావస్తారో విహార యాత్ర ముగించుకుని గమ్యస్థానానికి కూడా క్షేమంగా వెల్లాలన్నారు. ఇప్పటికే తీరంలో పోలీసు గస్తీ ముమ్మరం



తీరంలో ప్రాణాలు కోల్పోయిన బెజ్జం అభి, చింతలసిద్దుల మృతదేహాలు, మృతుడు శాయిమధు

చేశారమన్నారు. తీరంలో జరిగిన సంఘటనలో విద్యార్థులకు లోతుకు వెళ్ళవద్దని తమ సిబ్బ ంది హెచ్చరించారని కాని వారి మాటలను లెక్కచేయకుండా వేరే ప్రాంతానికి వెళ్ళి స్నానాలుఅచరిస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుందన్నారు. ఈ సంఘటనతో మృతుల తల్లిదండ్రులకు విషాదం నింపిందన్నారు. అందువలన తీరానికి వచ్చే యాత్రికులు పోలీసుల సూచనలు తప్పకుంగా పాటించాలని ఆయన కోరారు. తీరంలో ఒక్కసారిగా ఆరుగురు విద్యార్థులు మృత్యువాత పడటం చాలా బాధాకరమైన విషయమన్నారు. తీరంలో ఇటువంటి సంఘటను పురనావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చెపట ్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఆరుగురి నిండు ప్రాణాలు బలి:**

ప్రభుత ్వ నిర్లక్ష్యంతో ఆరుగురి చిన్నారుల నిండు ప్రాణాలు తీరంలో అలల తాకిడికి బలైపోయాయి. బాపట్ల సముద్రతీరమైన సూర్యలంక సముద్రతీరం రెండు తెలుగు రాష్ట్రాలకు అనువైన పర్యాటక ప్రాతం, అంతేకాకుండా రవాణా సౌకర్యంగా ఉండటంతోపాటు, అన్ని మౌళిక సదుపాయాలు పర్యాటకులకు అందుబాటులో ఉండటం వలన పర్యాటకులు అధిక సంఖ్యలో బాపట్ల సముద్రతీరానికి వస్తూంటారు. శని, అదివారాలతో పాటు, పండుగ సమయాల్లో కూడా పర్యాటకులు అధికసంఖ్యలో తీరానికి చేరుకుని ఎంతోఉల్లాసంగా గడుపుతారు. గతంలో తీరానికి సేవలు దినాల్లొ, కార్తీక పౌర్ణమి రోజుల్లో వచ్చిన పర్యాటకులు తీరంలో వచ్చిన అలల తాకిడికి అనేకమంది మృత్యువాత పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇటువంటి సంఘటలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం బాపట్ల జిల్లా గా అవతరించిన అనంతరం తీరంలో ఇటువంటి సంఘటలనుజరుగకుండా పర్యాలకులను కాపాడటానికి సుమారు 10 మంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి తీరంలో మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది. అదే విధంగా అలల తాకిడికి లోపలకి కొట్టుకుపోతున్న అనేకమందిని గజ ఈతగాళ్ల వారి ప్రాణాలను కాపాడారు. ప్రాణాలు కాపాడిని గజ ఈతగాళ్ళకు ఉన్నత అధికారులు అభినందనలు కూడా తెలిపారు. కాని గజ ఈతగాళ్ళకు ఇవ్వాల్సి వేతనాలు సరిగా ఇవ్వక పోవడంతో అధికారులు గత 10 రోజుల క్రితమే నిలుపుదల చేశారు. ప్రభుత్వం గజ ఈతగాళ్ళను కోనసాగించినట్లయితే ఎంతోఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థుల ప్రాణాలను కోల్పోయేవారు కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరంలో గజ ఈతగాళ్ళ ను ఏర్పాటు చేయాలని పర్యాటకులు, స్థానికులు కోరుతున్నారు.

**మృతుల కుటుంబాలకురూ.10లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందించాలి:**

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని సిపిఎం రా ష్ట్ర నాయకులు డి.రమాదేవి ప్రభుత్వాన్ని కోరారు. తీరంలో ఆరుగురు విద్యార్దులు మృత్యువాత పడిన సంఘట గురించితెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.రమాదేవి బాపట్ల ఏరియా వైద్యశాలల్లో ఉన్న మృత దేహాలను పరిశీలించి మృతుల కుటుంబ సభ ్యలను పరామర్శించి వారికి తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ తీరంలో జరిగిన ఈ సంఘటనలో మృతులంతా పేద కుటుంబానికి చెందిన వారేనన్నారు. అందువలన ఈ సంఘటనలో నిబందనలు చూడకుండా మృతుల కుటుంబాలకు ఒక్కోరికి రూ.10లక్షల



మృతుల కుంటుబాలకు నష్ట పరిహారాన్ని ఇవ్వాలని ఆర్‌డివో రవీందర్, డిఎస్పీ శ్రీనివాసరావునుకోరుతున్న సిపిఎం రాష్ర కార్యవర్గసభ్యులు డి.రమాదేవి

నష్టపరిహారాన్ని అందించాలన్నారు. సేలవులు, పండుగల సందర్భంగా తీరానికి అధిక సంఖ్యలో పర్యాటకులువస్తుంటారు అందువలన తీరంలో పటిష్టమైన బందోబస్తు చర్యలు చెపట్టాలని అమె కోరారు.

బాపట్ల సముద్రతీరంలో ఆరుగురు విద్యార్ధులు మృత్యువాత పడటంతో బాపట్ల పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తీరంలో విద్యార్థుల ప్రాణాలు కొల్పోయిన విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ వకుల్ జిందాల్, ఆర్‌డివో రవీందర్, డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు, రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డిలు తీరానికి చేరుకుని సంఘటన వివరాలనుతెలుసుకున్నారు. తీరంలో కొట్టుకుపోయిన విద్యార్దుల మృతదేహాల కోసం గజ ఈతగాళ్ళతో గస్తీ నిర్వహించారు. తీరానికిచేరుకున్న ముగ్గరి మృతదేహాలను ఏరియా వైద్యశాలల్లో పోస్టుమార్టమ్ నిర్వహించి మృత దేహాలను వారిబందువులకు అప్పగించారు.

# జర్నలిస్టుల సేవలు మరువలేనివి

## --సీనియర్ పాత్రికేయులు, ముఖ్యఅతిధులకు ఘన సత్కారం

**మంగళగిరి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**

నిత్యం సమాజంలో జరిగే సంఘటనలను, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు జర్నలిస్టులు ప్రజలకు, పాలకులకు, అధికారులకు చేరవేస్తూ ఉంటారని, ఈ నేపథ్యంలో వారి సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ, మాజీమంత్రి మురుగుడు హనుమంతరావు అన్నారు. నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ మంగళగిరి ద్వితీయ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ముగింపు సభను ప్రెస్‌క్లబ్ ఎదుట నిర్వహించారు. ఈ సభకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇడుమకంటి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించగా, ప్రెస్ క్లబ్ గౌరవసలహాదారులు వానపల్లి బ్రహ్మానాయుడు ముఖ్యఅతిధులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ్స హనుమంతరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పాత్రికేయులు సామాజిక దృక్పధంతో ముందుకు వెళుతూ తమ విలువైన సేలను సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఇళ్ళ స్థలాలను కేటాయించి జర్నలిస్టు కాలనీగా నామకరణం చేసే యోచనలో ఉన్నారని తెలిపారు. ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని.. అదేవిధంగా జర్నలిస్టు కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే విషయంలో తన సహకారం ఎప ్పడూ ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే కాంద్రు కమల మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో నలిగిపోతున్న జర్నలిస్తులకు ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీలు మానసికంగా ఎంతో ఉలా ్లసాన్ని అందించాయనడంలో ఏ సందేహం లేదన్నారు. జర్నలిస్టులకు ఏ సహకారం కావాలన్నా తాను అందిస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి మాట్లాడుతూ మంగళగిరి, దుగ్గిరాల తాడేపల్లి జర్నలిస్టులు హాజరైన ఈ కార్యక్రమానికి తాను ముఖ్య అతిధిగా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.

**-- సీనియర్ పాత్రికేయులకు సత్కారం**

విధి నిర్వహణలో 25ఏళ్ళు పూర్తిచేసుకున్న సీనియర్ పాత్రికేయులను ఐబిఎన్ ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో శాలువా, బోకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు హర్షం వ్యక్తంచేశారు. సీనియర్ పాత్రికేయులు సింహాద్రి శ్రీనివాసరెడ్డి వానపల్లి బ్రహ్మానాయుడు, కొలికపూడి రూపస్, ఎం.సిరిబాబు, కూరపాటి మురళీరాజు, ఈపూరి రాజారత్నం, తాడిబోయిన నాగేశ్వరరావులను



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు విజేతలకు బహుమతులు అందజేస్తున్న ముఖ్యఅతిధులు సీనియర్ పాత్రికేయులను సత్కరిస్తున్న చిత్రం

సత్కరించారు. అదేవిధంగా తాడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దుగ్గిరాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కర్ణ తదితరులను సత్కరించారు.

**--విజేతలుగా నిలిచిన జర్నలిస్టులకు బహుమతుల ప్రధానం**

ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ ద్వితీయ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని గతనెల 20 నుంచి ఈనెల 2వ తేది వరకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించరు. పోటీల్లో విజేతలుగా నిలిచిన పాత్రికేయులకు ముఖ్యఅతిధుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. క్విజ్ పోటీల్లో విన్నర్ రాము, రన్నర్‌గా సిరిబాబు, చెస్ పోటీల్లో కృష్ణ, పాటల పోటీల్లో బత్తుల సాంబశివరావు, వకృత్వ పోటీల్లో ప్రెస్‌క ్లబ్ అధ్యక్షులు ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, రన్నర్‌గా బత్తుల సాంబశివరావు. క్రికెట్ పోటీల్లో ఎలక్ట్రానిక్ మీడియా టీమ్ సభులు విజయం సాధించారు. షటిల్ ఫోటల్లో రాము ప్రధమస్థాని, నాయుడు నాగరాజు ది ్వతీయ స్థానం సాధించారు. క్యారమ్స్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్ విజయం సాధించారు. వీరందరికి ముఖ్యఅతిధులు బహుమతులు అందజేశారు. సాంగ్స్ పోటీల్లో విజేతగా నిలిచిన బత్తుల సాంబశివరావుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐ వెంకటేశ్వరరెడ్డి రూ.1,116లు నగదు బహుమతిని అందజేశారు. ఇటీవల ఏఎన్‌యులో జరిగిన క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన జర్నలిస్టు ఎం.మసా ్తన్ కుమారుడు మధుబాబుకు వచ్చిన మెడల్ సర్టిఫికేట్‌ను ఎమ్మెల్సీ ్స చేతుల మీదుగా అందజేయించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తహసీల్దార్ జివి రామ్‌ప్రసాద్, పట్టణ సీఐ బి అంకమ్మరావు, తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జీ జగ్గారపు శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం

## బొడ్డు పేగుకు బదులు చిటికెన వేలు కట్ చేసిన వైనం

**మాచర్ల టౌన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఆసుపత్రిగా పలు అవార్డుల వచ్చాయి. అటువంటి వైద్యశాలలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా అప్పుడే పుట్టిన ఓ చిన్నారికి బొడ్డు కొయ్యబోయి వేలు కట్‌చేశారనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత 30వ తేదిన స్థానిక ప్రభుత్వాసుపత్రిలో స్వరూప అనే గర్భిణి కాన్పు కోసం చేరింది. బాబుకు జన్మనిచ్చింది. తల్లి స్పృహలోకి రాకముందే బొడ్డు కోసే క్రమంలో సిబ్బంది పసికందు కుడిచేతి చిటికెన వేలు కోసేశారు. అనంతరం బాబును గుంటూరు జిజిహెచ్‌కు తీసుకెళ్ళారు. అక్కడ పరీక్షించిన అనంతరం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. తల్లి, బంధువులు వైద్యులను వివరణ కోరగా వేలు ఎలా కట్టైందో తెలియదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. గుంటూరులోను వైద్యులు నిర్లక్ష్యంగా చూశారన్నారు. రాత్రి 9గం॥ల వరకూ కూడా బాలింతనని కూడా చూడకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇదేమని అడిగితే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్తే రూ. 9వేల డబ్బులు అడిగారన్నారు. తాము పేద వారిమని చెప్పినా మీకు చేతనైంది చేసుకోండంటూ తమను నిర్లక్ష్యంగా చూస్తున్నారన్నారు. బాలింత అనారోగ్యంకు గురైందని, రాత్రి సమయంలో హైదరాబాద్‌కు వెళ్ళాలని సలహా యిస్తున్నారన్నారు. శస్త్ర చికిత్స చేసి అతికిస్తామని వైద్యులు తెలిపారన్నారు. దీని పై వైద్య విధాన పరిషత్ పల్నాడు జిల్లా సమన్వయకర్త డాక్టర్ బివి రంగారావును




వివరణ కోరగా కారకులైన పారిశుద్ధ్య కార్మికురాలిని విధులనుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. సమగ్ర విచారణ జరుపుతామన్నారు. వైద్య చికిత్స చేసింది వైద్యులా, వైద్య సిబ్బందా, పారిశుద్ధ్యకార్మికురాలా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. వైద్యం చేసింది పారిశుద్ధ్య కార్మికురాలైతే ప్రభుత్వాసుపత్రిలో వైద్యం, వైద్యులు రోగుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమౌతుందని రోగులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో ఎక్కువగా ఆర్థిక స్థోమత లేనివారు ఉన్నారు. ఇలాంటి వారికి ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహారించటం ఎంత వరకూ సబబని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వేతనాలు తీసుకుంటూ నిర్లక్ష్యం చేసే వారి పై ప్రభుత్వం, ఉన్నతాధికారులు గట్టి చర్యలు తీసుకోకపోతే ఇలాంటివి పునరావృతం అయ్యే అవకాశాలున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని మంగళవారం రాష్ట్ర సమాచార కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ వేమూరి గోపి, ఆలయ అధికారి నాగిరెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. కమిషనర్ చెన్నారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటప్పకొండలో వెలిసిన శ్రీ త్రికోటేశ్వరస్వామి ఎంతో మహిమకలిగిన స్వామి అని తెలిపారు. చరిత్ర కలిగిన కోటప్పకొండ దేశంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా వెలుగొందుతుందని కమిషనర్ చెన్నారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న రాష్ట్ర సమాచార కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి

## చంద్రబాబు మినీమహానాడుకు ఏర్పాట్ల పరిశీలన

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామ పొలాల్లో ఏర్పాటు చేయనున్న మినీమహానాడు వేదిక, బహిరంగ సభ స్థలాన్ని తెదేపా నాయకులు పరిశీలించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెదేపా నాయకులు

అరవింద్‌బాబు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు తదితరులు పరిశీలన చేసి మాట్లాడారు. మినీమహానాడుకు నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా గ్రామ గ్రామం నుండి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా చంద్రబాబునాయుడు ప్రసంగించే వేదిక ఏర్పాటుతో పాటు ప్రజలకు కూర్చునేందుకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. దీంతో పాటు హాజరయ్యేవారికి అల్పాహారం, మజ్జిగ, మంచినీరు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చర్చించారు. తొలిసారిగా నిర్వహించే మినీమహానాడుకు ఇప్పటి నుండే అన్నివర్గాల నుండి మంచి స్పందన కనిపిస్తుందన్నారు. కూర్చునేందుకు పది వేల కుర్చీలు ఏర్పాటు చేయాలని, వేదిక ముందు భాగాన సెక్యూరిటీ, మీడియా పాయింట్ ఉండే విధంగా చూసుకోవాలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

తెలుగువారికి ముఖ్యమైన పండుగలలో ఒకటైన దసరా పర్వదినం అందరికీ మంచి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిషాసురుని సంహరించి అమ్మవారు సింహ వాహనాన్ని అధిష్టించి ఆయుధాలతో భక్తులకు దర్శనమిచ్చిన మహా పర్వదినమని తెలిపారు. సకల దేవతల అంశలతో మహాశక్తి స్వరూపంగా అమ్మ దర్శనమివ్వడం జరుగుతుందన్నారు. ఆ తల్లిని పూజిస్తే సకల దేవతల అనుగ్రహం కలుగుతుందన్నారు. సర్వ కార్యాల్లో విజయం సిద్ధించాలని, పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ప్రజలు వర్ధిల్లాలని పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## ఘనంగా ముక్త్యాలరాజు జయంతి వేడుకలు

**మాచర్ల టౌన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** మానవ నిర్మిత మహాసాగరం నాగార్జున సాగర్ ప్రాజెక్టు లక్షలాది మంది దాహార్తిని తీర్చే నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించేందుకు మూలపురుషుడు ముక్త్యాలరాజు అని కెసిపి జీఎం బివిఎస్ చౌదరి అన్నారు. మంగళవారం ముక్త్యాలరాజు 105 జన్మదినం సందర్భంగా విజయపురిసౌత్‌లోని ముక్త్యాలరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బివిఎస్ చౌదరి మాట్లాడుతూ ముక్త్యాలరాజు జగ్గయ్యపేటలోని ముక్త్యాల గ్రామంలో జన్మించారన్నారు. ఆయన కృషి లేకుంటే సాగర్ ప్రాజెక్టును ఇక్కడ నిర్మించేవారే కాదన్నారు. పులిచింతల ప్రాజెక్టు కొరకు కృషి చేశారన్నారు. వీరి ఉద్యమానికి సహాయకారులుగా ఆచార్య ఎంజి రంగా, మోటూరి సత్యనారాయణ, వావిలాల గోపాల కృష్ణయ్య, కెవిఎల్‌రావు, కోనేరు కన్నయ్య, గుర్రం మల్లయ్య, వట్టికొండ రామయ్య చౌదరి, ఘంటా వెంకయ్య తదితరులున్నారు. చుట్టు పక్కల గ్రామాల స్థానిక నాయకులు వీరికి సహాయంగా నిలిచారన్నారు. ఈ పొలాలన్నీ బంజరు భూములుగా ఉండేవన్నారు. అవి ఈ రోజున సిరులు పండించే బంగారు భూములుగా మారాయన్నారు. పల్నాడు, ప్రకాశం,ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రజలు సాగర్ జలాలతో బంగారు పంటలు పండించుకొని సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ముక్త్యాలరాజు కృషి ఫలితమేనని చెప్పవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, కె ఆనందరెడ్డి, కె రామ కోటేశ్వరరావు, ఎన్‌సిఎస్‌వి రాజు, ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్ రామ్‌రెడ్డి, బి శ్రీనివాసరావు, ఎం శేషంరాజు, ఎ చంద్రశేఖర్, ఎఎస్ ఫణీంద్ర, ఎం శ్రీనివాసరావు, బి వెంకటేశ్వరరావు, ఓ శివయ్య, జివిఎల్ నారాయణ, ఎస్ లక్ష్మయ్య, బి మహేష్ తదితరులున్నారు.



## లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**
లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని ఆర్డీవో ఎం.శేషిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఎం.శేషిరెడ్డి

కార్యాలయంలో పిసిపిఎన్‌డిటి యాక్ట్‌పై ఆర్డీవో సమావేశం నిర్వహించారు. సలహా కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ హనుమకుమార్, శ్రీనివాసరావు, డాక్టర్ మంత్రునాయక్, డాక్టర్ వసు, డాక్టర్ వసంతకిరణ్, షేక్.ఖాజావలి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు తప్పనిసరిగా 1994 చట్టం పరిధిలో ఉండాలన్నారు. స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. అనుమతి లేనివాటిని గుర్తించాలని ఆర్డీవో ఎం.శేషిరెడ్డి సూచించారు.

## ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పండుగ

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పండుగను సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

మండలంలోని ఇక్కుర్రు గ్రామంలో తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీదేవి మాట్లాడారు. అభివృద్ధి ఒక వైపు, సంక్షేమం మరో వైపు రాష్ట్రంలో పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రతి ఇంటికి రూ.3 నుండి రూ.5 లక్షల లబ్ది చేకూరిందని తెలిపారు. ఇంటి పట్టాతో పాటు ఇళ్ళు కట్టుకునేందుకు ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తుందన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, నాడు-నేడు వంటి ఎన్నో పథకాలు ప్రజలకు అత్యధికంగా లబ్దిని కల్పిస్తున్నట్లు తెలిపారు. గర్వంగా ఓటు అడిగే హక్కు వైకాపా కు మాత్రమే ఉందన్నారు. ప్రతి ఇంటి నుండి సానుకూలమైన స్పందన వస్తుందని ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉండవల్లి శ్రీదేవిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్టిబాబు, గ్రామ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతీ దేవాలయంలో దసరా ఉత్సవాలు

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** వినుకొండ రోడ్డులోని బైపాస్ జంక్షన్‌లో వేంచేసియున్న శ్రీ జ్ఞాన సరస్వతీ (శక్తిపీఠం) దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 7వ రోజు మంగళవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అన్నపూర్ణయ్య సిద్ధాంతి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట ప్రసిద్ధిచెందిన దేవాలయాలు ఈ ఆలయంలో ఉన్నాయన్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, అలంకరణలు జరుగుతాయన్నారు. దసరా పండుగ రోజున రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. అదే విధంగా అక్షరాభ్యాసాలు కూడా జరుగుతాయని ఆయన తెలియజేశారు.



## ప్రభుత్వ పథకాల లబ్ధికి అర్హతే ప్రామాణికం

### ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** ఎటువంటి వివక్ష లేకుండా అర్హతే ప్రామాణికంగా వైకాపా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శావల్యాపురం మండలంలోని ఇర్లపాడు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి నవరత్నాల ద్వారా అందించిన లబ్ధి వివరాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దసరా శుభాకాంక్షలు.....

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** పల్నాడు, వినుకొండ ప్రజానీకానికి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.ఈ ఆంజనేయులు దసరా పండగ పురస్కరించుకొని పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు దసరా ఎంతో ప్రత్యేకమైన పండగని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## వినుకొండ అభివృద్ధికి ఎమ్మెల్యే బొల్లా కృషి అభినందనీయం

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాయకత్వంలో వేగంగా వినుకొండ అభివృద్ధి చెందడం అభినందనీయమని వైకాపా పెనమనూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. మంగళవారం వినుకొండ పర్యటన సందర్భంగా ఆయన పట్టణంలోని గిరి ప్రదక్షిణ రోడ్డు, హనుమాన్ నగర్‌లోని శ్రీ కృష్ణుని ఆలయాన్ని స్థానిక వైకాపా నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణుని ఆలయ నిర్మాణాభివృద్ధికి సంబంధించి కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఎంపిపి పగడాల జయశ్రీవెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, కనమర్తి వెంకట్రావు యాదవ్, లింగారావుయాదవ్, గాలం చెంచయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలుడి వైద్యం కోసం సిఎం నిధులు మంజూరు

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బాలుడు అశోక్‌బాబుకి మెరుగైన వైద్యం చేయించేందుకు సీఎం వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి రూ. 17లక్షలు మంజూరు చేశారు. ఇటీవల అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి వినుకొండకు విచ్చేసిన వైద్య, ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజినికి ఈ బాలుడి అనారోగ్య సమస్యను ఎమ్మెల్యే బొల్లా, కుటుంబసభ్యులు తెలియజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే బొల్లా, మంత్రి విడుదల రజని చొరవతో బాలుడి మెరుగైన వైద్యం కోసం సీఎం నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు ఎమ్మెల్యే బొల్లా, మంత్రి రజినికి, సీఎం జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా దేవీ శరన్నవరాత్రులు

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రులు, మహాచండీయాగంకు భక్తులు విశేషంగా పాల్గొంటున్నారు. మంగళవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని రూపంలో పూజలు అందుకున్నారు. మాచర్ల టీడీపీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కృష్ణాజిల్లా పెనమలూరు ఎమ్మెల్యే పార్ధసారధి, మాజీ మంత్రి సిద్ధ రాఘవులు తనయుడు సిద్ద బాలాజీ తదతర ప్రముఖులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



## ప్రజా సమస్యలను సిఎం గాలికొదిలేశారు

### తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వి ఆంజనేయులు

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధిని, ప్రజా సమస్యలను సీఎం వై.ఎస్ జగన్‌రెడ్డి పూర్తిగా గాలికొదిలేశారని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు దుయ్యబట్టారు. హెల్త్ యూనివర్శిటికి ఎన్టీఆర్ పేరు తొలగింపుకు నిరసనగా స్థాపం




సెంటర్‌లో టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షా శిబిరంలో నూజెండ్ల మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ దీక్షల్లో కూర్చున్న నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులకు పూలదండలు వేసి సంఘీభావం తెలిపారు. జీ.వీ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం జగన్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారే కానీ ప్రజలకు మంచి పరిపాలన అందించలేదన్నారు. యూనివర్శిటికి ఎన్టీఆర్ పేరు తొలగించే హక్కు జగన్‌కు లేదన్నారు. ప్రభుత్వ నిర్ణయం మార్చుకొనే వరకు టీడీపీ ప్రజా పోరాటం చేస్తుందని హెచ్చరించారు

## స్త్రీలలో నీటిబుడల సమస్యను అధిగమించవచ్చు

**గుంటూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** సంతానలేమికి ప్రధాన కారణమైన గర్భాశయంలో ఏర్పడే నీటిబుడగల సమస్యను అధిగమించవచ్చని సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ షమా సుల్తానా పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని హోప్ విన్ హాస్పటల్లో నీటి బుడగల సమస్య పై అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సుల్తానా మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్లు,ఊబకాయం,హార్మోన్ల అసమానతల కారణంగా నీటి బుడగల సమస్య ఏర్పడుతుందన్నారు.ఈ సమస్య ప్రస్తుత సమాజంలో సర్వసాధారణంగా మారిందన్నారు.దీనితో సంతానలేమి బాధితుల సంఖ్య నానాటికి పెరిగిపోతోందన్నారు.అత్యాధునిక సాంకేతికతో డాక్టర్ షమాస్ పిసిఓఎస్ క్లినిక్‌ను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.దీనిద్వారా సంతానలేమి బాధితులకు ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ కన్సల్టేషన్ సేవలు అందుబాటులోనికి వస్తాయని ఆమె వెల్లడించారు.




# స్వచ్ఛభారత్ స్వచ్ఛ సంకల్ప్‌పై 16 రోజుల ప్రణాళిక ఎక్కడ ?

**పెదకూరపాడు, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** గ్రామాల్లో పంచాయితీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, పొదుపు సంఘాలు సమావేశాలు నిర్వహించి సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు గ్రామాల్లో స్వచ్ఛభారత్ స్వచ్ఛ సంకల్పం పై నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని, ఆచరణ 16 రోజులలో ఏ ఒక్క గ్రామంలో కనిపించలేదని పెదకూరపాడు మండల, నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంచాయితీరాజ్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిధిలోని గ్రామ పంచాయితీల్లో 16 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు వివిధ శాఖలతో, ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో 16 రోజుల పాటు గ్రామాల్లో అవగాహన పారిశుధ్యం చేపట్టాల్సి ఉండగా ఏ ఒక్క గ్రామంలో పైన తెలిపిన కార్యక్రమాలు షెడ్యూల్ ఎక్కడా కనిపించలేదు. స్వచ్ఛ సంకల్పం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు వ్యక్తిగత ఆరోగ్యం, సామాజిక ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాల్సి ఉండగా ఏ గ్రామ సర్పంచ్ గాని, కార్యదర్శి గాని, వాలంటీర్ గాని 16 రోజులలో ఏ ఒక్క గ్రామంలో ఎలాంటి అవగాహన కార్యక్రమం చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని పంచాయితీరాజ్ శాఖ కమిషనర్ కోన శశిధర్ ఇచ్చిన ఉత్తర్వులు పేపర్ ప్రకటనలకే పరిమితమైందని ప్రజలు అంటున్నారు.

**16 రోజుల పాటు జరిగే రోజువారీ కార్యక్రమాలు...**

**సెప్టెంబర్ 15న :** పంచాయితీల వారీగా స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు, పొదుపు సంఘాల మహిళలు సమావేశమై ఆ గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలపై చర్చిస్తారు.

**సెప్టెంబర్ 16న :** స్థానికులతో కలిసి పారిశుద్ధ్యంపై ర్యాలీలు.

**సెప్టెంబర్ 17న :** గ్రామ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కలిసి గ్రామంలో పరిశుభ్ర ప్రాంతాల సందర్శన, వాటి శుభ్రతకు చర్యలు.

**సెప్టెంబర్ 19న :** ప్రత్యేకంగా రోడ్డు శుభ్రం చేసే కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 20న :** గ్రామంలో ఎక్కువ చెత్త వేసే అవకాశం ఉన్న వ్యక్తుల నుంచి గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు సహకరిస్తామని



గ్రామాలలో అధ్వాన్నంగా ఉన్న పారిశుద్ధ్యం (ఫైల్ ఫోటోలు)

హామీ తీసుకునే కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 21న :** గ్రామంలోని పారిశుధ్య యంత్రాల పనితీరు పరిశీలన.

**సెప్టెంబర్ 22న :** స్థానిక ప్రజా ప్రతినిధులు చెత్త శుద్ధి కేంద్రాల సందర్శన.

**సెప్టెంబర్ 23న :** ఇంటింటి నుంచి చెత్తను సేకరించే క్లాప్ మిత్రలకు మరో విడత అవగాహన కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 24న :** గ్రామంలో రోడ్లపై నీటి నిల్వకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో శుభ్రం చేసే కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 26న :** మంచి నీటి చెరువులు, బోర్లు, బావుల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసే కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 27న :** ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన



కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 28న :** గ్రామంలో జరిగే పారిశుధ్య కార్యక్రమాల్లో విద్యార్థులను, ఎన్జీవోలను భాగస్వామ్యం చేయడం.

**సెప్టెంబర్ 29న :** గ్రామంలోని పాఠశాలలో పారిశుద్ధ్యంపై క్విజ్, డిబేట్ తదితర పోటీలు.

**సెప్టెంబర్ 30న :** గ్రామంలోని ప్రముఖుల భాగస్వామ్యంతో గ్రామ పరిశుభ్రత ప్రణాళికపై చర్చ.

**అక్టోబర్ 1న :** గ్రామంలోని అందరి భాగస్వామ్యంతో గ్రామ పరిశుభ్రత ప్రణాళికకు తుది రూపు.

**అక్టోబర్ 2న :** ప్రత్యేక గ్రామ సభలో గ్రామ పరిశుభ్రత ప్రణాళికకు ఆమోదం.

# గాడ్‌ఫాదర్‌ని ప్రేక్షకులు కచ్చితంగా ప్రేమిస్తారు

## కనీవినీ ఎరుగని విజయాన్ని అందిస్తారు: ప్రెస్‌మీట్‌లో చిత్ర యూనిట్



మెగాస్టార్ చిరంజీవి ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గాడ్ ఫాదర్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్‌లు చిరంజీవి, సల్మాన్ ఖాన్ కలిసి నటిస్తున్న గాడ్‌ఫాదర్ ఈ యేడాది మోస్ట్ అవైటేడ్ మూవీ. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలింస్ బ్యానర్‌లపై ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. అక్టోబరు 5న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా తెలుగు, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది.

ఈ ప్రెస్‌మీట్‌లో మెగస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు. అనంతపురంలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి వర్షంతో అంతరాయం ఏర్పడింది. అంత వర్షంలో అందరినీ ఉద్దేశించి మాట్లాడి అందరిలో సంతోషం నింపగలిగానని భావిస్తున్నాను.

దర్శకుడు మోహన్ రాజా మాట్లాడుతూ, నేను తమిళనాడులో పుట్టినా దర్శకుడిగా పుట్టింది మాత్రం తెలుగులోనే. ఇప్పుడు నా పదో సినిమాగా చిరంజీవి గారి గాడ్ ఫాదర్‌తో రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం నా పేరుని మొదట సూచించిన నిర్మాత ఎన్‌వి ప్రసాద్ గారికి కృతజ్ఞతలు.

సత్యదేవ్ మాట్లాడుతూ, అన్నయ్య అంటే చిన్నప్పటినుంచి ఇష్టం ప్రేమ. ఆయనపై ఉన్న ప్రేమతో ఇండస్ట్రీకివచ్చాను. ఆయనతో కలిసి నటించడం ఒక కల నెరవేరినట్లయింది. దర్శకుడు మోహన్‌రాజ ఈ ప్రాజెక్టుని హ్యాండిల్ చేసిన తీరు అద్భుతం. నిర్మాతలు ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ గారికి కృతజ్ఞతలు అన్నారు.

నిర్మాత ఎన్‌వి ప్రసాద్ మాట్లాడుతూ నేను చిరంజీవిగారి ఇంట్లో ఒక కుటుంబసభ్యునిగానే ఉంటాను. ఆయనతో గొప్ప సాన్నిహిత్యం ఉంది. ఎప్పటినుంచో ఆయనతో సినిమా చేయాలని ఉండేది. ఇలాంటి సమయంలో ఓసారి చరణ్ బాబు ఫోన్ చేసి, లూసఫర్ సినిమా నాన్నకు బాగా నచ్చింది. కుదిరితే మీరు హక్కులు కొనుగోలు చేయండి అని చెప్పారన్నారు.

నిర్మాత ఆర్‌బి చౌదరి మాట్లాడుతూ, చిరంజీవి గారితో కలిసి మొదటిసారి వర్క్‌చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

రచయిత సత్యానంద్ మాట్లాడుతూ, చిరంజీవితో నాకు 40యేళ్ల అనుబంధం ఉంది. ఆయన నిరంతరం కష్టపడి పనిచేస్తుంటారు. కథ విషయంలో ఎంతో శ్రద్ధ వహిస్తారు, ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకుంటారన్నారు. లూసిఫర్ రీమేక్ అనుకున్నప్పుడు ఏదో చిన్న వెలితి. కానీ మోహన్ రాజా చిన్న మార్పు చేప్పారు.

మాటల రచయిత లక్ష్మీ భూపాల మాట్లాడుతూ, నాకు చిరంజీవి గారంటే పిచ్చి, ఆయన సినిమాకి మాటలు రాయడం అదృష్టంవరం. ఆయన సెట్‌లో ఉన్న ప్రతిరోజు నేనుసెట్‌లో ఉన్నానన్నారు. రామజోగయ్య శాస్త్రి, అనంతశ్రీరామ్ బ్రహ్మాజీ, గెటప్ శ్రీను, షఫీ, దివి, సమ్మెట గాంధీ, హరి, మహేష్, శ్రీనివాస్ తదితరులు ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు.

# కుటుంబమంతా కలిసి చూసే చిత్రం 'స్వాతిముత్యం'

## హీరో బెల్లంకొండ గణేష్



ఫార్చున్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎం టర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవరనాగవంశీనిర్మించిన చిత్రం స్వాతిముత్యం'.

**స్వాతిముత్యం ఎలా మొదలైంది?**

నేను ఓమంచి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమవ్వాలని ఎదురుచూస్తున్న సమయంలో లక్ష్మణ్ ఈ కథ చెప్పారు. ఈ కథతో వస్తే తెలుగు ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని నమ్మి, లక్ష్మణ్ ఈకథ చెప్పారు. ఈ కథను సితార వారి దగ్గరకు తీసుకెళ్లగా నాగ వంశీ గారికి కూడా కథ నచ్చింది.

**మాస్ సినిమాతో కాకుండా ఇంత క్లాస్ సినిమాతో రావడానికి కారణం?**

సినిమా అంటే కచ్చితంగా పోరాట సన్నివేవాలు ఉండాలని నేను అనుకోను. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎలాంటి జోనర్ సినిమానైనా ఆదరిస్తారు.

**మొదటి సినిమా కదా మీ అన్నయ్య ఏమైనా సలహాలు ఇచ్చారా?**

ఏం ఇవ్వలేదండి. ఇంట్లో వాళ్లందరూ నేను చేయగలగని నమ్మారు.

**మీ మొదటి సినిమాకి ఇలాంటి కథని ఎంచుకోవడానికి కారణమేంటి?**

ప్రస్తుతం కథలో కొత్తదనం లేకపోతే ప్రేక్షకులు థియేటర్లకు రావడం లేదు. తర్వాత ఒటిటిలో చూడొచ్చులే అనుకుంటున్నారు. అందుకే నేను కొత్తదనం ఉన్న కథ కోసం వెతుకుతుండగా, లక్ష్మణ్ వచ్చి ఈ కథ చెప్పారు.

**హీరోగా సెట్‌లో అడుగుపెట్టడం ఎలా అనిపించింది?**

సినిమా రంగం, సినిమా సెట్ నాకు కొత్త కాదు. ప్రొడక్షన్ వ్యవహారాలు చేసుకున్న అనుభవం ఉంది. మొదటి నుంచిసినిమా రంగంలోనే ఉండాలి, ఇక్కడే ఏదొకటి చేయాలని అనుకునేవారిని.

'విక్కీ డోనార్' చిత్రానికి, మీ చిత్రానికి పోలికలు ఉన్నాయి అంటున్నారు?

రెండు చిత్రాల కథాంశం మాత్రమే ఒకటి. ఈ రెండు చిత్రాలకు ఎలాంటి సంబంధం లేదు. సినిమా చూశాక ఆ విషయం మీకే అర్థమవుతుంది.

**ఈ సినిమాలో వినోదం ఎలా ఉంటుంది?**

సందర్భానుసారం వచ్చే హాస్యమే తప్ప కావాలని ఇరికించినట్లు ఎక్కడా ఉండదు. ఈ సినిమా ప్రారంభంనుంచి చివరివరకూ వినోదాన్ని పంచుతుంది.

**సీనియర్ నటీనటులతో పని చేయడం ఎలా ఉంది?**

నా మొదటి సినిమాకే రావురమేష్ గారు, నరేష్ గారు, వెన్నెల కిషోర్ గారు, గోపరాజు గారు, సుబ్బరాజు గారు, ప్రగతి గారు, సురేఖా వాణి గారు ఇలా ఎంతో ప్రతిభ, అనుభవమున్న నటీనటులతో పనిచేయడం నా అదృష్టం.

ఈ సినిమా పట్ల మీ నాన్నగారి (బెల్లంకొండ సురేష్) అభిప్రాయమేంటి? **ఆయన మిమ్మల్ని లాంచ్ చేయాలి అనుకోలేదా?**

లక్ష్మణ్ వచ్చి నాకు ఈ కథ చెప్పగానే మొదట నాన్నగారికే చెప్పాను. ఆయ నకు కూడా కథ బాగా నచ్చింది. నేను నా మొదటి సినిమా బయట బ్యానర్‌లో చేయాలని ముందునుంచే అనుకున్నాను.

**మీకు ఏ జోనర్ సినిమాలు ఇష్టం?**

నాకు రొమాంటిక్ కామెడీ సినిమాలు చూడడం ఇష్టం. కానీ చేయడం మాత్రం అన్ని రకాల సినిమాలు చేయాలనుంది.

దీనికంటే ముందు ప్రారంభించిన మీ సినిమా ఆగిపోయింది కదా?

అవును పవన్ సాధినేని గారు దర్శకుడు. ఆ కథ కూడా చాలా బాగుంటుంది. అది అమెరికాలో కొన్ని రోజులు చిత్రీకరణ చేయాల్సి ఉంది. కానీ ఆ సమయంలోనే కరోనా రావడంతో అప్పుడు ఆ చిత్రాన్ని పక్కన పెట్టాల్సి వచ్చింది.

**మీ తదుపరి సినిమా గురించి చెప్పండి?**

నేను స్టూడెంట్ అనే ఒక థ్రిల్లర్ మూవీ చేస్తున్నాను. ఇప్పటికే చిత్రీకరణ కూడా పూర్తియింది.

**గాడ్ ఫాదర్,ది ఘోస్ట్ సినిమాలతో పాటు మీ చిత్రం విడుదల కావడం ఎలా ఉంది?**

అలాంటి పెద్ద సినిమాలతో పాటు విడుదల కావడం కొంచెం ఆందోళనగానే ఉంది. అదే సమయంలో చిరంజీవి గారు, నాగార్జున గారి పక్కన నా పోస్టర్ చూసుకోవచ్చు అనే ఆనందం కూడా ఉంది.

**సితార బ్యానర్ గురించి చెప్పండి?**

చాలా పెద్ద బ్యానర్. మంచి విలువలున్న బ్యానర్. అందరినీ చాలా బాగా చూసుకుంటారు. అందరికీ గౌరవం ఇస్తారు.

**మీ అన్నయ్యతో కలిసి నటించే అవకాశముందా?**

మంచి కథ. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు లభిస్తే కచ్చితంగా ఇద్దరు కలిసి నటిస్తాం.

**మీ డ్రీమ్ రోల్ ఏంటీ?**

అలా ప్రత్యేకంగా ఏం లేదు. అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. కానీ రాజమౌళి గారి సినిమాలో నటించాలనుంది.

**మీ అభిమాన హీరో ఎవరు?**

వెంకటేష్ గారు. చిన్నప్పటి నుంచి నేను వెంకటేష్ గారి సినిమాలు ఎక్కువ చూసేవాడిని.

# కంప్లీట్ మాస్ యాక్షన్ మూవీ 'ది ఘోస్ట్'



కింగ్ అక్కినేని నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుల భారీ అంచనాల యాక్షన్ థ్రిల్లర్ ది ఘోస్ట్'. పవర్ ఫుల్ ఇంటర్ పోల్ ఆఫీసర్‌గా ఈ చిత్రంలో కనిపించబో తున్నారు నాగార్జున. సోనాల్ చౌహాన్ కథానాయిక. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి, నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యాన ర్స్‌పై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కుర్ రామ్ మో హన్ రావు, శరత్ మరార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. భారీఅంచనాలున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబరు 5న ప్రపంచవ్యాప్తంగా థయేటర్లలోకి రానున్న నేపథ్యంలో నిర్మా తలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు విలేకరుల సమా వేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

**ది ఘోస్ట్ గురించి చెప్పండి?**

**నిర్మాత పుస్కుర్ రామ్ మోహన్ రావు:** దసరా కానుకగా అక్టోబరు 5న ది ఘోస్ట్ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నాం. ప్రవీణ్ సత్తారు గారి స్టయిలీష్ మేకింగ్‌లో నాగార్జున గారు ఇందులో మునుపెన్నడూ లేని సరికొత్త యాక్షన్ స్లీక్ లుక్‌లో కనిపిస్తారు. గ్రేట్ ఫ్యామిలీ ఎమోషన్ ఉన్న కంప్లీట్ మాస్ మూవీఇది. స్క్రీన్‌నుంచి ఒక్క సెకన్‌కూడా చూపుతిప్పుకోలేం అన్నారు.

**దసరా నాడే చిరంజీవి గారి గాడ్ ఫాదర్ కూడా ఉంది కదా, ఆ రోజు ది ఘోస్ట్ విడుదల చేయడానికి కారణం?**

**నిర్మాత పుస్కుర్ రామ్ మోహన్ రావు:** సంక్రాంతిలానే దసరా కూడా సినిమా పండుగ. రెండు పెద్ద సినిమాలు రావడం ప్రేక్షకులకు సినిమా పండుగలా ఉంటుంది. అలాగే నాగార్జునగారి ట్రెండ్ సెట్టర్ శివసినిమా కూడా అక్టోబర్ 5విడుదలైంది. ఆసెంటిమెంట్‌తోఅక్టోబర్ 5న విడుదల చేస్తున్నామన్నారు.

**మీ నాన్న గారికి ది ఘోస్ట్ సెంటిమెంట్ మూవీ కదా?**

**నిర్మాత సునీల్ నారంగ్:** అవును. నాన్న గారితో ఉన్న అనుబంధంతో నాగార్జున గారు కాల్‌షీట్‌లు ఇచ్చారు. అందుకు నాగార్జున గారికి కృతజ్ఞతలు. నాన్న గారి పుట్టిన రోజే ఈ సినిమాని అనౌన్స్ చేశాం. దర్శకుడు ప్రవీణ్ సత్తారు చాలా అద్భుతంగా తీశారన్నారు.

**రెండు సినిమాలు ఒకే రోజు రావడం వల్ల థియేటర్ల సమస్య వస్తుందా? గాడ్ ఫాదర్ కూడా మీరే రిలీజ్ చేస్తున్నారు కదా?**

**సునీల్ నారంగ్:** థియేటర్ల సమస్యరాదు. ఏ సినిమాకి ఎన్ని థియేటర్లు అవసరమో దాని ప్రకారం థియేటర్లు ఉంటాయి.

**ది ఘోస్ట్‌కి బడ్జెట్ ఎక్కువయిందని చెప్పారు..కారణం?**

**పుస్కుర్ రామ్ మోహన్ రావు:** కొవిడ్ ఒకకారణం. దీనితోపాటు సినిమా జరుగుతున్న క్రమంలోసినిమాకి ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టాలని మాకే అని పించింది. థియేటర్ ప్రేక్షకులని అలరించేలా యాక్షన్ సీక్వెన్స్‌లని డిజైన్ చేశాం.

**టిక్కెట్ రేట్లు ఎలా ఉండబోతునాయి?**

**సునీల్ నారంగ్:** మల్టీప్లెక్స్‌లో రూ.200-250, సైడ్ థియేటర్లలో రూ.150గా పెట్టాం. ఎంఎంబి తప్పితే ఎక్కడా 200 దాటి పెట్టలేదు. మిడిల్ క్లాస్ లేకపోతే సినిమా ఇండస్ట్రీ లేదు. మధ్యతరగతి ప్రేక్షకులే ఎనభైశాతం సినిమా చేస్తారనన్నారు.

**ప్రేక్షకులు థియేటర్‌కి రావడం తగ్గింది కదా..దీనికి కారణం ఏమని భావిస్తున్నారు?**

**సునీల్ నారంగ్:** ప్రేక్షకులు ఓటిటికి అలవాటు పడ్డారు. ఈ మధ్య వచ్చిన కృష్ణ వ్రింద విహారి చాలా బావుంది. నిజానికి యాభై రోజుల సినిమా అది. అయితే మరో వారం రోజుల్లో ఓటిటి వచ్చేస్తుందనే ఆలోచన ప్రేక్షకుల్లో వచ్చేస్తుంది. ఓటిటిని నియంత్రించాలనే చర్చలు జరుగుతున్నాయన్నారు.

**కొవిడ్ తర్వాత కథల విషయంలో ప్రేక్షకుల అభిరుచి మారిందని భావిస్తున్నారా?**

**పుస్కుర్ రామ్ మోహన్ రావు:** అవును. ఇప్పుడు ప్రేక్షకులు వరల్డ్ సినిమాకి అలవాటు పడ్డారు. అన్ని భాషల చిత్రాలు చూస్తున్నారు. కథ చెప్పే విధానమే మారిపోయిందిప్పుడు. హీరో అంటే ఒకప్పుడు మంచివాడు. కానీ ఇప్పుడు ఒక విలన్‌ని కూడా హీరోగా చూస్తున్నారు. పాత్రని అందులో ఉంటే వైవిధ్యాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇప్పుడు మేము చేయబోయే కథలు కూడా ఇంతే వైవిధ్యంగా ఉండేలా చూసుకుంటున్నామన్నారు.

**కొత్త సినిమాల గురించి?**

ప్రిన్స్ సినిమా దీపావళికి విడుదలవుతుంది. సందీప్ కిషన్, సుధీర్ బాబు సినిమాలు ఉన్నాయి. శేఖర్ కమ్ముల ధనుష్ సినిమా త్వరలో సెట్స్‌పైకి తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నాం. అలాగే వెంకటేష్ గారితో ఒక సినిమా ఉంటుంది.

# 'అభిరామ్' చిత్రంలోని 'సైదులా సైదులా' పాటను బిగ్ హిట్ చేసిన ప్రేక్షకులకు దసరా శుభాకాంక్షలు: నిర్మాత జింకా శ్రీనివాసులు



లెజెండరీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై యష్ రాజ్, నాంది సినిమా ఫేమ్ నవిమి గాయక్ జంటగా రామకృష్ణార్జున్ దర్శకత్వంలో జింకా శ్రీనివాసులు నిర్మించిన చిత్రం"అభిరామ్" అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంనుండి ఈ మధ్యే యుట్యూబ్‌లో విడుదల చేసిన "సైదులో సైదులా ఆ నంగనాచి పిల్ల-ఓ సైదులో సైదు లా నా గుండె గుంజుకెళ్లె' లిరికల్ సాంగ్‌కు ఆడియన్స్ నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేసి ప్రేక్షకులకు దసరా శుభాకాంలు తెలిపారు. ఈ చిత్రంఒలని పాటలను టిప్స్ ఆడియో ద్వారా విడుదల చేయడానికి ముందుకు వచ్చిన టిప్స్ మ్యూజిక్ వారికి ధన్యవాదాలు తెలిపారు చిత్ర మేకర్స్. చుట్టు చుట్టు పట్టి చీరను కట్టి-చుట్ట కట్టి గుండె కొంగున చుట్టి... ఈ లిరికల్ సాంగ్ చూస్తుంటే యూత్‌కు కిక్కెంచేలా చాలా హుషారుగా ఉన్న ఈ పాటకు సాగర్ నారాయణ లిరిక్స్ అందించగా మీనాక్షి భుజంగ్ అద్భుతమైన సంగీతం అందించారు. ఉమా నేహా, సింహాలు చాలా చక్కగా ఆలపించిన ఈ పాటకు డ్యాన్స్ మాస్టర్ చంద్రకిరణ్ హీరో హీరోయిన్స్‌తో చక్కటి నృత్యంచేయించారు. జగదీశ్ కొమరి సినిమాటోగ్రఫీ, మార్తాండ్ కె.వెంకటేష్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టిప్స్ ఆడియో మ్యూజిక్ ద్వారా విడుదలైన పాటలు మ్యూజిక్ లవర్స్ అందరినీ కచ్చితంగా అలరిస్తాయి. లవ్ యాక్షన్ కామెడీ సెంటిమెంట్ కలయికతో ఒక వినూత్న కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. ప్రేక్షకులందరికీ ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు మేకర్స్. యష్ రాజ్, నవిమిగాయక్, శివబాలాజీ, నవీన్‌రెడ్డి, బాహుబలి ప్రభాకర్, రఘు బాబు, కాదంబరి కిరణ్, అన్నపూర్ణమ్మ, తులసి, వై.విజయ, సుమన్‌శెట్టి, విజయ రంగానాత్, గౌతంరాజు, జబర్దస్త్ శేషు, కిశోర్‌దాస్ నటిస్తున్నారు.

# 'సీతారామపురంలో ఒక ప్రేమ జంట' ట్రైలర్ లాంచ్



శ్రీ ధనలక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై వినయ్ బాబు దర్శకత్వంలో బీసు చందర్ గౌడ్ నిర్మించిన చిత్రం సీతారామపురంలో ఒక ప్రేమ జంట. రణదీర్, నందిని హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు లాంచ్ చేశారు.

అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ సీతారామపురంలో ఒక ప్రేమ జంట టైటిల్‌తో పాటు ట్రైలర్ కూడా చాలా బాగుంది. హీరో హీరోయిన్ల జంట చూడముచ్చటగా ఉంది. ట్రైలర్ చూస్తుంటే దర్శకుడి ప్రతిభ ఏంటో అర్థమైంది. ఈ చిత్రం ఘన విజయం సాధించి సినిమా కు పనిచేసిన ప్రతి ఒక్కరికీ మంచి పేరు రావాలని కోరు కుంటున్నా అన్నారు.

దర్శకుడు వినయ్ బాబు మాట్లాడుతూ, మా చిత్రం ట్రైలర్ దిల్ రాజు గారి చేతుల మీదుగా లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉంది. ట్రైలర్ నచ్చి మా చిత్రం యూనిట్ ప్రశంసించారు. ఆదిత్య మూజిక్ ద్వారా ట్రైలర్ మార్కెట్‌లోకి వచ్చింది. త్వరలోనే సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం. నిజాయితీగా ప్రేమించుకున్న ప్రతి యువతీ యువకులు చూడాల్సిన చిత్రమని అన్నారు.

నిర్మాత బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చూడాల్సిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సీతారామపురంలో ఒక ప్రేమజంట. ఈచిత్రంతో రణధీర్ హీరోగా పరిచయం అవుతున్నాడు. నందిని హీరోయిన్‌గా నటించింది. మా చిత్రం ట్రైలర్ రిలీజ్ చేసిన దిల్‌రాజుగారికి ధన్యవాదాలు.

త్వరలో సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

సుమన్, సూర్య, అమిత్ తివారీ, చంద్రకాంత్, భాష, నిట్టల్, బిహెచ్‌ఇఎల్ ప్రసాద్, మిర్చి మాధవి, సంధ్యారాణి, సుష్మా, పరిమళ తదితరులు నటించిన ఈ చిత్రానికి డిఒపి: విజయ్ కుమార్, ఎడిటింగ్: నందమూరి హరి, ఎన్‌టిఆర్, ఫైట్స్: రామ్ సుంకర, పాటలు: సుద్దాల అశోక్ తేజ, డాడీ శ్రీనివాస్, అభినయ శ్రీనివాస్, సంగీతం: ఎస్‌ఎస్ నివాస్, కొరియోగ్రఫీ: అజయ్ శివ శంకర, గణేష్, మహేష్. పిఆర్‌వో: చందు రమేష్, నిర్మాత: బీసు చందర్ గౌడ్, రచన, దర్శకత్వం: వినయ్ బాబు.

# రొరి మూవీ టీజర్ విడుదల



భద్రం బీకేర్ ఫుల్ బ్రదర్ సినిమాతో అందరికి సుపరిచితుడైన చరణ్ హీరోగా కరిష్మా హీరోయిన్‌గా చరణ్ రొరి దర్శకత్వం చేస్తూ నిర్మిస్తున్న చిత్రం రొరి. ఈ చిత్రాన్ని సిటిఎఫ్ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్తిస్తున్నారు. ఈ చిత్రంలో లెజెండ్ కొటి శ్రీనివా సరావు, జయప్రకాష్, దేవి ప్రసాద్ లాంటి ప్యాడింగ్ నటీనటులతో అత్యంత భారీగా తెరకెక్కించారు. భీమ్స్ సెసిరొలియో సంగీ తాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకత్వం చేస్తూ హీరోగా నటిస్తున్నారు చరణ్ రొరి. ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలు కూడా చరణ్ చూసుకుంటున్నారు. రొరి చిత్రం యొక్క టీజర్ విడుదలయ్యింది. ఫుల్‌యాక్షన్ విజువల్స్‌తో రొమాంటిక్ ఎంటర్‌టై నర్‌గా ఆకట్టుకుంది. చరణ్ ఓ విభిన్న పాత్రలో నటిం చాడు. అంతేకాకుండా టీజర్‌లో ఓ ఇన్విస్టిగేషన్ చేసే ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ అనిపించింది. గెటప్ కూడా కామన్ పర్సన్‌గా యాక్షన్ చేస్తూ ఇటీవల సీతారామం సినిమా చేసిన లొకేషన్స్‌లో యాక్షన్ సీన్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చరణ్ రొరి మాట్లాడుతూ, ఈ చిత్రం మొదటి లుక్ టీజర్‌ని విడుదల చేశాము. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ కథ విషయానికి వస్తే హైదరాబాద్ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ ఓ కుర్రాడి కథ, అనుకోని పరిస్థితుల్లో ఆ కుర్రాడు పాకిస్థాన్‌కి వెళ్లాల్సి వచ్చింది. అక్కడ కొంత మంది హిందువులని కలిసి వారి కష్టాలు తెలుసుకుని వారితో ఇండియాకి క్షేమంగా వచ్చాడా లేదా అనేది ఈ చిత్రం కథ. అసలు హైదరాబాద్‌కి, పాకిస్థాన్‌కి మధ్య ఏంటి సంబంధం అనేది ఈ చిత్రంలో ఇంట్రస్టింగ్‌పాయింట్. ఈ చిత్రకథనం ఆద్యంతం ఉత్కంఠభరింతం గా ఉంటుంది. త్వరలో విడుదల తేదీని తెలియచేస్తాము అని అన్నారు.

**నటీనటులు:** చరణ్ రొరి, కరిష్మా, కోటా శ్రీనివాసరావు, జయప్రకాష్; దేవి ప్ర సాద్, కాదంబరి కిరణ్ కుమార్, సూర్య, ముఖ్తార్ఖాన్, బ్యాంక్ సూర్య, చరణ్ దీప్, ఫణికాంత్, వేణుగోపాల్, ప్రసన్న, రవిప్రకాష్, ఆలీ రెజా, సమ్మెట గాం ధీ, రాజశేఖర్‌తదితరులు. మ్యూజిక్: భీమ్స్ సెసిరొలియో, ఫోటోగ్రఫీ: ధాశరది శివేంద్ర, ఎడిటర్: కార్తిక్ శ్రీనివాస్, ఆర్ట్: హరిక పొట్ట, నిర్మాత, దర్శకత్వం: చరణ్ రొరి.





## మరింతగా అంతరిక్ష పరిశోధనలు

- విజ్ఞాన ఫలాలను ఇంకా అందుకోవాలి
- తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి
- శ్రీహరికోటలో ఘనంగా అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 4 ప్రభాతవార్త:** అంతరిక్ష విజయాలు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, అవి ఎప్పటికీ ఆగిపోనివని తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి తెలిపారు. మంగళవారం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్షం స్థిరత్వం అనే నినాదంతో ఈ సారి ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష వారోత్సవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరిశోధనలు ఎప్పటికప్పుడు భావితరాలకు అందించాలన్నదే శాస్త్రవేత్తల ఉద్దేశ్యమన్నారు. గతానికి ఇప్పటికి ఉన్న పరిశోధనల లక్ష్యాలను వివరించారు. ప్రపంచం అభివృద్ధి సాధించాలంటే ఎప్పటికప్పుడు ఉపగ్రహాలు ఉపయోగపడుతున్నాయని అన్నారు. అంతరిక్షం నుంచే ఉపగ్రహాలు సేవలు అందిస్తున్నాయని, ఈ పరిశోధనలు ఎప్పుడూ ఆగిపోకుండా కొనసాగాలని ఆకాంక్షించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ శ్రీహరికోట ఆధ్వర్యంలో ఈ సారి జరుగుతున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను గురించి వివరించారు. షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఆర్.సెంథిల్‌కుమార్, మరో డిప్యూటీ డైరెక్టర్, స్థానిక కార్యక్రమాల నిర్వాహకులు ఎస్.రఘురామ్ తదితరులు మాట్లాడారు. షార్‌లోని పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, ఎస్ఎఎంసీ సభ్యులు, జేసీఎం లీడర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్స్‌లో 820 మంది అక్రమ మార్గాల్లో హాజరు

## ఢిల్లీ కోర్టుకు వెల్లడించిన సిబిఐ

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** దేశ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఐఐటిల్లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో పలువురు అభ్యర్థులు రష్యన్ హ్యాకర్ సహకారంతో పరీక్ష రాశారు. ఈ ప్రవేశ పరీక్షలో 820 మంది అనుచిత మార్గంలో హాజరయ్యారని ప్రాథమికంగా తెలిసింది. ఈ విషయాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఢిల్లీ కోర్టుకు వెల్లడించింది. అయితే ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ హ్యాకర్ మిఖాయిల్ షార్గిన్‌కు కోర్టు రెండు రోజుల కస్టడీ విధించింది. గత యేడాది సెప్టెంబర్‌లో ఆన్‌లైన్ వేదికగా జరిగిన జెఇఇ మెయిన్స్‌కు 9 లక్షల మంది హాజరయ్యారు. ఆ పరీక్షను నిర్దేశిత కేంద్రాల్లో నిర్వహించారు. కానీ మిఖాయిల్ పరీక్షా కేంద్రంలోని కంప్యూటర్లను హ్యాక్ చేయడం ద్వారా విద్యార్థుల అసోసియేట్స్ వాటిని వాడటానికి వీలు కలిగింది. దాంతో ఆ అసోసియేట్స్ వేరే ప్రాంతంలో ఉండి ప్రశ్నలను పరిష్కరించేలా అవకాశం ఏర్పడిందని సిబిఐ దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటివరకు 24 మంది అరెస్టయ్యారు. ఈ రష్యన్ హ్యాకర్‌ను నిన్న ఢిల్లీలో అరెస్టు చేశారు. అతడు విచారణకు సహకరించడంలేదని దర్యాప్తు సంస్థ కోర్టుకు వెల్లడించింది. అతడు ప్రొఫెషనల్ హ్యాకర్. అతడు ఇలియోన్ సాఫ్ట్‌వేర్‌లోకి చొచ్చుకొచ్చాడు అని తెలిపింది. సిబిఐ తన ఎలక్ట్రానిక్ పరికరాలను తెరవాలని కోరుకుంటే అది తన సమక్షంలోనే జరగాలని మిఖాయిల్ కోర్టును కోరాడు. మరోపక్క అతడు తన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు వెల్లడించేలా ఆదేశాలు ఇవ్వాలని సిబిఐ కోరింది. హర్యానాలోని సోనెపట్‌కు చెందిన పరీక్షా కేంద్రంలో జరిగిన పరీక్షలో హ్యాకింగ్ జరిగినట్లు విచారణను బట్టి తెలుస్తోంది. ప్రాథమికంగా 20 మంది విద్యార్థులపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం. వారు మూడేళ్లపాటు ఈ ప్రవేశపరీక్షకు హాజరుకాకుండా నిషేధం విధించారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. అలాగే ఇందులో అనేక మంది విదేశాయుల పాత్ర ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



## క్రిటికల్‌కేర్ యూనిట్‌లో ములాయంసింగ్

**గురుగ్రామ్, అక్టోబరు 4:** కేంద్ర మాజీ మంత్రి, యుపి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్యపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. ఆయన్ను గురుగ్రామ్‌మెదాంత ఆసుపత్రిలో క్రిటికల్‌కేర్ యూనిట్ లోనే ఉంచి చికిత్సలు అందిస్తున్నారు. 82 ఏళ్ల యాదవ్ మరో నాలుగురోజులపాటు క్రిటికల్‌కేర్ యూనిట్‌లోనే ఉంటారని చెపుతున్నారు. సీనియర్ వైద్యనిపుణుల పర్యవేక్షణలో ములాయంకు చికిత్సలు అందుతున్నాయని మెదాంత వెల్లడించింది. ఆయన ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆసుపత్రి యాజమాన్యం బులిటెన్ వెలువరిస్తోందని సమాజ్ వాదీపార్టీ తన అధికారిక సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. ఆయన సత్వరమే కోలుకోవాలని పార్టీ ఆకాంక్షించింది.

## దేశవ్యాప్తంగా 105 కేంద్రాల్లో సిబిఐ ఆపరేషన్ చక్ర

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ దేశవ్యాప్తంగా 105 కేంద్రాల్లో ఏకకాలంలో దాడులు సోదాలునిర్వహించింది. ఆపరేషన్ చక్రపేరిట సైబర్ నేరగాల్లపై నిఘా పెంచిన దర్యాప్తుసంస్థ దేశవ్యాప్తంగా మొత్తం 105 కేంద్రాల్లో దాడులు సోదాలుచేసినట్లు తేలింది. ఆయా రాష్ట్రాల పోలీసుల సహకారంతోను, కేంద్రపాలితప్రాంతాల్లో కూడా ఈ దాడులునిర్వహించింది. సిబిఐ ఆధ్వర్యంలో 87 ప్రాంతాల్లో సోదాలునిర్వహిస్తే 18 ప్రాంతాల్లో రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల పోలీసులు ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి. ఈ దాడులు సోదాల తర్వాత 300 మంది అనుమానితులపై నిఘా పెంచారు. అండమాన్ నికోబార్‌ప్రాంతంలో నాలుగు కేంద్రాలు, ఢిల్లీలో ఐదు, ఛండీఘర్‌లో మూడు, పంజాబ్; కర్ణాటక, అస్సాంలలో రెండేసి కేంద్రాల్లో సోదాలు నిర్వహించినట్లు స్థానికఅధికారులు తెలిపారు. పూణె, అహ్మదాబాద్ నగరాల్లోని రెండు కాల్‌సెంటర్లు అమెరికా పౌరులను టార్గెట్‌గాచేసుకుని సైబర్‌నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా సిబిఐ అమెరికా దర్యాప్తుసంస్థ ఎఫ్‌బిఐకి కూడా చర్యలకు ఆదేశించింది. రాజస్థాన్‌లో ఒక స్థావరంపై దాడిచేసి సోదాలునిర్వమించిన సిబిఐ 1.5 కోట్లనగదు, కిలోన్నర బంగారాన్ని స్వాధీనంచేసుకున్నట్లు తేల్చింది. ఇంటర్‌పోల్, ఎఫ్‌బిఐ, రాయల్ కెనడియన్ మౌంటెన్‌పోలీస్, ఆస్ట్రేలియన్ ఫెడరల్‌పోలీస్‌లనుంచి వచ్చిన నిర్దిష్టమైన సమాచారంమేరకే ఈ దాడులునిర్వహించినట్లు సిబిఐ దికారులు తెలిపారు.

## రష్యా చట్టసభల్లో ఆక్రమిత ప్రాంతాల విలీనం ఆమోదం



**మాస్కో, అక్టోబరు 4:** రష్యా పార్లమెంటు ఎగువసభలో నాలుగు ఉక్రెయిన్‌ప్రాంతాలను రష్యాలో విలీనంచేసుకోవడాన్ని ఆమోదించింది. ఉక్రెయిన్‌నుంచి స్వాదీనంచేసుకున్న ఈ ప్రాంతాలను రష్యా భూభాగంకిందపరిగణించేందుకు పార్లమెంటు ఎగువసభ ఆమోదం తెలిపింది. ఫెడరేషన్ మండలి ఏకగ్రీవంగా డోనెట్స్క్, లుహాన్స్క్, ఖెర్సన్; జపోరిఝిజియా ప్రాంతాలను రష్యా పరిధిలోకి వస్తున్నట్లు ప్రకటించింది. రష్యా దిగువసభ డ్యూమాలో కూడా ఇదే తరహా ఓటింగ్‌జరిగి ఆమోదం పొందినసంగతి తెలిసిందే. ఈ ఆమోదం పత్రాలు రష్యా అద్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు వెళతాయి. రెండుసభల ఆమోదాన్ని రష్యా అధ్యక్షుడు ఆమోదించి తుది సంతకం చేస్తారు. దీనితో నాలుగు ప్రాంతాలను ఉక్రెయిన్‌నుంచి రష్యాలో విలీనంచేసుకున్నట్లు అవుతుంది. ఈ నాలుగుప్రాంతాలు ఉక్రెయిన్‌ను అంతర్జాతీయంగా గుర్తించిన భౌగోళిక ప్రాంతంలో 18శాతంవరకూ ఉన్నాయి. రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో రిఫరెండమ్ నిర్వహించినట్లు ప్రకటించింది. ఈ అభిప్రాయసేకరణలో ప్రజలు రష్యాలో విలీనం అయ్యేందుకే ఆసక్తిచూపించినట్లు రష్యా ప్రకటించింది. అయితే పశ్చిమదేశాలు, ఉక్రెయిన్ దేశాలు మాత్రం అంతర్జాతీయ చట్టాలను రష్యా ఉల్లంఘించిందని, ఎంతమాత్రం ఆచరణీయం, ఆమోదయోగ్యం కానేకాదని ప్రకటించాయి. ఆక్రమిత ప్రాంతాల విలీనాన్ని ఎప్పటికీ గుర్తించబోమని యూరోపియన్ యూనియన్‌దేశాలు, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఆటోపైకి దూసుకువెళ్లిన ట్రక్కు పదిమంది మృతి, మరో ఏడుగురికి గాయాలు

**అహ్మదాబాద్, అక్టోబరు 4:** గుజరాత్‌లో ని వదోదరలో జరిగిన రోడ్డుప్రమాదంలో పది మంది మృతిచెందారు. రోడ్డుపైనే ప్రయాణిస్తున్న ఆటోపైకి ట్రక్కు దూసుకుపోవడంతో అక్కడికక్కడే పదిమంది చనిపోయారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వదోదర నగరంలోని ఎయిర్‌ఫోర్స్ దర్జీపుర సమీపంలో ఒక ట్రక్కు, ఆటో ఢీకొన్నాయి. ట్రక్కు ఆటోను ఢీకొట్టిన తర్వాత ట్రైలర్ ఎయిర్‌ఫోర్స్ కాంపౌడ్ గోడను ఢీకొట్టింది. జాతీయ రహదారి నంబరు 48పై దర్జీపురా ఎయిర్‌ఫోర్స్ కాంప్లెక్స్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పదిమంది చనిపోయారు. మరో ఏడుగురు గాయపడ్డారు. ట్రక్కుఢీకొనడంతో ఆటో తక్కుతుక్కు అయిపోయింది. ఈ ప్రమాదం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందిస్థానికప్రజలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. అగ్నిమాపక దళం, ఎయిర్‌ఫోర్స్ బృందంట్రైలర్‌ను కట్‌చేసి మృతదేహాలు వెలికితీసారు. ఈప్రమాదంతో హైవేపై ఎక్కువ సేపు ట్రాఫిక్ జామ్ అయింది.



ప్రమాదంపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు క్షతగాత్రులకు ప్రధాని మోడీ సానుభూతి ప్రకటించారు. వడోదర జిల్లాలోజరిగినప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ప్రధానిమోడీ తన ట్వీట్‌లో ఆకాంక్షించారు.

## మహారాష్ట్ర, బీహార్ రాజకీయనేతలకు ఉప ఎన్నికల సవాళ్లు



**రాయ్‌పూర్, అక్టోబరు 4:** దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు నిర్వహించనున్న ఉప ఎన్నికలు ఆరాష్ట్రాల్లోని అదికార పార్టీలకు సవాల్‌గా మారుతున్నాయి. ఒకటి, రెండునియోజకవర్గాలకేపరిమితం అయినా కూడా ఈ ఉప ఎన్నికలు ఆ రాష్ట్రాల్లోని అదికార నేతలకు ప్రతిష్టాత్మకమే అవుతుంది. ఇటీవలే అధికార మార్పిడితో ముఖ్యమంత్రి పదవులు చేపట్టిన మహారాష్ట్రలోని ఏకనాథ్‌షిండే, బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌లకు ఈ ఉప ఎన్నికలు అత్యంత కీలకమేనని చెప్పాలి. ఎందుకంటే బిజెపికి గుడ్‌బై చెప్పి మహాకూటమి సాయంతో బీహార్‌లో నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపడితే మహారాష్ట్రలో ఎంవిఎ కూటమిని చీల్చి శివసేన వర్గాన్ని విభజించి తన వర్గాన్ని బిజెపికి మద్దతుతో అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే పదవిలోకి వచ్చారు. పేరుకే ఆయన సిఎం అయినా పాలన పగ్గాలు మొత్తం బిజెపిచేతుల్లోనే ఉంటాయన్నది తెలిసిందే. అందువల్ల ఇపుడు రాష్ట్రంలో ఏకైక స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. ఈ ఎన్నికకూడా అటు ఉద్ధవ్‌థాకరే, ఇటు షిండే వర్గాలకు కీలకం. ఎటూ అధికారం అండ ఉన్నందున ఎన్నికల్లో గెలవడం పెద్ద మార్పేమీ కాకపోయినా రాజకీయ పక్షాలకు ఈ ఎన్నికలు కీలకం అవుతున్నాయి. ఉప ఎన్నికలను నవంబరు 3 న నిర్వహిస్తోంది. బీహార్, మహారాష్ట్రతో పాటు ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, అదేవిధంగా తెలంగాణలోని మునుగోడు, నల్లగొండ స్థానాలకు, ఒడిశాలోని ఎస్సీ సీటు ధామ్‌నగర్, హర్యానాలోని ఆదంపూర్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. బీహార్, మహారాష్ట్రల్లో రెండు, ఒక స్థానానికి ఉప ఎన్నికల జరగనుంది. జెడియు నేత బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ బిజెపికి బ్రేకప్ చెప్పినతర్వాత అక్కడి మొకమ్మ, గోపాల్‌గంజ్ స్థానాలకు ఉప ఎన్నికలకు వెళ్లనున్నాయి. ఇక మహారాష్ట్రలో శివసేనపై తిరుగుబాటు చేసి ముఖ్యమంత్రి పదవిని అధిష్టించిన ఏక్‌నాథ్‌షిండే నియోజకవర్గం తూర్పు అంధేరి స్థానం ఖాళీ అయింది. బీహార్‌లో జెడియు, ఆర్జెడి మరోవైపు కాంగ్రెస్, ఇతర పార్టీలు కలిసి మహాకూటమిగా వెలిశాయి. దాంతో ఇక్కడ రెండు స్థానాల్లో ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఉప ఎన్నికలకు గాను ఎన్నికల కమిషన్ నామినేషన్‌ల పర్వం అక్టోబర్ 7 ను ప్రారంభమవుతుంది. అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 17వరకు గడువు ఉంటుంది. నవంబర్ 3న ఉప ఎన్నికలు జరగనుండగా నవంబర్ 6న ఫలితాలు ప్రకటిస్తారు. ఆర్జేడి ఎమ్మెల్యే అనంత్‌సింగ్‌పై క్రిమినల్ కేసు నమోదు కావడంతో పార్టీ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడంతో మొకమ్మా సీటు ఖాళీ అయింది. ఇక గోపాల్‌గంజ్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్ సింగ్ మరణంతో అక్కడి స్థానానికి కూడా ఉప ఎన్నికల అవసరమయింది. మొకమ్మా ఆర్జేడికి పెట్టనికోట. అదేవిధంగా బిజెపి గోపాల్‌గంజ్‌సీటును వరుసగా నాలుగు సార్లు గెలుచుకుంది.

ఇక తూర్పు అంధేరి నియోజకవర్గం శివసేన ఎమ్మెల్యే రమేష్ లట్కే ఈ యేడాది మే నెలలో దుబాయ్‌లో గుండెపోటుతో కన్నుమూసారు. దాంతో అక్కడి స్థానం భర్తీ చేయాల్సి ఉంది. రమేష్ లట్కే ప్రాతినిథ్యం వహించిన స్థానానికి ఆయన భార్య రుతుజను ఉప ఎన్నిల్లో పోటీ చేయిం చాలని శివసేన అనుకుంటుండగా మాజీ కార్పొ రేటర్ ముర్జీ పటేల్‌ను పోటీకి నిటబెట్టాలని బిజెపి ప్రయత్నిస్తున్నది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1960, మృతులు 7

### దేశంలో మొత్తం కరోనా బాధితులు4,45,99,466

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1960 కేసులు నమోదయ్యాయి. 7 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,99,466కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,36,152 మంది కోలుకోగా 34,598 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,716కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,22,432కి చేరగా,79,71,346మంది వరకు కోలుకున్నారు.1,48,347మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,08,617కి చేరింది.

## వైరస్ అలికిడితో ప్రజల్లో అలజడి

### ప్రపంచంలో 62.38 కోట్లకు బాధితులు

### 65.55 లక్షలమంది మృతులు

**జెనీవా, అక్టోబరు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతోపాటు సీరియస్ కేసులు కూడా కొంతమేర కలవరం పుట్టిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 62.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.55 లక్షలమంది చనిపోయారు. మరో 39,345 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.40 కోట్లమందివరకూ ఉంటే మరో 1.32 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 22.78 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.21 లక్షలమంది చనిపోయారు. మరో 9323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.65 కోట్లమంది వైరస్‌బారినపడి 15.40 లక్షలమంది చనిపోయారు. 7978 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.63 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 14.80 లక్షలమంది చనిపోయారు. 10703 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## ఆర్మీలో చేరిన రెండు లక్షలమంది పౌరులు

### అందరికీ ఆరుశిక్షణా కేంద్రాల్లో తర్ఫీదు

### రష్యా రక్షణమంత్రి సెర్గేయి షోయిగు

**మాస్కో, అక్టోబరు 4:** రష్యాపౌరులనుంచి కుటుంబానికి ఇద్దరుచొప్పున సైనికులుగా రావాలని అద్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఇచ్చిన పిలుపుమేరకు ఇప్పటివరకూ రెండులక్షలమందికిపైగా పౌరులు సైన్యంలో చేరారని రక్షణ మంత్రి సెర్గెయి షోయిగు తెలిపారు. గతనెల 21వ తేదీ అధ్యక్షుడు పుతిన్ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజువరూ రెండులక్షలమంది పౌరులు ఆర్మీలోప్రవేశించారని ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌లో మాస్కోదళాలను మరింతపెంచడంకోసమే రష్యా పౌరులనుంచి ఆర్మీలోకి రావాలని పుతిన్ ఆంక్షలు ప్రకటించారు. ఈ సమీకరణ పాక్షికమేనని, మూడులక్షలమందికిపైగా ఆర్మీలో నియమించుకునే లక్ష్యంతో ఉన్నట్లు రష్యా రక్షణరంగం ప్రకటించింది. కొత్తగా సైన్యంలోచేరినవారికి 80 శిక్షణ మైదానాల్లో ఆరు శిక్షణా కేంద్రాల్లో తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. సైనికసమీకరణపై రష్యాలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం అయ్యాయి.

# తిరుమల బ్రహ్మోత్సవాలు



## అశ్వంపై శ్రీనివాసుడి కల్కిఅవతారం

**తిరుమల,అక్టోబర్4 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న సాలకట్ల వార్షికబ్రహ్మోత్సవాల్లో చివరివాహనం మంగళవారంరాత్రి అశ్వవాహనంపై కల్కిఅలంకారంలోభక్తులను కటాక్షించాడు. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ ,ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. శ్రీహరి శ్రీనివాసుడై ఈ లోకంలో వేంకటాచలం చేరి అక్కడ నుంచి పద్మావతిదేవిని పెళ్ళాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. దేవుడి రథాన్ని లాగేవి గుర్రాలే. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు ,టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## మోక్షప్రదాయకం దేవదేవుని దివ్యరథం గోవిందనామస్మరణలతో మార్మోగిన సప్తగిరులు

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే” ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తూ దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుడు మంగళవారం ఉదయం రథంపై అధిరోహించి భక్తకోటిని కటాక్షించాడు. భక్తులే అశ్వాలుగా గోవింద నామస్మరణల మధ్య అత్యంత భక్తివిశ్వాసాలతో లాగిన ఈ రథోత్సవం మాఢవీధుల్లో కన్నులపండువగా సాగింది.



కలియుగవైకుంఠం తిరుమల సప్తగిరుల్లో శ్రీనివాసుడికి స్వయంగా బ్రహ్మదేవుడే దగ్గరుండి తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు మంగళవారం ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకు న్న తరువాత ఆలయం నుంచి భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి వెలుపలకు వచ్చి విశేషఅలంకృతులై దివ్యరథంపై కొలువుదీరారు. ఆలయం ముందు ఈశాన్యభాగంలో కొలువైన రథంలో వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. తిరుమాఢవీధులలో అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు సమర్పించారు. గోవిందనామసంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు మిన్నుముట్టాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధి సారధి, మనస్సు పగ్గం.ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మశరీరం వేరని,ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. తిరుమాఢవీధులలో రథోత్సవంలో ఎలాంటి అపశృతులు, అవాంఛనీయసంఘటనలు జరగకుండా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, భద్రత సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఈ రథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకల అశోక్‌కుమార్, రామేశ్వరరావు, మధుసూదన్‌యాదవ్, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, తిరుపతి సిఇలు పి.జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, విజిఓలు బాలిరెడ్డి,మనోహర్ అర్చకులు పాల్గొన్నారు.

## స్వామి వారి సేవలో ఆడిపాడిన కళాకారులు



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని కలియుగవైకుంఠం తిరుమల సప్తగిరులపై శ్రీవేంకటేశ్వరునికి అత్యంత రమణీయంగా తొమ్మిదిరోజులు జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పలురాష్ట్రాలకు చెందిన కళాకారులు దేవదేవుని ముందు భక్తితో ఆడిపాడి పరవశులయ్యారు. రెండేళ్ళ తరువాత ఆలయ మాఢవీధుల్లో అశేషభక్తుల మధ్య జరిగిన బ్రహ్మోత్సవ వాహనసేవల ముందు ఆధ్యాత్మిక భక్తిభావం కలిగించేందుకు వివిధ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శనలిచ్చారు. ఈ కళారూపాల కళాకారులు ఈ ఏడాది 7 రాష్ట్రాలు, 91బృందాలులో 1906మంది కళాకారులుకు టిటిడి ధార్మిక ప్రాజెక్టు భాగస్వామ్యం కల్పించింది. దక్షిణాది, ఉత్తరాధిరాష్ట్రాల నుంచి కళాకారుల కళారూపాలకు ప్రాధాన్యతనిచ్చారు.తొమ్మిదిరోజులు ఏడుకొండల్లో స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులయ్యారు. ఒకరేమిటి వేలసంఖ్యలో నిష్ణాతులైన కళాకారులు కేరళ,కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు,తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,గుజరాత్, మధ్యప్రదేశ్,ఒరిస్సా తదితర రాష్ట్రాలనుంచి విచ్చేసి రోజువారీగా జరిగే ఆయా వాహనసేవలకు అనుగుణంగా తమతమ నైపుణ్యాలను భక్తులనుఆకట్టుకునేలా అద్భుతంగా భక్తిపారవశ్యంతో ప్రదర్శనలిచ్చారు. ఈ అద్భుతమైన కళాకారుల రూపాలు శ్రీమ హావిష్ణువుగా, శ్రీసీతారామలక్ష్మణులుగా, నాగకన్యలుగా, దేవలోకంలో శ్రీమహావిష్ణువు అవతారంలో ఇలా ఒకటేమిటి భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ ఈ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శించారు. భక్తిభావంతో స్వామివారి చెంత ఆడిపాడుతూ నృత్యాలు చేస్తూ..ఈ జన్మకు ఇది చాలు స్వామీ అంటూ తన్మయులయ్యారు.

## నేడు రోజంతా భక్తులకు పుణ్యస్నానం టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పరమపవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పుష్కరిణిలో బ్రహ్మోత్సవాల ఆఖరుఘట్టంగా(నేటి)బుధవారం ఉదయం జరిగే చక్రస్నానమహోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేపట్టామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. పరమపవిత్రంగా భావించే ఎన్నో వేలకోట్లతీర్థాలు కలిసే పుష్కరిణిలో భక్తులు చక్రస్నానమహోత్సవ సమయంలోనేగాక రోజంతా పుణ్యస్నానాలాచరించవచ్చని తెలిపారు. తిరుమల దేవునికి జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవ వైభవంబుధవారం ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది.

బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న పుష్కరిణిలో జరుగుతుంది. నేటి ఉదయం 6గంటల నుంచి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగింది.

# శతాబ్దాల చరిత్ర చెడీ తాలింఖానా

**అమలాపురం, అక్టోబర్ 04 (ప్రభాతవార్త);** నిప్పుకనికలు రగిల్చే పట్టా కత్తులు.. తరుముకొచ్చే లేడి కొమ్ములు.. దూసుకొచ్చే అగ్గిబరాటాలతో ఒళ్లు ఝులదరించే దృశ్యాలకు పెట్టింది పేరు చెడీ తాలింఖానా.. దసరా ఉత్సవాల్లో భాగంగా జరిగే ఈ చెడీ తాలింఖానాకు శతాబ్దాల చరిత్ర ఉంది. ఈ ఉత్సవాలకు రాష్ట్ర, దేశ స్థాయిలోనే కాక విదేశాల్లో సైతం పేరెన్నిక ఉంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వేదికగా నిలుస్తోంది. రోడ్లను వేదికలుగా సాహసోపేత విన్యాసాలను ప్రదర్శిస్తూ ఉంటారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమ పోరాట స్ఫూర్తితో 1835లో చెడీ తాలింఖానా ప్రదర్శనను అమలాపురంలో ప్రారంభించారు. 1856లో అబ్బిరెడ్డి రామదాసు చెడీ తాలింఖానా ను మహిపాల వీధిలో ప్రారంభించగా నేటికీ వంశపారంపర్యంగా అ కుటుంబికులు ప్రతీ ఏటా ఈ ఉత్సవాలను చేపడుతుంటారు. అబ్బిరెడ్డి రామదాసు మునివనువడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేస్తూ అబ్బిరెడ్డి మల్లేష్ నేటికీ ఈ ఉత్సవాలకు ప్రతీఏటా తరలివస్తుంటారు. నాలుగో తరానికి చెందిన మల్లేష్, నరేష , సురేష్‌ల అధ్వర్యంలో ప్రతీ ఏటా ఈ ఉత్సవాలకు 20 రోజుల ముందు నుంచి యువకులకు శిక్షణ ఇస్తుంటారు. విజయదశమి మహోత్సవాలను పురస్కరించుకుని జరుపుకునే ఈ చెడీతాలింఖానాలో కత్తిసాము, కర్రసాము, పట్టాకత్తులు, అగ్గిబరాటాలు, లేడి కొమ్ములు, నేతబాణా, మార్వాడీ కొమ్ములు, రింగుల తాళ్లు, బల్లెం, డాలు, బంతు తాళ్లతో చేసే చెడీ తాలింఖానా ప్రదర్శనలు ఎంతో ఉత్కంఠకు గురిచేస్తుంటాయి. కళ్లకు గంతలు కట్టుకుని మనిషి కడుపుపై, కంఠంపై కొబ్బరి, అనబ, అరటి, బీరకాయలు నరికే దృశ్యాలు గగుర్పాటుకు గురిచేస్తాయి. యుద్ధాన్ని తలపించే రాజుల రాజ్యాల్లో జరిగే రణరంగాన్ని గుర్తుచేస్తూ సాహసోపేత విన్యాసాలకు వేదికగా నిలిచే గడ్డగా అమలాపురం పట్టణం పేరొందింది. దసరా రోజున జరిగే ఈఉత్సవాల్లో కొంకాపల్లి, మహిపాలవీధి, గండువీధి, నల్లా వీధి, శ్రీరామపురం, రవణం వీధి, రవణం మల్లయ్య వీధి, ఉత్సవ కమిటీల అధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏ వీధికావీధి వాహనాలకు ప్రత్యేక పేర్లతో ఊరేగింపును నిర్వహిస్తుంటారు. ఈ వీర విద్యను తిలకించేందుకు వేలాదిగా అభిమానులు తరలివస్తుంటారు. దసరా వస్తుందంటే 20 రోజుల మందు నుంచే కోలాహలంగా ఉంటుంది. గత రెండేళ్లుగా కోవిడ్ నిభంధనలతో ఊరేగింపులకు అనుమతులు లేకపోగా ఈ సంవత్సరం యధావిధిగా ప్రదర్శనలు భారీ పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించనున్నారు. ఏడు వీధులకు చెందిన యువకులు, పెద్దలు తమ అయుధ సామాగ్రికి పూజలు నిర్వహించి సాధన చేస్తున్నారు. దసరా సందర్భంగా ఈ నెల 5వ తేదీన జరిగే ఈ ఉత్సవాలకు విశేష అదరణ ఉండగా అందరూ అసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాత్రి ఏడు గంటల నుంచి మరుసటి రోజు ఉదయం వరకు ఈ వేడుక కన్నుల పండువగా జరుపుతారు.

### అమలాపురంలో దసరా ఉత్సవాల్లో ప్రత్యేక కళా ప్రదర్శన

### బ్రిటీష్ కాలం నుంచి కొనసాగింపు..

# బెజవాడ దుర్గమ్మకు టిటిడి నుండి సారె


నదిలో తెప్పోత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బెజవాడ దుర్గమ్మకు వైవి సుబ్బారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి దుర్గమ్మను మహిషాసురమర్ధిని అవతారంలో దర్శించుకున్న అనంతరం వారికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఇవో అమ్మవారి చిత్రపటము, ప్రసాదము అందచేశారు. - నవరాత్రులలో 9వ రోజున అర్చక మహాసభ : నవరాత్రులలో 9వ రోజున దుర్గమ్మ మహిషాసుర మర్ధిని అవతారములో దర్శినమిచ్చింది. సాయంకాలం ఆలయ 6వ అంతస్థులో అర్చక మహాసభ నిర్వహించడమైనది. కార్యక్రమములో అర్చక స్వాములకు పారితోషికాన్ని అందచేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఇవో డి.భ్రమరాంబ, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. -దుర్గమ్మ సేవలో విఐపిలు: నవరాత్రులలో 9వ రోజున దుర్గమ్మను మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర సమాచార పౌర సంబందాలు, బిసి సంక్షేమం, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి జివిసి నరసింహారావు, శాసనమండలి సభ్యులు ఎమ్.హనుమంతరావు (ఏపి), (తెలంగాణ) సమీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), వసంతకృష్ణ ప్రసాద్, కిలారి వెంకట రోశయ్య, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, హైకోర్టు జడ్జీలు జస్టిస్ డి.వెంకటరమణ, జస్టిస్ బిఎస్ భానుమతి, జస్టిస్ వి.రాదాకృష్ణ కృపాసాగర్, జిల్లా పరిషత్ చైర్మన్ హారిక అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం, వేదపండితుల ఆశీర్వచనం అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటము అందించారు. - తెప్పోత్సవం ఏర్పాట్లు చేయండి.. జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు : కృష్ణా నదిలో నీటిని ఉధృతిని బట్టి శ్రీ దుర్గామల్లిఖార్జున స్వామివార్లు గంగా సమేతంగా ప్రతి సంవత్సరం ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం ఎగువ నాగార్జునసాగర్, శ్రీశైలం పులిచింతల ప్రాజెక్టుల నుండి సుమారు 1లక్షా 50వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరినందున, దసరాలో చివరి రోజున నిర్వహించే తెప్పోత్సవంలో తెప్పపై స్వామిఅమ్మవారలు జల విహారం చేయడానికి ఆటంకముగా నీటి ఉధృతి ఉన్నందున ఇరిగేషన్ శాఖ కన్జర్వేటర్ తెలిపిన ప్రకారం నదిలో నిలకడగా నిలిచియున్న తెప్పపై స్వామి అమ్మవారలు దర్శనభాగ్యం కలిగించనున్నారని మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఇంద్రకీలాద్రి ఆలయ వేదికపై మీడియా సమావేశంలో తెలిపారు.

# ఏడవతేదీలోగా ఓటుహక్కు నమోదు

### కలెక్టర్ - జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్‌చక్రధర్‌బాబు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈనెల 7వ తేదీలోగా తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్-జిల్లా ఎన్నికల అధికారి కేవీఎన్‌చక్రధర్‌బాబు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తూర్పు రాయలసీమ (నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం) పట్టభద్రులు-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 1న ఎన్నికల సంఘం విడుదల చేసిందన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొనేందుకు పట్టభద్రులు-ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కావాల్సివుందన్నారు. ఓటర్లుగా నమోదు చేసుకోవాలనుకొనే ఉపాధ్యాయులు-పట్టభద్రులు జిల్లాలో సాధారణ నివాసులై వుండాలన్న చక్రధర్‌బాబు పట్టభద్రులకు సంబంధించి 2019 అక్టోబరు 31 నాటికి డిగ్రీ పూర్తయివుండాలని..టీచర్లకు సంబంధించి 2016 నవంబరు 1 నుండి 2022 అక్టోబరు 31 వరకు (ఆరు సంవత్సరాల కాలంలో) 3 సంవత్సరాలపాటు ఉపాధ్యాయులుగా పనిచేసివుండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 7వ తేదీలోగా పట్టభద్రులయితే ఫారమ్-18, టీచర్లయితే ఫారమ్-19ను పూర్తిచేసి సమీప తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీడీఓ కార్యాలయాలలో అందజేయాలన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సీఈఓ ఆంధ్ర. ఎన్ఐసీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్న కలెక్టర్ అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు పరిశీలించిన తర్వాత డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించిన కేంద్రం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** అసలే పండుగ రోజులు, ఆపై పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తాజాగా వంట నూనెల దగ్గర నుండి ఉల్లిపాయల వరకూ 11 రకాల నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించింది. ఈ నిత్యావసర వస్తువులు 2 నుండి 11 శాతం మేర తగ్గాయి. ఏ ఏ వస్తువుల ధరలు ఎంత మేరకు తగ్గాయనేది వివరిస్తూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. సెప్టెంబర్ నెలలో ఉన్న రేటు, ఇప్పుడు ఉన్న రేటు, తగ్గింపు శాతాన్ని అందులో వివరించారు. పామాయిల్ 11 శాతం తగ్గించడంతో 132 రూపాయల నుండి 118 రూపాయలు, వనస్పతి నెయ్యి 6 శాతం మేర 152 రూపాయల నుండి 143 రూపాయలకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ 6 శాతంగా 176 రూపాయల నుండి 165 రూపాయలు తగ్గింది.

# కుమార్తెపై తండ్రి అత్యాచారం కేసులో తల్లిదండ్రులకు జీవిత ఖైదు


బాలికపై అత్యాచారం కేసులో శిక్షపడేలా చేసిన స్పెషల్ పిపి, దిశా పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందిస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** కుమార్తెపై తండ్రి అత్యాచారం చేసిన కేసులో తండ్రితో పాటు సహకరించిన తల్లికి ఫ్యాక్సో స్పెషల్ కోర్టు ఇద్దరికి జీవిత ఖైదు విధించడంతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించింది. అలాగే అత్యాచారానికి గురైన మైనర్ బాలిక(13)కు 3 లక్షల రూపాయల పరిహారంను ఫ్యాక్సో స్పెషల్ కోర్టు మంజూరు చేసింది. వివరాలిలా వున్నాయి. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన మైనర్ బాలిక(13)పై తండ్రి కృష్ణమూర్తి అలియాస్ కృష్ణప్ప అత్యాచారంకు పాల్పడ్డాడు. ఈ విషయంను బాలిక తన తల్లి జి.ధనమ్మకు చెప్పగా ఆమెసైతం తండ్రికి సహకరించాలని బాలికను ప్రోద్భలం చేసింది. ఈ మేరకు 2018 నవంబర్ 3వ తేదీ అత్యాచారంకు గురైన బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి పలమనేరు అర్బన్ ఇన్స్‌పెక్టర్ ఈదుర్‌భాష కేసు నమోదు చేశారు. అప్పటి పలమనేరు డిఎస్పీ ఇన్‌ఛార్జీ డిఎస్పీ ఎన్‌టివి రామ్‌కుమార్ ఈ కేసులో సాక్షులను విచారించి నిందితులైన కృష్ణప్ప, ధనమ్మలను 2018 నవంబర్ 4వ తేదీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం పోలీసులు అత్యాచారానికి గురైన బాలిక తల్లిదండ్రులపై ఛార్జ్‌షీట్ రూపొందించి 2019 ఫిబ్రవరి 2వ తేదీ కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో బాధితురాలు మైనర్ బాలిక కావడం నిందితులు ఆమె తల్లిదండ్రులే కావడంతో కేసు తీవ్రత గుర్తించి బాధిత బాలికకు సత్వర న్యాయం చేయాలని అప్పటి రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధరెడ్డి ఆదేశాల మేరకు ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఈ కేసును ప్రాధాన్యతల జాబితాలో చేర్చి కోర్టు విచారణ పర్యవేక్షణను జిల్లా దిశా పోలీస్ స్టేషన్ టీమ్‌కు అప్పగించారు. దిశా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ నాగసౌజన్య కేసు రోజువారి విచారణకు హాజరవుతూ ఫ్యాక్సో కోర్టు స్పెషల్ పిపి లీలావతికి సహకరించారు. కోర్టులో సాక్షుల విచారణ జాప్యం జరుగకుండా కేసులో ముఖ్యమైన ఆధారాలను ప్రవేశపెట్టి స్పెషల్ పిపి లీలావతి, కేసు కో-ఆర్డినేటర్ మహిళా ఎస్ఐ నాగసౌజన్య, పలమనేరు కోర్టు కానిస్టేబుల్ హరిబాబులు ప్రాసిక్యూషన్ తరపున సమర్థవంతంగా సాక్షులను ప్రవేశపెట్టారు. ఫ్యాక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి ఎన్.శాంతి ఈ కేసు నిర్ధారణ కావడంతో నిందితులైన అత్యాచారానికి గురైన మైనర్ బాలిక తల్లిదండ్రులు ధనమ్మ, కృష్ణప్పలకు జీవిత ఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ సెప్టెంబర్ 30వ తేదీ తీర్పు వెలువరించారు. అలాగే బాధిత బాలికకు 3 లక్షల రూపాయల పరిహారం మంజూరు చేశారు. ఈ కేసులో నేరస్తులకు శిక్షపడేందుకు కృషి చేసిన స్పెషల్ పిపి లీలావతి, కేసు విచారణను పర్యవేక్షించిన దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య, సిబ్బంది, పలమనేరు కోర్టు పిసి పిహరిబాబును ఎస్పీ రిశాంత్‌రెడ్డి అభినందించారు.

# ఉత్తరాంధ్రను చూసి రాయలసీమ వాసులు సిగ్గుపడాలి

### - చేవచచ్చిన రాయలసీమ పౌరుషం

### - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కెవి.రమణ

